వేశ్యాహితబోధిని.

ఇది

మహాభారతసార గ్రంథకర్తయగు

ద్రోణంరాజు సీతారామారావుచే

రచియింపఁబడి

బాదం వెంకటరమయ్యచే

పరిష్కరింపఁ

కాకినాడ.

స్కేప్ అండ్ కో., ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

1917.

[వెల 1—0—0.

పీఠిక.

నేనిదివరలో హాస్యరసప్రధానముగా నుండునదియు, వేశ్యల దురాచారంబులు బయలుపెట్టునదియు నగు రెండుగ్రంథములు వేశ్యామధురము భాగము I & II అను పేర వ్రాసియున్నాను. ఇట్టి గ్రంథములు వ్రాయవలయునని నాకెన్నడును తలంపు లేదుగాని నేను కొండొక కార్యార్థమై బెజవాడలో నున్నప్పుడు ఏవో మందులు Advertisement చేయునిమిత్తము విజయనగరమునుండి నా మిత్రుడును, నేను విమలాపురమున నున్నకతేని నాతో నొకవిద్యాశాలనే విద్య నభ్యసించినవాడును, వేశ్యకులజుడును నగు దనలవాడ కోటీశ్వరరావను నతండు వచ్చియుండి నన్నుం జూచుట తటస్థించెను. ప్రసంగవశమున నాకడు కొన్ని పుస్తకములు ప్రకటింపదలంచి యున్నట్లు తెలిపి, నాయొద్దనున్న కొన్ని నాటకములు కాపీరైటు హక్కును గైకొని వేశ్యామధురమను (Comic play) గ్రంథమును వ్రాయుమని దానికి ప్లాటుగూడ చాలా భాగము నాకిడిచ్చెను. మిత్రుని యభీష్టము నెఱవేర్చుటకయిన నేమి, ధనాశచేతనైనవేమి నే నాగ్రంథమును త్వరలోనే పూర్తిజేసి, యతనికి విజయనగరములో నిచ్చి ప్రతిఫలము స్వీకరించితిని. అతనికిచ్చిన గ్రంథమునకు వేశ్యామధురం భాగము I యను పేరు పెట్టబడి ఒకవేళ నాగ్రంథము లోకులచే నాదరింపఁబడు నేని రెండవభాగము వ్రాసి ప్రకటించెద" నని దాని పీఠికయందు నేను వ్రాసి రెండవభాగముయొక్క "Right of Publication" నేను రిజర్వు చేసికొనియున్నాను. వేశ్యామధురము ప్రథమభాగము మనోహరమై లోకులచే గొనియాడబడుట చూచి రెండవభాగము గూడ నేను వ్రాసితిని. ఈరెండవ భాగమును నేను కాకినాడలో వ్రాసితిని. అప్పటికి నేను నివాసస్థానముగ కాకినాడకు వచ్చితిని. ఆ దనలవాడ కోటీశ్వరరావు కూడా యే కారణముచేతనో విజయనగరమునుండి కాకినాడకు వచ్చి కొన్నిమాసము లుండెను. ఆ సమయంబున నేను వేశ్యామధురం భాగము II వ్రాసితి నటియు, ప్రథమభాగము నీవు ప్రకటించితివి గావున దీనికిని దగు ప్రతిఫల మిచ్చి నీవే ప్రకటించితివేని బాగుండునని చెప్పితిని గాని యాతడు ప్రథమభాగమున కిచ్చిన సొమ్ముకంటెను తక్కువగా నాకొసంగెద ననుటచేత నేనందుకు నిరాకరించితిని. తరువాత వేశ్యామధురము II రాజమండ్రి కరాచ్చి అచ్చువ్రాయి సమ్మకు విక్రయించితిని. ఇంతట నా కోటీశ్వరరావు రెండవభాగము నేను తిరుపతి ముగకిషోరమున కొసంబడియైనను నాతనికి విక్రయించితినిగానని యనుమానము చేయబడిన వ్రాంగ్రాంబున రెండవభాగమునకు కూడ తనకు హక్కు కలదని యుద్ధారణవ్యాజ్యము

వాడినే యొకడిని సంపాయిస్తి. నాకు మనస్సులో యింక యేవిధమయిన చింతావుండదు. కాని, అది నెమ్మదిమీద ప్రియత్నంచేయాలి. నన్ను వుంచినషావుకారుకూడా అమ్మాయి విషయంలో మంచివాళ్ళను ఆలోచించాలని చెప్పుతూవుంటాడు. ఆయన చాలామంచివాడు. నాసంతానమును ఆయనకన్నసంతానంకన్న యెక్కువగా చూచుకొంటూవున్నాడు. మాపిల్లలు యెవరయినా అవతలకు వెళ్ళితే అసహ్యించుకొనకుండా, తనపిల్లలే అనుకొని యెత్తిపారవేస్తూంటాడు. లోకంలో భోగంవాళ్ళను వుంచుకొన్నవాళ్ళు యెవళ్ళయినా యిల్లాచేసినారా!

తే। గీ॥ గడచిపోయిన దేదియో ♦ గడిచిపోయె
యింకనైనను నేనెప్డు ♦ హీనమతిని
వారివీరిని ధనముకై ♦ చేరకుండ
యితనినేనమ్మి యుండంగ ♦ నెసగునాకు.

అవును. ఇంకొకరితో నాకు యవసరమేమియున్నది. ఇతడు నాకు కావలసినంత ధనంయిస్తున్నాడు. వంటెనిండా నగలుజేయించినాడు. నేనున్నూ నాపిల్లలున్నూ కూడా బంగారంతో తులతూగుతున్నాము. ఇల్లా మహావైభవంగా వుంటూవున్నప్పుడు మరొకరితో సంబంధం కలుగజేసికొన్నానంటే యీతడు నాముఖంచూస్తాడా. అది యెంతదోషం. నేనిప్పుడు గడిస్తున్నధనం తరతరములు నామనమరాళ్ళు, మునిమనుమరాళ్ళు గూడా అనుభవించవచ్చును. కాని నేనెప్పుడూ యింతభాగ్యవంతుడిని వుంచుకొంటానని అనుకోలేదు. పాపము షావుకారుగారు, నన్ను మేళములలోకి వెళ్ళవద్దని చెప్పుతూవుంటారు కాని, అలవాటుచేతనున్నూ, మేళమునకు నాయకురాలనై యుండడముచేతనున్నూ, వెళ్ళకుండా వుందామంటే యేమీతోచదు. అందుచేత యెప్పుడయినా

కాస్తవెళ్ళుతూ వుంటాను (ఎదుటజూచి) అదుగో! సుబ్బయ్యశెట్టిగారు వస్తూవున్నారు.

[సుబ్బయ్యశెట్టి ప్రవేశము.]

సుబ్బ—(తనలో) ఆహా ! నాకీచంద్రవదన నేను యెంతో పుణ్యంచేసుకోబట్టి లభించింది గాని సామాన్యులకు లభించేటటువంటిది గాదు. బ్రాహ్మణులు రంభాసంభోగంకోసం యజ్ఞాలు చేస్తారు అని చెప్పుతారు. కాని ఆరంభకూడా దీని కాలి గోరుకైనా పనికిరాదు. నేను యజ్ఞ యాగాలు చేయందే యీచంద్రవదన నాకు లభించినది.

తే॥ గీ॥ అట్టి రంభ యేనన్నుఁ • గృతార్థుజేయ
చంద్రవదన రూపముదాల్చి • ధాత్రితలమున
జననమందె నటంచును • స్వాంతమందు
దలతుఁ గాకున్న యీసొంపు • గలుగనగునె.

(చంద్రవదనను సమీపించి) ఏమే ! ఏం చేస్తూన్నావు.

చంద్ర—చెయ్యడానికి యేముంది. సరేగానీ, యీవాళ మీరుయింత ఆలస్యంగా వచ్చినారెంచేత?

సుబ్బ—ఈవాళటిరోజున కాస్త కొట్టుదగ్గర వ్యాపారం మోపుగావుండడంచేత ఆలస్యమైనది. మరిన్నీ యింతేకాకుండా, మరలపాడు కాపురస్థుడు నీ వెఱుగుదువా. వెంకటరామయ్యగారు యేదో వ్యవహారంమీద అనగా వ్యవహార మేముందిలే, ధాన్యం తోలించుకొని వచ్చినారు అవి కాటా వేయించడం, ఖరీదుకట్టడం, దస్తు యియ్యడం మొదలయిన పనులన్నీ తెముల్చడానికి ఆలస్యమయినది.

చంద్ర—ఏమిటీ! ఆరామయ్యగారు యిక్కడకు వచ్చినారా యేమిటి! ఎప్పుడు వచ్చినారు. ఇంకాచెప్పరు.

సుబ్బ—నువ్వాయన్ను బాగా యెఱుగుదువా యేమిటి!

చంద్రి—ఆయనతో యెప్పుడూ మాట్లాడియెఱుగను గాని, ఆయన ముఖంమాత్రము చాలాసారులు చూచినాను. ఆయనాచాలా గ్రంథసాంగుడే.

సుబ్బ—ఏమి లేవు. ఆయనవిషయం చాలాయిదిగా చెప్పతున్నావు. నీ కెల్లా తెలుసు నేమిటి?

చంద్రి—మీ రెప్పుడూ ఆయనవిషయమై యెఱుగనట్లే అడుగుచున్నారు. మన నీలాచలమును కొన్నాళ్ళు వుంచుకొనలేదూ.

సుబ్బ—ఆహాహా! నీలాచలం యిప్పుడు యీతనిస్వాధీనములో లేదా యేమిటి?

చంద్రి—ఎల్లావుంటుంది. ఆయనయందు విశ్వాసముంచి వర్తించింది గనుకనా.

సుబ్బ—ఏంచేసిం దేమిటి?

చంద్రి—ఎందుకు అడుగుతారు. చెప్పడానికి గూడా సిగ్గవుతూవుంది.

తే॥ గీ॥ ఎంతయో ద్రవ్యమిచ్చుచు ♦ స్వాంతమందు
భవ్యసత్కృపతో నిజ ♦ భార్యకంటె
నెక్కుడుగ జూచుచుండెను ♦ నితని; కన్ను
చాటునఁ బరులగూడంగ ♦ సాగగాదె.

అది యెప్పుడో ఈయన కళ్ళయెదుటపడ్డది. అప్పటినుంచి ఆయన దానియింటికి వెళ్ళడం మత్రిబుచేశాడు.

సుబ్బ—అవును. మరి, అల్లాటిపనులు చేస్తూవుంటే ఆయనకు కోపం రాదూ. ఆయన యేమిఅయినా తక్కువచేశాడు గనుకనా. అన్నివిధాలా ఏదికావలస్తే అది యిస్తూ రాణీకిమల్లే చూస్తూవున్న పెద్దమనిషిని మోసంచేస్తే యెల్లావుంటుంది. అదియేమి కర్మమోగాని యెంతడబ్బుయిస్తూవున్నా వాడితో సంతృప్తి

బొందక, పైగాదిరగడం వేశ్యలలో అందరికీ ఆచారమైయున్నది. అందుచేతనే వేశ్యలను యెవ్వారినీ నమ్మటకు వీలుపడదని అంతాచెప్పతారు. విశ్వాసం, నీతిలేనికులం యేదంటే బోగంకులం. అని ధర్మశాస్త్రములలో కూడా చెప్పబడియున్నది.

చంద్రి—(తనలో) ఈయన పైకి వెఱ్ఱిబాగులవాడులాగున కనపడుతాడుగాని సామాన్యుడుగాడు. వేశ్యలయొక్క మోసములు బాగా తెలిసినాయి. (ప్రకాశముగా) ఏమండోవ్ మీరువరసాగ్గా అందఱిని చుట్టబెట్టి అనేస్తున్నారు. దానిఖర్మం అంటే అల్లాకాలిందిగాని అందరిదీ అల్లాగేనా. మీరన్నమాటలకు వప్పుకోవలసిందేగాని మొత్తముమీద చాలామంది నీతిగలవాళ్ళు గూడా వున్నారు. ఇంకా సంసారంచేసే ఆడవాళ్ళకంటే మా బోగంవాళ్ళల్లోనే కాస్తనీతివుంది. ఈకాలంలో సంసారస్త్రీలు మామీద "కాంపిటిషనుకు" వచ్చినారుగదా.

సుబ్బ—ఇదిగో. ఇంకేం. యింగ్లీషుముక్కలు గూడా నేర్చుకుండావు. యెక్కడనేర్చినావు యేమిటి? యింగ్లీషులో వుత్తరాలు వ్రాయగలవా? మనవ్యాపారం బాపతు వుత్తరాలన్నీ నువ్వువ్రాయరాదూ. కొట్టుదగ్గిర గుమాస్తాయెందుకు నెల 1 కి 15 రూయిచ్చి.

చంద్రి—సరేలెద్దురూ. మీవేళాకోళాలకు, యెప్పుడూ యిల్లాగే అంటారు. ఖర్మంచాలక నోరుజారింది.

సుబ్బ—కోంపడకుగాని, మన అమ్మాయి యెక్కడవుంది.

చంద్రి—ఏం. ఇప్పుడు అమ్మాయి అవసరంయేం వచ్చింది.

సుబ్బ—చూడాలి. అమ్మాయితో పనివుంది. దాన్నిచూడడానికి ఒక పెద్దమనిషి వస్తానన్నాడు. బాగాముస్తాబై యుండమని చెప్పు.

చంద్రి—ఎవ్వరబ్బా. ఆపెద్దమనిషి.

సుబ్బ—ఇంతాకనిబట్టి యెవరినిగుఱించి మనము మాట్లాడుతున్నాము.

చంద్రి—వెంకటాద్రియ్యగారా యేమిటి?

సుబ్బ—మీరెవ్వరనుకున్నావు?

చంద్రి—ఏమిటీ! ఈసంగతి నాతో చెప్పకనే పోయితివి. అమ్మా! మీరు యెంత దొంగలండీ. ఆయన యిక్కడకు వస్తానండానికి యేం కారణము?

సుబ్బ—ఏమి కారణముంది. మన అమ్మాయి చక్కదనాన్నిగుఱించి ఆయన విన్నాడట. వినడమేకాకుండా ఒకసారి చూచినాడట. అందుమీద నెమ్మదిగా నాతోమాట్లాడేటప్పటికి, నేను ఆయన చెప్పిన సంగతులకు వప్పుకున్నాను.

చంద్రి—ఆసంగతులు యేమిటో నేను వినగూడదా యేమిటి?

సుబ్బ—వినగూడకపోవ టేమి. ఏముంది. ఆయన మనపిల్లను వుంచుకొంటానన్నాడు. ఆయన సామాన్యుడుగాడు. ఒక లక్షరూపాయల ఆస్తిగలవాడు. నాతో చాలారోజులనుంచి వ్యాపారం చేస్తున్నాడు. పిల్లకేమీ తక్కువయుండదు.

చంద్రి—అవును. అందులో యేమీ సందేహంలేదు. మన అమ్మాయికి యెల్లాటివాడు వస్తాడాఅని ఆలోచిస్తున్నాను. అమ్మాయి భాగ్యవశంకొద్ది యీాయన దొరికినాడు.

సుబ్బ—ఆయన సాధారణంగా అందరికిమల్లే అబద్ధాలు ఆడేవాడుకాడు వెనుక, అమ్మాయిని వుంచుకొంటానని ముందు ఆసగల్పించి, కన్నెఱకంపెట్టి, ముందు సంతోషపఱచి తరువాత మొఖం చాటువేసిన నరసింహారావు మోస్తరుకాదు.

బంట్రోతు—(ప్రవేశించి) అయ్యా! తమకోసం వెంకటాద్రియ్యగారు వచ్చియున్నారు.

సుబ్బ—త్వరగా తీసుకొనిరా. ఆయనకు అభ్యంతరమౌతుంది. మన వాళ్లే. రమ్మను. రమ్మను.

బంట్రోతు—చిత్తం బాబయ్యా. (నిష్క్రమించును.)

[వెంకటామయ్య ప్రవేశము.]

సుబ్బ—ఓహో! వెంకటామయ్యగారా! దయచేయండి. ముత్తానికి అన్నమాట తప్పరు.

వెంక—ఎందుకు తప్పవలెను. మీతో చెప్పిన "టైము" కన్న ఒక్క అరఘంట ఆలస్యమైనది.

సుబ్బ—అంతమాత్రానికేమిలెండి. (చంద్రవదననుచూచి) ఒసే! ఆ మ్మాయిని ఒకసారి యిల్లా పిలువు.

చంద్రి—ఇదిగో. పిలుచుకొనివస్తాను. (నిష్క్రమించి వెంటనే సింహాచలముతో (ప్రవేశించును.)

వెంక—(సింహాచలమును చూచితన్మలో) ఆహా! ఏమి బ్యూటిఫుల్ గరల్. సుబ్బయ్యశెట్టి చెప్పినదానిలో అబద్ధం యేమిలేదు. అంతా తల్లిమోస్తరే. నేను దీనిని చిన్నప్పుడు చూచినాను. అప్పటికీ యిప్పటికి చాలా వ్యత్యాసముగానున్నది. ఆడవాళ్ళకు వయసు వచ్చినప్పుడేగదా అందం కనపడుతుంది. ఇల్లాటి దివ్యమంగళ స్వరూపాన్ని నాబోటి ధనికులు వుంచాలిగాని లేకపోతే పాడయిపోతుంది. ఇదివరకు నేనువుంచుకొన్న సీలాచలం దీని అందములో దాల్లో సహస్రాంశమైనను పోలదు. నా "ఏజ్"కి, నాహోదాకు, నాభాగ్యానికి, నాసరసత్వానికి యిది నిశ్చయంగా తగివున్నది. ఎంతడబ్బు వ్యయమైనాసరే దీనిని నాయధీనంలో వుంచుకోవాలి. ఇది మహాబ్రహ్మాండమైన ఖర్చు అవుతుంది అని అనుకుంటాముగాని నేనుకాల్చివేసే "త్రికాశిరున్నిగరెట్లు" కు అయ్యే ఖర్చంతయినా దీనిపోషించడానికి పట్టదు. ఏమైనా

సరే. దీనిని వుంచితీరవలెను. నేనువుంచుకోవడం సుబ్బయ్యశెట్టికి గూడా చాలాసంతోషమే. అందుకోసమే తఱుచునాతో యీ సింహాచలాన్ని గుఱించి చెప్పుతూ వుంటాడు. నిజంగా దీని యందంముందు యెవ్వరూ సరిరారు.

చ॥ కనుఁగొననో ధరాస్థలినిఁ • గంజదళాక్షుల నెందరెందఱన్
మును పెపుడైన నిట్టిపువు • బోడినిఁ గన్నులఁ జూచియుంటినే
మనసిజుకాంతయైనరతి • మాడ్కిఁ బ్రకాశము నొందుచున్న యీ
వనితను యిట్టిచందమున • వారిజసంభవు డెట్లుచేసెనో.

చ॥ కలువలచేత గన్నుగవ • కంజముచేత మొగమ్ము; మల్లెలన్
బలువరుసన్; నవీనవిట • పమ్మున మోవినిఁ జంపకచ్ఛదా
వలిని వరాంగకంబులను • వారిజగర్భుఁడు బుట్టజేసి యీ
లలనను వానిమిత్తమె యి • లాస్థలినుంచె నటంచునెంచెదన్.

ఇటువంటి "బ్యూటిఫుల్ యంగ్ లేడీ"న్ని చూస్తే వదలిపెట్టడానికి యెవరి "మైండు" ఒప్పుకొనును! దీన్ని చూడగానే నామనస్సంతా చలించుతున్నది. డ్యామ్‌డర్టీ మన్మధుడు తన "ఫ్లవర్ యారోస్" ఊరికే పరంపరంగా వేశేస్తున్నాడు. వీడి తల్లి బొడ్డుపొక్కా. వీడు కాముకులను చూస్తే ఒంటికాలిమీద నడుస్తాడు. వీడి బాణాలు తప్పించుకోడానికి ముందు ఏముంది. ఏంకావాలి, వెలకాంతలకూటమియే మందు. అట్టిది ధన్యులకు లభించును. ఈవిషయమై కాళిదాసుకూడా తన శృంగారతిలకమను గ్రంథంలో యిల్లా చెప్పినాడు.

"శ్లో॥ గాఢాలింగన పీడిత స్తనతటం • స్విద్యత్కపోలస్థలం
సందష్టాధర ముక్తసీత్కృత మభి • భ్రాంత భ్రువ్వత్కరమ్
చాటుప్రాయవచో విచిత్రమణి తైః • ర్ఘాతం రుతైః క్త్యాంకితం
వేశ్యానాం ధృతిధామ పుష్పధనుషః • ప్రాప్నోతి ధన్యోరతమ్."

అందుచేత యీసింహాచలాన్ని వుందుకోవడానికి నేనునమ్మతించడంచేత

నేను ధన్యుడనే. అందులో యిటువంటికాంత నాకు సంప్రాప్తించడానికి సిద్ధంగా వుండడంచేత నేను మఱింత ధన్యుడను. ఆహా!

సీ॥ ఎవ్వానియింటనీ ♦ యింతియుండును; నదే
యిందిరాసుందరీ ♦ మందిరంబు
తరుణినెవ్వాడు ♦ స్మరియించువాడెపో
సకలసద్విద్యావి ♦ శారదుండు
చానతో నిరతంబు ♦ సౌఖ్యంబుగాంచుటే
యంచితానందసా ♦ మ్రాజ్యపదవి
ఈకాంతతోగూడి ♦ యేకాంతమాడుటే
హరిని సేవించిన ♦ యట్టిఫలము
తే॥ గీ॥ గాన; నీసరోజాక్షినిం ♦ గంటికంటి
గుతుకమడరంగజేబట్ట ♦ కుంటినేని
మదనుడదయుడై శరముల ♦ యెదనుబఱిపి
జీవములగొననెంచడే ♦ చిత్తమందు.

ఏమైనాసరే. నాడబ్బుఅంతా ఖర్చయినాసరే. వున్నపొలాలన్నీ తాకట్టుకువెళ్ళినాసరే. తుదకు నేను చచ్చినాసరే. నేను దీనినివుంచుకోనక మాననుగాని కొందరు లోకులు యీవిషయమై యెఱింగి నన్ను దూషిస్తారు. అయితేనేం. నేను చేసేకార్యం వారిదూషణ భూషణలకోసం కాదుకదా. స్వసౌఖ్యంకోసం. అందులో సుందరాంగులతో వుండడమే మోక్షముకన్న మోక్షము. అందుకనే కాళిదాసు బాగా ఆలోచించి యిల్లావ్రాసినాడు.

"శ్లో॥ అవిదితసుఖదుఃఖం నిర్గుణం వస్తుకించి
జ్జడమతిరిహకశ్చిన్మోక్ష ఇత్యాచచక్షే
మమతుమతమనంగస్మేర తారుణ్యఘూర్ణ
న్మదకలమదిరాక్షీ నీవిమోక్షోహి మోక్షః॥

అనగా "మూఢులైన వాళ్ళు కొందరు నిర్గుణమైన కాన్తసుఖమున్నాయి య్యానివస్తువును మోక్షమంటారు, గావి నామతాన్నిబట్టి చూడగా న కలకలావణ్యపరిణామైన కాంతతో సంపర్కమే మోక్షము." కాబట్టియే వె ధవలు యెల్లా అనుకుంటే నాకు యేమిపోతుంది. ఒకళ్ళు నాకు మెవ రూపెట్టనక్కరలేదు. కావలిస్తే నేనే ఒకరికి పెట్టుతాను.

సుబ్బ—ఏమిటో వెంకటాద్రియ్యగారు మహాఆలోచిస్తున్నారు.

వెంక—సుబ్బయ్యశెట్టిగారూ. ఆలోచన యేమీ లేదు. "ఐయామ్ ఓన్లీ సారీ టూసే దట్ గాడ్ హ్యాజ్ నాట్ గివెన్ మి సమ్ మోర్ అయిస్ టూసీదీ బ్యూటీ ఆఫ్ దిస్ సింహాచలం."

సుబ్బ—"డూయూ అప్రిషియేట్ హర్ బ్యూటీ"

వెంక—వై నాట్.

చంద్రి—మీరాయిద్దరూ యేమిటో ఇంగ్లీషు మాటలాడుకోవడం ప్రారంభించినారు. అది యేమిటో మేము వినకూడదా యేమిటి.

వెంక—నువ్వు వినకూడని రహస్యాలు మాకేమివున్నాయి.

సుబ్బ—(చంద్రివదనతో) ఏమే! పంతులుగారు మన సింహాచలాన్ని చూడడానికి వస్తే చూపించవేమిటి.

చంద్రి—ఇది మరీ బాగుంది. పిల్లవచ్చి యిక్కడనిలుచుండి యెంతసే పయింది.

సుబ్బ—అవునే. కోప్పడకు. (రహస్యముగా) నేను నెమ్మదిగా అవతల కు వెళ్ళుతాను. ఈయన సంగతిసందర్భాలన్నీ నీవుకదువు. అ యినా వ్యవహారం అంతా నేనే "రైటు" చేశానులే. (వెం కటాద్రిమయ్యను చూచి) పంతులుగారూ! మీ భోజనం అయిందా!

వెంక—అయింది.

సుబ్బ—మీరు చక్కగా మహారాజులు, పెందరాళె మీకు భోంచేయడానికి వీలులేదుకదా. కొట్టుదగ్గిరవ్యాపారాలు చూచుకొని వచ్చేటప్పటికి పన్నెండుఘంటలవుతుంది. అప్పుడు స్నానంచేసి భోంచేసేటప్పటికి రెండుఅవుతుంది. మాకోమట్ల యిళ్ళల్లో పగలు రెండుఘంటలకు రాత్రిపదకొండు ఘంటలకున్నూ భోజనాలు అవడం.

వెంక—(నవ్వుచూ) డబ్బురంధిమీద పడితే ఆకలివుండదు కాదూ.

సుబ్బ—పిచ్చిమాటగాని డబ్బు వస్తూవుంటే ఆకలి చస్తుందండీ. నేను త్వరగా స్నానంచేసి భోంచేసివస్తాను. ఇక్కడనే దయచేయండి.

వెంక—ఇందాకటినుంచి నేను మీరు భోంచేశారని నేను అనుకుంటూ మాట్లాడడంలో ఆలస్యంచేశాను. త్వరగా వెళ్ళి భోంచేసిరండి.

సుబ్బ—(నిష్క్రమించును.)

చంద్ర—సింహాచలమూ! తాంబూలం తెచ్చి పంతులుగారికియ్యి.

సింహా—(సిగ్గుపడును)

చంద్ర—సిగ్గుపడుతావెందుకు అమ్మాయీ వెళ్ళి పట్రా.

సింహా—(నిష్క్రమించి వెంటనే తాంబూలపు పళ్ళెముతో ప్రవేశించును.)

చంద్ర—ఇల్లాతే అమ్మా! (పళ్లెమువుచ్చుకొని ఆకులురాశి) అమ్మాయీ! ఇవి ఆయనకు యియ్యి.

సింహా—నువ్వియ్యి. (రోషముతో చూచును.)

వెంక—తే॥ గీ॥ చిత్తమందున నున్నట్టి ♦ సిగ్గుచేత
కాంత కన్నుబొమ్మలనునెత్తు ♦ గా! నొసర్చి
తాంబూలం బీయజాలక ♦ దల్లినీయు
మాయనుచుఁ బల్కుచున్నది ♦ మగువమిన్న.

చంద్రి—నీకింత సిగ్గయితే యెల్లాగ, (వెంకటాద్రయ్యగారిని జూచి) పంతులుగారూ! ఇదుగో తాంబూలము.

వెంక—(పుచ్చుకొని)

తే॥ గీ॥ లజ్జచేతను సింహాచ ♦ లంబు తాంబు
లంబు నీయంగమదిని భ ♦ యంబునందె
గాని; దాని హస్తములతోఁ ♦ గరుణఁబూని
యిచ్చియుండిన మోదంబు ♦ హెచ్చుగాదె.

ఈ తాంబూలమే సింహాచలంబు నాకిచ్చియున్నచో నా సంతోషానికి మితిలేకయుండునుగదా!

తే॥ గీ॥ యింతి తాంబూలమిచ్చుట ♦ యెన్నడబ్బు
చపల నయనతో భాషించు ♦ టెపుడుగల్గు
కాంతఁ గౌగిటఁజేర్చు సౌ ♦ ఖ్యంబునెపుడు
గందు; ననుచు నున్నాఁడనా ♦ నందమెనఁగ.

ఓ మనస్సా! కాస్త వోపికబట్టు. నీ మనోరథము త్వరలోనే తీర్చుకొంటావులే.

చంద్రి—ఏమిటో! పంతులుగారు దీర్ఘంగా ఆలోచిస్తున్నారు.

వెంక—మరేమీ లేదు.

చంద్రి—మీరు యిక్కడికి యేమిపనిమీద వచ్చినారో మే మెఱుగవచ్చునుగదా.

వెంక—ఎప్పుడూ వస్తూనేవ్రంటాను. ధాన్యం విక్రయంకోసం వచ్చినాను. అవి యీవాళ సుబ్బయ్యగారికొట్లోనే పట్టుబడిపట్టించి వేశాను. లెఖ సాయింత్రమన్నా రేపుఅన్నా పుచ్చుకొంటాను.

చంద్రి—ఏమాత్ర మేమిటండీ.

వెంక—ఏమాత్రము. అయిదునందలపుట్లు.

చంద్రి—ఇవి అన్నీ తమ పంటధాన్యమేనా.

వెంక—అవును.

చంద్రి—పంతులుగారూ! కాస్సేపు పడుకుంటారా యేమిటి.

వెంక—పగటినిద్రి యెవ్వుడూ అలవాటులేదు. సుబ్బారాయుడుగారు
వస్తే ఆయనా నేనూ కోర్టుదగ్గరకు వెళ్ళుతాము.

చంద్రి—సుబ్బయ్యగారితో కోర్టుదగ్గిరకు వెళ్లకపోతే యిక్కడవుంట
కూడదాయేమిటి. దస్తు వారుయిక్కడకు పంపరాయేమిటి.

వెంక—నేను దస్తుకోసంగాదు వెళ్లడం. పొద్దుపోతుందని.

చంద్రి—ఇక్కడ పొద్దుపోదుకామోను. ఎందుకు మీరుశ్రిమపడడం
ఇదక్కడ వుండండి.

వెంక—పోనీ! ఎక్కడనయితేనేమి. యిక్కడే వుంటాను.

చంద్రి—పంతులుగారూ. మీరు మాచెడ్డవారండీ. మీహృదయము
సముద్రిముకంటె లోతుగలదై వున్నది. మీరువచ్చినకార్యా
న్నిగురించి కాస్తఅయినా మాట్లాడకయున్నారుకదా.

వెంక—నే నేకార్యంమీద వచ్చినాను.

చంద్రి—ఆసంగతి మీరుచెప్పకపోతే సుబ్బయ్యశెట్టిగారు మాకుచెప్ప
లేదనుకొన్నారా యేమిటి.

వెంక—ఏమిటాసంగతి.

చంద్రి—ఇంకా ఎందుకుదాస్తారులెండి. సరేగానియ్యండి; నీలాచలాన్ని
మీరు వదలివేయడానికి కారణము యేమిటి?

వెంక—చంద్రివదనా! ఆసంగతి నానోటితో యెందుకు చెప్పిస్తావు.
నీవు విన్నావుకదా. మళ్ళి యెందుకు.

తే॥ గీ॥ అంధ్రమైనట్టి కాంతకా • దంచుగాదు
ధనము మిక్కుటంబుగనులే • దనుచుగాదు
కాని; చాటుగానితరులఁ • గవయుచూది
యుంటచేఁ బాసినాడ వా • ల్గంటినివుడు.

అకాంతయొద్ద నేను ప్రవేశించునప్పుడు ప్రారంభమున నాతో జేసిన ప్రమాణానికి వ్యతిరేకంగా ప్రవర్తించింది. అదినాకు అసహ్యాంపుట్టింది.

తే॥ గీ॥ తాను కోరుచుండినయట్టి ♦ ద్రవ్యమెంతొ
యిచ్చినాడను; వస్తువుల్ ♦ దెచ్చినాడ
కొఱతయున్నది యేమిలే ♦ కుండఁజేసి
నాడ; కాని వంచించెనఁట ♦ నాతిమిన్న.

అట్టియెడల దానికిని నాకును మరల సంబంధ ముంచుకొనుట యెట్లు?

తే॥ గీ॥ ఎంతధనమిచ్చుచుండిన ♦ నింతయేని
తృప్తియనుమాట తనదు మ♦దిందలపక
చిత్తకార్తిశునకమట్లు ♦ చెడదిరుగుట
మొదలుపెట్టెను విటకాండ్రు ♦ ముదమునంద.

ఇట్టిది నేను కన్నులార చూచి యూరకుండగలనా. నాస్నేహితులెందరో యీవిషయమై నాతో ననేకసారులు ప్రశంసించిరి గాని, వారిమాటల ననేకసారులు త్రోసివేసితిని. ఇట్లుండ నొకసారి యిట్టికృత్యము స్వయముగా నాకంటనే పడినది.

తే॥ గీ॥ నాటినుండియు; నెప్పుడా ♦ బోటికడకు
వెళ్ళకుండుటెగాక నా♦వీధి నైన
నరుగుచుండుట మానితి ♦ నాత్మరోసి
యిట్టిపనులెవ్వరికి నైన ♦ నిష్టమగునె.

ఇంక వేశ్యలజోలికి బోగూడదని మానసువహించితిని.

చంద్ర—(తనలో) ఇదియేమిటి. ఈయన యిల్లాచెప్పుచున్నాడు. సుబ్బయ్యగారీయన సింహాచలాన్ని చేరదీయడానికి ఒప్పుకున్నాడన్నారే. (ప్రకాశముగా) పంతులుగారూ ప్రతివాళ్లు మీనీలాచలంమోస్తరుగానే వుంటారనుకొన్నారా యేమిటి?

వెంక—జగమంతా ఆల్లాగేవుంటారు అని నేను అనలేదుగాని మొత్తముమీద నీకు కోపంవచ్చినా సరే వేశ్యలలో విశ్వాసంతక్కువ.

చంద్రి—ఎవరో తుచ్ఛపురుషులు విశ్వాసహీనులై యుంటారు. నా సంగతి నేను చెప్పకోరాదు. తన్నుదా స్తుతించుకొంటే తన్నుకొన్నట్టే వుంటుందంటారు గాని నాసంగతి తమరు విన్నారో లేదో. నే నీ సుబ్బయ్యగారిదగ్గరకు వచ్చి పదిహేను సంవత్సరాలాయింది. ఇక్కడకు వచ్చినతరువాత, వెనుక నన్ను పెంచుకొన్నవాళ్ళు యెందరో యీలాగు అనేకకార్యములమీద వచ్చి, నాకు కబురులు పంపుతుండేవారు. కాని, నేనువారికి మళ్ళీ సుబ్బయ్యగారి యధీనంలోవున్నాను. తమరా ప్రశంస గలుగజేసుకొనరాదు. వలసినచో దయయుంచనేని నన్ను జూచి పొండి" అని మరల జవాబులు పంపుచుండేదాన్ని.

వెంక—నీసంగతి నాకు దెలియును. నీకాలిగోరికైనా తక్కినవేశ్యలు పోలుతారా!

చంద్రి—ఈవిధంగానే నాకూతురయిన యీసింహాచలాన్ని కూడా తగు పెద్దమనుష్యుల వశముజేసి, కీర్తి సంపాయిద్దామని వున్నదాననేగాని తక్కినవేశ్యల మాస్తరుగా దీనిని త్రిప్పి ధనం సంపాయిద్దామని వుద్దేశం లేదు. ఇంతకు ముందే, తమవిషయమై సుబ్బయ్యగారు నాతో చెప్పినారు. నేనుచాలా సంతోషించినాను. మా అమ్మాయిని తమవశంచేయడానికి అభ్యంతరము యేమీ లేదుకాని, నీలాచలానికి మామీద యేమికోపంవస్తుందోఅని అనుమానం కాస్తవుంది. అయిన అదినాకు పెట్టవలెనా. నేను దానికి పెట్టవలెనా. మాకుకావలసినవల్లా యిస్తూవున్న సుబ్బయ్యగారు వేయేండ్లకూ బాగుండాలి.

వెంక — మీ మీద కోపం రావడానికి నీలాచలాన్ని మీ రేమి చేసినారు. అది బుద్ధిపూర్వకంగా చేసిందిగాన యీపాపము ఆమే అనుభవిస్తుంది.

చంద్రి — మంచిమాట చెప్పినారు. మేమయినా మిమ్మల్ని అదితెండి యిది తెండని ఘంటఘంటకు యిబ్బంది పెట్టేవాళ్ళముకాము. మాకింతకావాలి అంతకావాలని మిమ్మడుగము. మీమనస్సను అనుసరించి మాఅమ్మాయి నడుచుకొంటుంది. ఇదిఅయినా ఆట్టె గడుసుదికాదు.

వెంక — ఈసంగతి అంతా సుబ్బయ్యగారు నాకుచెప్పినారు. ఆయన చెప్పితే నాకు నమ్మకమే. తక్కినవిషయములలో ఆయన యెల్లాచెప్పితే అల్లాచేస్తాను. వెధవడబ్బు. దానితో ప్రయోజనమేమున్నది. విశ్వాసము, నమ్మకము కావాలి.

చంద్రి — నిజమేనండీ మాసింహాచలంకోసం యెంతమందో కబుర్లు పంపించినారు. నవర్సులు యిస్తాము రెండునవర్సులు యిస్తాము. అనేవారు. ఏమయినా సరే యెవ్వరో ఒకరిని నమ్మేటట్లు యీఅమ్మాయిని చేయాలిగాని, యీప్రకారంగా ధనంకోసం కనవడ్డవారితో పంపనని చెప్పేసేదాన్ని.

వెంక — ఇది నీతిగలవాళ్ళకు లక్షణము. నీలాచలందగ్గిర యిల్లాటివి పనికిరావు.

చంద్రి — అస్తమానం ఆసంగతి యెందుకులెండి. అయిపోయినదాన్ని గురించి విచారించరాదు.

వెంక — విధవముండకోసం విచారమెందుకు.

చంద్రి — తమరువుండడా మరలపాడుగదా. మా అమ్మాయిని అక్కడకు తీసుకొనివెళ్ళుతారా యేమిటి. అల్లాగయితే మాకు శాస్త్రకష్టమే.

వెంక—ఎందుకు వెధవపల్లెటూరు. నేనూ యీవూళ్ళోనే వుంటాను. ఈసంగతి సుబ్బయ్యగారితో చెప్పినాను. నేను యెక్కడవుంటే నేమి. ఏమయినా కష్టపడవలెనుగనుకనా. ఎక్కడవున్నా సంవత్సరము అయేటప్పటికి మనధాన్యంగింజలు మనకొస్తాయి.

చంద్రి—అల్లాచెయ్యండి నాకుసంతోషంగా వుంటుంది. పంతులుగారూ. ఇప్పటికి నామనస్సులోవున్న చింతపోయి సంతోషం కలిగినదండి. మా అమ్మాయికి యెల్లాటివారు వస్తారోఅని యాలోచిస్తూ వున్నందుకు మాపూర్వపుణ్యంకొలది, బ్రాహ్మణులు, రూపవంతులు, భాగ్యవంతులు అయిన మీరు లభించినారు.

వెంక—సరి. సరి. యెంతమాట.

(సుబ్బయ్యప్రవేశము.)

సుబ్బ—పంతులుగారూ! ఎండగావుంది కాస్సేపు పడుకోకపోయినారు.

వెంక—ఇప్పుడేంపడకండి.

సుబ్బ—అల్లాగయితే కోటుదగ్గరకు వెళ్ళుదామా యేమిటి.

వెంక—మీయిష్టం యెక్కడకురమ్మంటే అక్కడకు వస్తాను. అభ్యంతరం యేమీ లేదు.

చంద్రి—ఎందుకు, అయన్ను కూడా శ్రమపెట్టుతారు.

సుబ్బ—అరిగిపోతారా యేమిటి. అప్పుడే అల్లుడుపక్షము అవలంబించినావు.

వెంక—సుబ్బయ్యగారూ వీరు మా పెద్దవాళ్ళండి. రండిపోదాము.

చంద్రి—పంతులుగారూ రాత్రిపడకకు యిక్కడికి దయచేయండి.

సుబ్బ—పంతులుగారు యిక్కడికిరాక మరెక్కడకు వెళ్ళుతారు. బ్రాహ్మణులు అయిపోయినారు గాని లేకపోతే మావాళ్ళయితే ఇంకోచోటికి వెళ్ళనిస్తానా.

సుబ్బ—(ప్రక్కచూచి) ఎవడురా అప్పన్నా గుఱ్ఱపుబండి కట్టుమని చెప్పు. వెంకట్రామయ్యగారూ రండి.

(నిష్క్రమించుచున్నారు.)

రంగము:—సింహాచలము మందిరములో

(వెంకట్రామయ్యప్రవేశము.)

వెంక—ఆహా! నిజంగా యీసింహాచలము నాపూర్వపుణ్యముకొలది సంప్రాప్తించిందిగాని సామాన్యంగా లభించేదికాదు.

తే॥ గీ॥ దేవలోకాన రంభాది ♦ దివ్యసతులు
చెలసియుండిరటంచును ♦ వింటిగాని
వనిత కాలిగోరునకైన ♦ వారుపోల
రంచు మానసంబుననే ♦ నెంచువాడ.

దీనికోసం యెంతోమంది వాకిలిముందు జవానులకుమల్లే పడకాపులు గాశారంట గాని వాళ్ళందరినీ తృణీకరించివేసింది. నిజంగా నావిషయములో పిళ్ళతో చెప్పడంలో సుబ్బయ్యగారు చాలా శ్రమపడినారు. ఆయనమూలముననే నేను దీనిచేబట్టు భాగ్యం కలిగింది. దీని సౌందర్యం తలచుకొంటే నావళ్ళు ఝల్లుమంటుంది. దీని మొగము పూర్ణచంద్రుడికి వంకలుపెట్టుతుంది. కన్నులు పద్మాలను వెక్కిరిస్తున్నాయి తిలపుష్పం యీమె నాసముతో సరిగాదు. ఆమన్మథుండు అమృతం వుంచి నిర్మించిన దొప్పలతీరున చెవులున్నాయి. ఈమెచేతులు మృణాళము లంతటి పల్లవములు. బంధూకపుష్పం మోస్తరుగా మోవి యుంటుంది. మల్లెపువ్వులతీరున పల్వరుస అమరింది. ఆహా! యువకులయొక్క కామాంధకారం వదలించేసెయ్యడానికి వెన్నెలమోస్తరుగా వుండే దీనినవ్వచాలింది. ఈకాంతయొక్క ప్రతియవయవము వేఱ్ఱేగాని వర్ణించుదామంటే ఒక్కొక్క సంవత్సరము పట్టుతుంది. ఇదంతా యెం

దుకు. చిత్రకారకుండయిన రవివర్మ దీని ఒకసారి చూచినాడంటే దీనిబొమ్మకూడా వేసి ప్రతివారికి అందుబాటుగా వుండేటట్టు “సేలు” లో పెట్టుతాడు. అతనువ్రాసిన శకుంతలబొమ్మయినా యేసుయినా యీసింహాచలానికి సరివస్తుందేమో అని చూచినాను గాని యొక్కటా అందలేదు. (ఎదుటచూచి) అదుగో! సింహాసనలం వస్తూవుంది. ఏమి నడక. ఏమికీవి. ఏమిహాసము ఏమిహోదా! ప్రపంచకాన్ని దీనిని భగవంతుడు ఏమహారాజునకో భార్యగాజేసి మహారాణియని పిలువబడుచు రాణివాసమునందు వుంచుటకు బదులుగా యిల్లా వేశ్యలలో పుట్టించినాడు. అన్నన్నా, నేను పొరబడ్డాను. దీనికి రాణివాసముదొరికితే బాగావుంటుందని అన్నాను. వల్లకాటిరాణివాసము. రాణివాస స్త్రీలకు యేమిసుఖమండీ. పేరుగొప్ప వూరుదిబ్బ. రాణీలముఖం పైకి పేరేగాని వ్యాపారాలుచూస్తే యికచెప్పనా. లోపల వంటచేసేవాళ్ళు, బట్టలువుతికే చాకలివాళ్ళు వాళ్ళకు ప్రియులౌతారు.

(సింహాచలము ప్రవేశించును.)

సింహా—(తనలో) ఈబ్రాహ్మణుడు నామోహంలో పడిపోయినాడు. ప్రపంచకంబున నన్నుమించినది యీజగంబున లేదని వున్నాడు. ఎక్కడనయినా యిల్లాటివాళ్ళ ప్రేమ బోగముదాళ్ళకు దొరికితేనే వాళ్ళదరిద్రము పోవుట. ఆసీలాచలం నిష్కారణంగా యీయన ప్రాపకం చెడగొట్టుకున్నది ఆయేడుపేదో రహస్యంగా యేడవరాదూ. అంత ఈయన కంట పడేటట్టే చెయ్యాలా. చెయ్యనివారెవరు? నేను చెయ్యడములేదూ. గుట్టుయేమయినా బయటికివస్తూవుందా. ఫిడేలువాయించే శ్రీనివాసులు నాకుకూడ ప్రియుడుగాలేడూ. ఆసంగతి ఈయనచూస్తున్నాడా. ఇంకా ఈయన మర్లపాడు వెళ్ళుతూవున్నప్పుడు యెంతమంది వస్తూ పోతూవుంటారు. (ఇందుకయ్యారకుండీ)

మాఅమ్మ నిన్నపిలిచి ఈయనను నెమ్మదిగా లాలనచేసి, మేడ కట్టించే మార్గము యేదయినా ఆలోచించమని చెప్పింది. యిప్పుడెల్లాగయినా పందార్పియెత్తులువేసి ఈయనను అందుకువప్పుకొనేటట్టు చేస్తాను. భోగంజన్మ యెత్తినతరువాత విటకానిని టోపీలో వేయలేకపోతే నాజన్మయెందుకు. (వెంకటాద్రియయ్యను సమీపించును.)

వెంక—(చూచి) ఏదేదీ! నావలపులభరణి, నాభాగ్యములపంట, నానోములమూట, నాధనాలకుప్ప, నాపుణ్యములపుంజమువచ్చిందా! నేనువచ్చి చాలాసేపయింది సుమా. నీకోసం కనిపెట్టుకొని వున్నాను.

సింహా—మీరువచ్చినారనిదాసీదిచెప్పింది; కాని నేనుతలకునీళ్లుపోసుకుంటూవున్నాను. అందుచేత ఆలస్యమైంది. నన్ను క్షమించాలి.

వెంక—ఎంతమాటన్నావు. నిన్ను నేను క్షమించవలెనా. ఇంతమాత్రానికే! నీవు ఏమి చెయ్యరానిపనిచేశావు.

సింహా—చెయ్యరానిపని యేమీ చెయ్యలేదుగాని పెద్దమనుష్యులు మీరువచ్చి కనిపెట్టుకున్నారు. మీహృదయంలో వేరుభావంగా ఆలోచించరని నాకుతెలుసును.

వెంక—చెప్పవు యింకా, తలంటుకొన్నావు. అందుకనే, జారుముడివేసినావు. ముంగురులుకూడా రేగియున్నవి.

తే॥ గీ॥ వనితసౌందర్య మీక్షింప ♦ వలెనటన్న
అప్పుడేజలకంబాడి ♦ అరముడినిడి
ముంగురుల్ రేగి; యున్నప్డె ♦ ముగుదజూచి
ముదమునందంగవలయును ♦ పురుషుడతివ.

సింహా—చాలులెండి. మీమాటలకేమి. మీరెప్పుడూ యిల్లాగ అంటూనే వుంటారు.

వెంక—నామాట అబద్ధమా ?

సింహా—మీదగ్గిరయెవ్వరు మాట్లాడగలరు?

వెంక—సరేగాని, నాకిప్పుడొక దానిమీద మనస్సుపోయింది. ఆశ్చర్యం జేసి నన్ను సంతోషపెట్టుతావా లేదా.

సింహా—అదేమిటి చెప్పండి.

వెంక—ఘోరేమీలేదు. నీవుకష్టపడవలసినది యేమీలేదు. నాకు ఇప్పుడు నీసంగీతం వినాలని మనస్సుపోయింది.

సింహా—ఇప్పుడేమిటి యేదీకానివేళ. రాత్రిపాడుతానులెండి.

వెంక—అందుకనే నాకు కోపవస్తుంది. మనిషికి రెండురోగాలట. కూర్చోవుంటే వెళ్ళుతాననటం. కాస్తపాడమంటే, నాచేతకాదనడమో లేక అనకపాడుతాననడమో. సింహాచలమా ! నాకోరిక నీవు తీర్చకపోతే యెవ్వరుతీరుస్తారు. నీవు సంగీతంలో మంచి విద్యావంతురాలవుగదా. అందుచేత నేను సరదాపడి పాడమంటే అనకయేమిటి. రాత్రియేమిటి. పాడడానికి యెప్పుడయితేనేమి. నాసరదా తీర్చు.

సింహా—నేనందుకోసం అనలేదు. రాత్రితీరుబడిగావుంటాముగదా అని అన్నాను. మీ నిమిత్తం యిప్పుడు పాడమంటే యిప్పుడేపాడుతాను.

వెంక—మనకు యెప్పుడూ తీరుబడే. నీకు వంటపనిగాని యింటిపనిగాని లేదుకదా. నాకు యింకోవుద్యోగంలేదు. నేను యెప్పుడూ నీయెదుట వుండడమే నాకు గొప్పవుద్యోగము. మళ్ళీ బహుశః రాత్రి నేను మదరాసు వెళ్ళుతానేమో. కొద్దిగా అక్కడపని వుంది. వెళ్లుదామని అనుకొంటూవున్నాను. ఇప్పుడేపాడు. హార్మోనీ నేశ్రుతివేస్తాను. (హార్మోని శృతివేయును.)

సింహా—మీరు పట్టినపట్టు వదలరండీ. కానియ్యండి, మీకు యేరకం యిష్టం. జావళీలా, కృతులా, తరంగాలా, అష్టపదులా.

వెంక—వెధవజావళీలు. మీళాల్లో పాడేవేనా. దిక్కుమాలినవి వద్దు. పాడుతూవుంటే సాహిత్యంకనపడాలి. పదిసంగతులూపడాలి. వచ్చే సంవత్సరానికి నీవు గానసభలోకి యెక్కాలి.

సింహా—అయితే నాకువచ్చినవి పాడుతాను ఒకతరంగము ముందు పాడుతాను.

వెంక—పాడు పాడు. చాలాబాగుంటుంది.

సింహా—(పాడుచున్నది.)

శంకరాభరణం—ఆటతాళం.

శ్రీవాసుదేవప్రభో పాలయమాం॥ శ్రీ॥
సకలహితకర-సరసగుణగణ-నిగమసరసిజ-జయుతరసఘన-
విగతభవభయ-వినుతసురవర-గగనసువిమల-గరుడవిహారణ॥ శ్రీ॥
సరసిజోదరచరణవిలసిత-సరసనూపురసాధుహితకర-తరళకుం
డలతాండవానన-మురరిపోకిల-మోహనాభవ॥ శ్రీ॥
నిరుపమధ్వనిని-కరపావన-మురళికారవమోహితాకిల-
సురవధూగణసుందరానన-కరివరానన-కాంచనాంబర॥ శ్రీ॥
దివ్యమంగళగోపవేష-దీనపాలనవీతదోష-నవ్యతరనవనీతరసిక
వరసఖాసఖనిఖిలజనక॥ శ్రీ॥
దేవకీవసుదేవతనయ-దేవరాజవిరచితవినయ-దేవనారాయణా
నందతీర్థవిరచితదివ్యగీత॥ శ్రీ॥

వెంక—శంకరాభరణంలావుంది. మామంచినిండైనరాగం. ఇల్లా చెప్పిన మాటవిని పాడితే నిన్ను ముద్దుపెట్టుకోబుద్ధివేస్తుంది. ఏదీ శృంగారసంబంధమైనది స్వరముతోకూడా ఒక్కటిపాడు. సంగీతవిద్యాదర్పణమంతా నీకు కంఠోపాఠమేకదా. బిలహరిమీద కానియ్యి.

సింహా—

బిలహరి—ఆటతాళం.

ప॥ సా,రి-గాపా-ధాసానిధా-పాధప-మగరిస-సనిధసా॥ సారి॥
రా,ర-వేణు-గోపాబాలా-రాజిత-సద్గుణ-జయశీలా॥ రార॥

1. సా,రిగాపా-మా,గపాధా-రీ,సనీదా-పా,మగారీ॥ సారి॥
సా,రసాక్షా-నే,రమేమీ-యూ,రుబాధా-కో,ర్వలేరా॥ రార॥

2. సా,రిగగ్గగ్గా ,,-,, రిగ-పావ్ప-పప్ప-ప్పా,,-,, ధప
నం,దగోపాలా,,-,, నెవనెందుబోజా-లా,,-,, నిఱ
సాస్సనస్సా-గరిసని-నిధపా-పధపమ-గగరీ-గపమగ-రిసరిగ॥ సారి॥
విందురా రా-సదమతి-మదితో-ముదముల-రగనా-కెదురుగ-గదియర॥

3. పపపా-రిరిరీ-గపమగగా-గపమగ-మగరిస-రిగరిసపా,,-
పలుమా-రునుగా-రవమునని-బిలచిన-బలుకవు-నలుగకురా,,-
రిసనిధసా,,-మగరిగపా-ధపధరిసా-రిసనిధ-పమగరి॥ సారి॥
కరివరదా,,-మరిమరినా-మధరముగో్రి-లరకని-కరముగ॥ రార॥

4. పా,,-మగరిగ-ధా,,-మగరిగ-సా,,-మగరిగ-పప్పప్పా,,-
రా,,-నగధర-రా,,-మురహర-రా,,-భవహర-రావేరా,,-
గా,,-రీసనిధ-రీ,,-రిసనిధ-సా,,-రిసనిధ-సస్సస్సా,,-
ఈ,,-మగువను-ఈ,,-లలనను-ఈ,,-సొగసిని-చేకోరా,,-
గారిస-రిరిరిరి,,-రీసని-దద్దదా-పామగ-గగ్గ
కోరిక-లింపొందా,,-డెందము-నీయుండా-జేరెను-నిజెం
గ్గా,,-సరిగధసా,,-రిసరిగ-సా,,-గరిసని-ధపమగ-రిసరిగ॥ సారి॥
దా,,-మనువకురా,,-కరముల-చే,,-మరిమరి-సినుకర-ణనెదర॥ రార॥

వెంక—ఆహా! యేమిసంగీతము. మొగముయెదట అనకూడదుగానినార దుడు,తుంబురుడు, నీయెదుటపనికిరారని చెప్పవలసివచ్చినపుడు, భవాని, గోదావరి, ధనకోటి, నాగరత్నంవీరినిమెత్తడమెందుకు.

సీ॥ బ్రహ్మకుమారు వీ ♦ ణారవంబిదియంచు
మానసంబునకు వి ♦ భ్రాంతిదోప
సంగీతరసమిట్లు ♦ పొంగిపొరలుచుఁ బ్రి
వాహమైనట్లు భా ♦ వమునదోప
భువిని శృంగారమే ♦ యవతారమెత్తెనా
ధరణినన్నట్లు స ♦ చ్చెరువుగాగ
కోకిలారవమును ♦ బ్రాకటంబుగ గేలి
యొనరించెనంచును ♦ మనసుకలుగ
తే॥ గీ॥ సరసమైనట్టి నీగళ ♦ స్వరమునెత్తి
పాట హాయిగాబాడి నా ♦ భావమునకు
నంచిత ముదంబుగూర్చితి ♦ వతివమిన్న
నిన్నువర్ణింప దరమౌనె ♦ నిక్కముగను.

నేను యిన్నాళ్ళబట్టి యేమోఅనుకొన్నాను. గుమ్మ ఖులాసాచేశావే. చూడు. సింహాచలమూ, నీదగ్గిరవుంటే వేరేసింహాచల యాత్రికు వెళ్ళ అక్కరలేదు. ఈరోజునుంచి నీవు ఒకయేర్పాటుచెయ్యాలి ప్రతిరోజు సాయింత్రం ఒకఘంటనాకు నీగానము వినిపించుతూ వుండాలి.

సింహా—ఇంతేగదా. అమాత్రము మీకోరికతీర్చలేనా యేమిటి? కాని సంగీతం పాడడానికి మనస్సు ఖులాసాగావుంటే మరీబాగా వుంటుంది.

వెంక—ఏమిా! నీమనస్సు యెప్పుడూఖులాసాగానే వుంటుందిగదా. చింతయేముంది. నీకేసంసారపుచింత లేదు. డబ్బుచింత లేదు. సమస్తభారము నామీదపుమీాద నేను పెట్టుకున్నానుగదా.

సింహా—ఏమికావలస్తే అవియిస్తున్నారు. అందుకునందేహామేమిా లేదుగాని నామనస్సులో సంతోషం పుల్లాపెవేశపెట్టారు. నాకు మనస్సులో ఒకదానివిషయమై చింతయున్నది. అదితీరడం

యెల్లాగునాఅని బెంగపెట్టుకొని వున్నాను. మానాయినగారయిన సుబ్బయ్యగారిని కూడా మాఅమ్మ ఈవిషయమై చాలాసారులు అడిగిందికాని యిప్పుడెక్కడఆపని చెయ్యడండబ్బుఖర్చుఅన్నారు.

వెంక—అదియేమిటో కాస్త నాచెవిని బడవెయ్యకూడదూ. ఆకోరిక నీకు నేను తీరుస్తానేమో.

సింహా—ఏమిటో. మాట లంటారుగాని తీరా విన్నతరువాత, యిది యేమిటాశ్రీ బాబూ అ స్తమానము యీసింహాచలము దేనికో దానికి యిబ్బంది పెడ్తానే వుంటుంది అని అనుకొంటారు.

వెంక—సఖ ! నీవు అల్లాచెప్పడం ధర్మంగావుందా ! నేను నీవుయెప్పుడేది అడుగుతే అదియివ్వడంలేదూ. అడగనివికూడా నాకుమోజుపుట్టి కొన్ని తేలేదూ. వెనుక నేను చెన్నపట్టణం వెళ్ళినప్పుడు టాకరు అండు సన్సులో రతనాలుచెక్కిన గుళ్ళకంటె యున్నూ, పి. ఆర్ అండు సన్సులో మణులుతాపిన చేతికంకణమున్నూ, రెండూకలసి యెంతఖరీదైనవి రూ 14000 వేలవలేదూ. అవి తెచ్చియివ్వలేదూ. అవి నువ్వుతెమ్మంటేనే తెచ్చానా. కాబట్టి నీవు మనస్సులో సందేహించక నీకువున్నకోరిక యేదోచెప్పు. సుబ్బయ్యగారు తీర్చేదియేమిటి. నాశక్తికి మించరాదైతే నేనే ప్రియత్నంచేస్తాను. ప్రపంచకంలో నీకన్న నాకుమించినవస్తువు యేమీ లేదు. త్వరగాచెప్పు.

సింహా—అది డబ్బుతోపని మీకుశ్రీమయెందుకియ్యనాయని సందేహిస్తున్నాను.

వెంక—డబ్బుతోపనేగదా. అయితేయిబ్బంది లేదు. వెధవడబ్బు. మనము వచ్చేటప్పుడు పట్టుకొనివచ్చినాముగనుకనా చచ్చేటప్పుడుపట్టుకొనివెళ్ళడానికి. డబ్బుఖర్చు అవుతుందంటే నేను యేమాత్రం బెంగపెట్టుకొనేవాడనుగాను, కాబట్టినువ్వు చెప్పవచ్చును.

సింహా—ఏమిలేదు. గాని చాలరోజులనుంచి స్వంతయిల్లువుంటే బాగుంటుందని కోరికపుట్టింది. యీకోరికనాకేగాక మా అమ్మకు గూడా పుట్టింది. పుట్టితే నేమిలాభము. కట్టించేవారెవరని అఖరకు మాఅమ్మసాహసంచేసి, సుబ్బయ్యగారిని యీవిషయంలో కదిపితే ఆసంగతియిప్పుడెందుకు మరొకప్పుడు చూతామన్నారు. పోనియ్యండి. ఏమైతేనేమి, మాఅమ్మవస్తువులు నావస్తువులు మీరుఅమ్మివేసి ఆసొమ్ముతో ఒకమంచియిల్లన్నాకట్టించిపెట్టండి. ఈసాయమైనా మీరుచేయండి. వస్తువులు అమ్మతామంటే సుబ్బయ్యగారు వప్పుకోరు.

వెంక—సింహాచలమూ నీమాటలు మహాతమషాగావున్నాయి. మీవస్తువులు అమ్మి నేను యిల్లుకట్టించవలెనా, అలాచేస్తే నేనుచేసేది ఏముంది. నామగతనమేముంది. చేతనైతే కట్టించాలి లేకపోతే ఒక్కదండంపెట్టి వూరుకోవాలి, అంతేకాని వస్తువులుఅమ్మేవాడనుగాను.

సింహా—అల్లాగయితే మాకోరిక యెల్లాతీరుతుంది. ఎన్నాళ్ళు యీ అద్దెకొంపలలో వుంటాము. వెంకటాద్రియ్యగారు వుంచుకొన్న సింహాచలం యీపాడుగుడిసెలోవుంది అంటేనాకు చిన్నతనంగావుంది. మళ్ళీ సుబ్బయ్యగారు చూడపోతే. లక్షాధికారి. ఒకయిల్లన్నా యింతవరకు కట్టించలేదు. యీపాడుకొంపలోనికి మీరు వస్తూవుంటే మాకే చాలా కష్టంగావుంది.

వెంక—మీరుకన్నమాటేమిటి. నాకు అల్లాగేయున్నది. ఈవిషయంలో నీవిప్పుడంటే నాతో చెప్పినావుగాని నేనిదివరలో రెండుమూడుసారులు సుబ్బయ్యగారితో మాట్లాడినాను. కాని ఆయనయెందుచేతనోగాని అశ్రద్ధచేసినాడు. దానిమీదట నేను అస్తమానం కదుపుతూవుంటే బాగావుండదు. నేనేయీపని పూర్తిచేస్తే

బాగావుంటుందని యూహకొన్నాను. కాని నీవిప్పుడు అడగటం మంచిదే. ఇంక నేను యేమాత్రం అశ్రద్ధచేయకుండా రేపటి నుంచే మనయిల్లుకట్టించే ప్రియత్నంచేస్తాను. నేనుయిల్లు మీా కోసం కట్టించిరానంటే మనవూళ్ళో యెక్కడలేని పంపిణీవుండా లి. మేడకుముందు "కౌను" రావాలి. అది ఒకమోస్తరు రాజ మందిరంలా వుండాలి. లోపల అధమపక్షము యిరవై పెద్దగ దులు వుండాలి. బ్రహ్మాండమైనహాలు. అంతారాతిమీాద పని చేయించాలి. గోడలన్నీ సీమసీమెంటుతో పనిచేయించాలి. ఇ న్నిమాటలతో పనియేమున్నది. ఈవూరుమేడలన్నిటిలోను అ గ్రస్థానము వహించాలి.

సింహా—(తనలో) ఈయన నెమ్మదిగా నామాటకు వప్పుకుంటూవు న్నాడు. బాగా ఈయనకు నామీాద అనురాగం వున్నప్పుడే యీయనను టోపీలోవేయాలి. మేడకట్టించేదాకా అన్నా నా రహస్యసంచారము ఈయనకు తెలియకుండా చేసుకోవాలి. (ప్రకాశముగా) పంతులుగారూ! నోటిమాటలతోనే మారు మీారు మేడకట్టించేటట్టు వున్నారు. ఇవన్నీ మాటలో క్రియలో కనుపరుస్తారో తెలియకున్నది. అయినా చూతాముగాదూ. మీారు సాధారణంగా అబద్ధంఆడేవారు కారని నాకు తెలునును గాని వక్కందుకుమాత్రము సందేహిస్తున్నాను. ఇదివరకే మీాబంధువులు మీావారుఅంతా చంద్రవదనకూతురును వుం చుకొని ఆస్తిఅంతా పాడుచేస్తున్నాడని వదంతులు వేయసాగి నారు. ఇల్లావుంటుంటే మేడకట్టించేటప్పుడు మిమ్మల్ని యెవ్వర యినా ఆటంకపెట్టారేమో అని సందేహంగావుంది. అయినా మీారు ఒకరిని లక్ష్యపెట్టేవారు కారులెండి.

వెంక—సింహాచలం ఈలాటిమాటలతో నేంపనిఋంది. అయినా ఈ

కాలం ఎవరిసొమ్మువారు తిన్నా లోకులకుయేడుపే కాబట్టి కావలసినవన్ని అనగా డబ్బువగైరాలు నేనుసప్లయిచేస్తాను. లోపాయికారీని నేనువుండి సుబ్బయ్యగారిచేత యీపనిచేయిస్తాను. నాపేరు బైటకురాకుండా వుంటుంది.

సింహా—(తనలో) సుబ్బయ్యగారంటే పైకి వెఱ్ఱివాడికిమల్లే వుంటాడు గాని దేవాంతకవుప్రాహాలు. ఈయన మేడకట్టించే విషయమంతా ఆయనమీద పెట్టానంటూవున్నాను. ఇదేసమయమనితలచి సుబ్బయ్యగారు ఈమేడకాస్తా ఆయన టోపీవేయడుగదా. కానీ పరవాలేదు. మాఅమ్మవుందిగదా. సుబ్బయ్యగారిని బుట్టలోపెట్టడానికి. ఇంతకూ మేడతయారు అయితే చూచుకోవచ్చును. (ప్రకాశముగా) పంతులుగారూ, మీమాటలు నిజమేనా?

వెంక—ఇంకా సందేహంపడతావు యెందుకు. ఇందుకు నేను తిరిగితే మాతృద్రోహము చేసినట్టే. మేడకట్టించడానికి రూ 40000 లకన్న యెక్కువఅవదుగదా. రేపే గణపతిలాల్ దగ్గిరకువెళ్ళి దస్తువిషయమై మాట్లాడి పైసలుచేస్తాను. అతనికి తిరిగీ ఒకవం వత్సరంలో యిచ్చివేస్తాను. ఈసంగతి రేపు తెముల్చుకొని రాజమండ్రీకి వెళ్ళి కలపవిషయమై మాట్లాడి కావలసినది పంపమని ఆర్డరుయిచ్చి బజానాయిచ్చివస్తాను.

సింహా—ఏమో మీరు యేంయేర్పాటుచేస్తారో ఈవిషయంలో నాముద్దుచెల్లించాలి. మాకామేడ యేమీవ్రాసి యివ్వవద్దులెండి. అందులో మేమువుంటేచాలు. వెంకట్రామయ్యగారు వుంచినసాని మేడఅంటే మీకేఖ్యాతి.

వెంక—నీవాలాటిమాటలనవద్దు. వెధవమేడ. నీదైతే నాదికాదా నాదైతే నీదికాదా. డబ్బువిషయంలోగాని మరేవిషయంలోగాని నీపట్ల నేను వెనుకంజవేసే వాడినిగాను. నాప్రాణం యిమ్మన్న

ప్పటికీ యిచ్చేస్తాను. పరీక్షచూడాలంటే చూడవచ్చును. మీ ప్రాణాలు కావాలనిచెప్పు. ఇప్పుడే నీముందు కత్తిపీటపెట్టి గొంతుక్కాయ కోసుకుంటాను.

సింహా—మీరు గొంతుక్కాయకోసుకొంటే నాకేమివుంది. మీరువదికాలాలు బాగావుంటేనే నా అందచందం వుంటుంది.

వెంక—ఏమోలే. నేను నీకు పుస్తెకట్టిన మొగున్నా యేమిటి. వేశ్యలకు అనేకమంది.

సింహా—ఇన్నాళ్ళబట్టి మీరు యిక్కడవున్నారు. నామనస్సు కనుక్కోలేదుగదా. మేము తక్కినవేశ్యలమోస్తరు అనుకొన్నారు కాబోలు. అల్లా అయినట్టయితే మాయిల్లు బందిలదొడ్డికిమల్లేనే వుండును. ఇప్పుడు అంటేఅన్నారుగాని యింకముందు యెప్పుడూ అల్లాఅనవద్దు. మీరు యెంతధనము యిస్తూవున్నా సంతృప్తి పొందక అడ్డమైనచచ్చురాడితో తిరిగి మీప్రాణం చెడగొట్టుకొన్న నీలాచలం అనుకొన్నారా యేమిటి.

వెంక—దానిపేరుఎత్తకు. వళ్ళుమండుకొనిపోతుంది. అది నన్ను వదిలిందో నాకు పీడవదిలిపోయిందో. నువ్వు యేమంటావో అని నేను వేళాకోళానికి అంటే దానికి కోప్పడుతావు యేమిటి?

సింహా—నేనేమికోప్పడ్డాను. అవునండీమరి. అస్తమానము మీరు యేదోఒకటి అంటూనేవుంటారు. దిక్కుమాలినవేశ్య జాతిలో పుట్టబట్టిగదా నన్నుకూడా యిల్లాఅనడానికి కారణమైనది ఒకవేళ నేను వేశ్యకులంలోపుట్టి నా నీచవృత్తిని తిరుగుతాననుకొన్నారు కాబోలు. కులకరాళ్ళు వున్నచోటనే మాణిక్యాలువుంటాయి. బుద్ధితో ప్రధానంగాని జాతితో ప్రధానంయేమివుంది. ఏమయినాసరే. నేను మిమ్మల్ని నమ్మినాను. నేను మీచేతులమీదుగానే చావాలి. అందాకా మిమ్మల్ని వదలిపెట్టను.

మీరు ఒకవేళనన్ను వదిలివేస్తే ఏనుయ్యో గోయ్యో చూచుకొంటాను.

వెంక—అన్నా, ఎంతమాటచెప్పినావు నాకంఠంలో ప్రాణంవున్నంత మట్టుకు నిన్ను వదిలిపెట్టను. నీవు ఆవిషయమై సందేహించవద్దు. (ఇంచుక యూరకుండి) ఇప్పుడీ అనవసరమైన మాటలన్నీ యెందుకు. నేను త్వరగా భోంచేసి, సుబ్బయ్యగారిని వెంటబెట్టుకొని గణపతిలాలుదగ్గిరకు డబ్బువిషయమై మాట్లాడడానికి వెళ్ళవలెను. రా—

(నిష్క్రమింతురు.)

రంగము—[గణపతిలాలుకొట్టు—ప్రవేశము:—
సుబ్బయ్య—వెంకటామయ్య.]

వెంక—సుబ్బయ్యగారూ! ఈవ్యాపారంలో నేను మిమ్మల్ని నమ్ముకొని దిగుతున్నాను. తీరామీరు నట్టేటిలో ముంచకూడదు.

సుబ్బ—దేనివిషయమై మీరు యిల్లాచెప్పుతున్నారో యూహించలేకుండా వున్నాను.

వెంక—మీరేం బెంగపెట్టుకోవద్దు. డబ్బువిషయమై మిమ్మల్ని యేమీ తొందరపెట్టను. మీరేమీ సహాయము చేయవద్దు. మీరల్లావూరికే పైగావుంటేచాలు. కట్టించడంవగైరా బందోబస్తులన్నీ మీరు చేయాలి. కాస్తపెద్దలు. మాకంటె వ్యవహారాలు బాగా తెలిసివున్నవారు. నేనే మేడకట్టిస్తున్నట్టు యెవ్వరికీ తెలియకూడదు. మీస్వంతపని మోస్తరుగా చేయించాలి.

సుబ్బ—ఎందుకు. పంతులూ. నీవుచూస్తావుగదా. నీవుకట్టిస్తున్నట్టు రెండోకంటివాడికి తెలియనిస్తానేమో మాటలుచెప్పితే యేం ప్రయోజనంవుంది.

వెంక—ఇదేం ఖర్మం. మనంవచ్చి చాలాసేపయింది. మార్వాడీయింకా లోపలనుంచి యివతలకు రాడే. (నౌఖరునిచూచి) ఏమిరా! మీసేటుగారు లోపల యేంచేస్తున్నారేమిటి.

నౌఖ—బాబయ్యా! ఇప్పుడే నీళ్లోసుకొని రొట్టెతింటున్నారు. వస్తారు. అయిపోవచ్చింది. కూంతసేపు కూకోండి?

వెంక—కాస్త నువ్వువెళ్ళిచెప్పు.

నౌఖ—చిత్తము. (నిష్క్రమించును)

(గణపతిలాల్ ప్రవేశము.)

గణ—ఓహో. పంతుల్ సాబ్. షావుకారుసాబ్ ఆయే. రామ్ రామ్. ఇదర్ బైటో.

వెంక—రామ్. రామ్. పరవాలేదు యిక్కడకూర్చుందాము. ఎక్కడయితే నేమువుంది.

సుబ్బ—మీయిల్లుమాకు కొత్తాయేమిటి.

గణ—మీరు నిండాపనియేదో వుండివచ్చినట్లు కనపడుతుంది.

వెంక—మాతో మీకూ, మీతో మాకూ వ్యవహారాలు లేకుండా వుంటాయి. పెద్దవ్యవహారంమీదనే వచ్చినాను.

గణ—ఏమిటి. ఆవ్యవహారం.

సుబ్బ—వెంకటాద్రియయ్యగారూ. మీరు సందేహించక్కర లేదు. గణపతిలాల్ గారు మనవారే. మనము అర్థరాత్రివచ్చినా సప్లయి చేసి పంపేనారే. చెప్పండి.

వెంక—మీదగ్గరకు మేమెందుకు వచ్చివుంటాము. మీకుమాత్రం తెలియదా యేమిటి. కొద్దిగా దస్తుకావాలి.

గణ—ఏమాత్రం కావాలియేమిటి. రెండువేలా. మూడువేలా.

వెంక—అబ్బే. నలభై వేలుకావాలి.

గణ—(తనలో) పూరా వడ్డీ దొబ్బడానికి యిదేమంచిసమయం. అంతదస్తూ యిప్పుడే కావాలా! పదిపదిహేనురోజులు పోయినతరువాత యియ్యకూడదూ. మరేంలేదుగాని దస్తుకు మహానిక్కచ్చిగావుంది లడాయిగిరాకీగావుంది. నిన్న నేనే 100 కి 0-14-0 లు వడ్డీచేసి ఎన్మిదివేలుపట్టుకొని వచ్చినాను.

వెంక—మీమాటలకేమిలెండి. ఏదో అప్పటికప్పుడు అవసరంవుండి పట్టుకొనివస్తే పటాయివచ్చును. మీరేమిచేస్తే మాకది అంతా యెందుకు యీవ్యాపారం మీరు మాకు సప్లయిచేసి పంపించాలి.

గణ—వేరే ఆలోచన మాకు యేమీలేదు. డబ్బు తక్కువగావుంది. వ్యాపారం యేమీసాగడంలేదు. కానులు వ్యాపారం తగ్గింది. తగ్గడమేమిటి. అసలేరావడములేదు. ధర పూరాగా పెరిగిపోయింది. పోనీ అల్లాగే సరుకు ఒక్కసారిగానే తెప్పించుదామంటే గభీలుమని ధరతగ్గితే వ్యాపారం లుకసానా యిస్తుంది. ఈలావుంది అయినా మీవిషయం ఆలోచిస్తానులెండి.

వెంక—ఇంకా ఆలోచనయెప్పుడు. మీరుసప్లయి చేయాలనివుంటే యెంతసేపు. మీరు దస్తువిషయంలో యేమీ భయంపడవద్దు. దానికి తగినఆస్తి తణఖా వేస్తాను. మనసుబ్బయ్యగారు కూడా సాక్షీసంతకం చేస్తారు. మొత్తము రెండుయేళ్ళల్లో తీర్మానంచేస్తాను. ఏనెలవడ్డీ ఆనెలయిస్తాను. అలాయియ్యకపోతే వడ్డీఅసలులో చేర్చుకొని దానికి కాంపౌండు వడ్డీ యిచ్చుకొంటాను.

గణ—(తనలో) తోవలోకివచ్చినారు. (ప్రకాశముగా) పెద్దమనుషుల్ మీరు అడుగుతూవుంటే సప్లయిచేయకపోతే యేంబాగావుంటుంది. కాని వడ్డీకాస్తజాస్తీ అవుతుందేమో అని చెప్పడానికి సంశయంగావుంది.

వెంక—వెధవవడ్డీ. ఏమాత్రం అవుతుందేమిటి. కానియ్యండి. అవసరము వచ్చినప్పుడు యేమిచేస్తాను. ముప్పావలాకన్నా యెక్కువ అవుతుందా.

గణ—అల్లా నేనే తెస్తున్నాను. భర్తీఅయితేనే సాధ్యంఅవుతుంది.

వెంక—పోనీలెండి. ఒకపావలాలో సంశయమెందుకు మీాయిష్టప్రకారమే కానిస్తాను.

గణ—మీాకు యేమిహామీాయిస్తారు.

వెంక—మాకు మర్లపాడులో అయిదువందల యకరములు పల్లపుభూమివుంది. అందులో రెండువందల యకరములు తణగావేస్తాను.

గణ—సుబ్బయ్యగారూ! మీారు మావిషయం బాగా తెలుసును. వీరయినా మాకు నమ్మకమేగాని యెప్పుడూ వీరితో వ్యాపారంచెయ్య లేదు. మేము మరల్‌పాడు వెళ్ళి భూమిచూచుకోవాలా, లేక మీారు చూచినారా. మీారుచెప్పితే మాకునమ్మకం.

సుబ్బ—మీారేమీా సందేహించవద్దు. ఆయనకు అవసరంవచ్చింది గాని లేకపోతే మనబోటివాళ్ళకు పదిమందికి ఆయనే పెట్టుబడిపెట్టతాడు. నేనుదస్తావేజు మీాద సాక్షీసంతకం చేస్తాను కాదూ.

గణ—దస్తావేజుముసాయిదా మీారు వ్రాయగలరా. అల్లాగయితే యిప్పుడూ వర్జాలులేవని బ్రాహ్మడు చెప్పినాడు.

వెంక—కాగితం కలంసిరాబుడ్డి యిప్పించండి. వ్రాస్తాను. వ్రాసినతరువాత మీారువినండి. యేమయినా మార్పులు కావలస్తేచేదాము. లేకపోతే యేప్లీడరుకైనా చూపించవలసిన అవసరము వుంటే చూపిద్దాము.

గణ—(కాగితం వగైరా యిచ్చును)

వెంక—(వ్రాసి) సుబ్బయ్యగారూ. మీారుగూడా వినండి. మతలబు బాగుందేమో.

తణఖాఆస్తి:—మరలపాడులో వుంచుకొన్న యే బీ డిమార్కేమనులు గల 500 యకరముల పల్లపుభూమిలో బీ డి మార్కేమనుగల 250 యకరములు రూ 40,000 లకు తణఖా.

ఆన 1907 సం॥ జనేవరి 1 తేదీని బొంబాయి కాపురస్తులున్నా ప్రస్తుతం వాయసపురంలో కాసేలువగైరా వ్యాపారంచేసేవారున్నా అయిన మహారాజశ్రీ గణపతిలాలుగారికి మర్లపాడు గ్రామకాపురస్తుడున్నా జిరాయితీదారున్నా అయిన వేశ్యాంగనాప్రియ దివాలా వెంకటాద్రియయ్య వ్రాసియిచ్చిన తణఖాదస్తావేజు.

ఈరోజున మీవద్ద నాకు మర్లపాడులోవున్న A. B. డిమార్కేమనుగల 500 యకరముల పల్లపుభూమిలోను యేడిమార్కేమనుగల 250 యకరముల భూమి మీవద్ద తణఖావుంచి నాస్వంతఖర్చులనిమిత్తం 40 వేల రూపాయలు యిందుక్కువడ్డీ 100 కి 1-0-0 చొ॥ నిర్ణయించుకొని పోవడమైనది. ఈబాకీ రెండుసంవత్సరముల వాయిదాలో తీర్మానంచేయుటకున్నా సంవత్సరాంతమందు అయినవడ్డీ 1908 సం॥ జనేవరి 1 తేదీని యిచ్చేటట్టున్నా అల్లా యియ్యకపోయిన యెడల వడ్డీ అసలులోచేర్చుకొని వడ్డీకి కాంపౌండువడ్డీ కట్టుకొనవచ్చును. సదరు పొలాలలో ఫలసాయములతో మీకు యేమీ నిమిత్తంలేదు. ఒకవేళ రెండుసంవత్సరములు అయినప్పటికీ నేను మీఋణము తీర్చుకొని యెడల సదరు ఆస్తిమీద మీరు దావాతేవచ్చును. ఇందుకు నేనేవిధమయిన అభ్యంతరము పెట్టువాడనుగాను. ఈయాస్తి యింతకుముందు యెవ్వరికీ తణఖాపెట్టబడి వుండలేదు. ఇది నాసమ్మతిని వ్రాసియిచ్చిన తణఖాదస్తావేజు.

గణ—బాగుంది. ఆంకసావువ్రాయించి రేపు రిజిస్టరీచేయిద్దాము. లెఖ్ఖరిజిస్ట్రారువారి ఆఫీసులోనే యిచ్చేస్తాను.

వెంక—మంచిది. మేము వెళ్ళివస్తాము. (నిష్క్రమింతురు.)

రంగము:—[గోదావరితీరము:—ప్రవేశము కేశవరావు.]

కేశ—(ఎదుటచూచి) ఏమిటిక్కిడ. గభుక్కున మెఱుపుమెఱిసినట్లు కనపడ్డది. (పరికించి) ఆ. ఏమిటో అనుకొన్నాను.

ఉత్పలమాలిక.

నిద్దపుఁదళ్కు చెక్కుల • నిగ్గులుదేర్చెడు బద్మరాగపుం
దుద్దులు శ్రీలలీలలకు • దోహదగర్భములన్ ధరించివా
సద్దుగఁ గీరశారికల • సాజెకుపిల్చుచు గంచుకాంతముల్
బిడ్డలుసేయు జన్బెడగు • బైటబడన్ వలిపంపుబైటదా
దద్దయుదిద్దుకొంచు హిమ • ధామనిభాననబింబమందొగిన్
గొద్దిగ చంద్రికాధవళ • కోమలమంజుల మందహాసముల్
ముద్దులుమూటగట్ట మొగ • మోటమునన్ మనువాడితూపులం
దుద్దిని మాపుజూపునన • లోర కనుంగవనుండి వెల్వడన్
బొద్దుటి బిల్లతెమ్మెరల • పోయిన పెన్నెరి మబ్బులాశ సాం
పద్దినకొప్పునడల్ మెఱుఁ నె • మారముతోరముగాఁ గారవింపగా
నద్దిరవల్లులం జెరుచు • నావనమాధవు రాజ్యలక్ష్మినాన్
ముద్దియమోస్తు బిందగొని • పోయెడుగాతమి నీరుదేఱఁగన్.

ఆహా! ఏమిది! ఈవిడవస్తూవుంటే "సన్ రైజ్" అవుతూవున్నట్టున్నది. అదిగో! ఆవిడ యీదోవనేవస్తూవుంది. (బాగాచూచి) సరే. యెవరో అనుకొన్నాను. ఆముసలాయన పెళ్ళామే. నిజంగా ఈవిడిని చూచినప్పుడు "మైండు" ఒక "సైడు" నుంచి "ఫజల్" అవుతుంది. వేరొక "సైడ్" నుంచి విచారంవేస్తుంది. ఇటువంటి "బ్యూటిఫుల్ యంగ్ గర్ల్"ను చూస్తూచూస్తూ అటువంటి "ఓల్డుఫెలో"కి యెల్లాకట్టిపెట్టినారోగదా. ఈపిల్ల తల్లిదండ్రులు, కాస్తడబ్బుకి కక్కుర్తిపడ్డారని తోస్తుంది. లేకపోతే యిల్లాటి నీచకార్యంచేస్తారా!

తే॥ గీ॥ తనకుమార్తెకు సౌఖ్యంబు ♦ దలపకుండ
వయసు మీఱినవారికిఁ ♦ బరిణయంబు
జేసి; ధనముగైకొనఁజూచు ♦ చెనటికట్టి
శిక్షజేసినఁ బాపంబు ♦ జెందదిలను.

కన్యావిక్రియంచేసేవారికి రెండుతొడలమీద వాతవేసినా పాపములేదు. ఈలాటి చిన్నపిల్లనుదెచ్చి, ముసలాళ్ళకిస్తే, వీళ్ళేమి సౌఖ్యంపడతారు. "యౌవనంవా వనంవా" అన్నారు. ఇందుచేతనే "వరల్డులో డిబాచరీ" యెక్కువైపోయింది. అందుకనే భోగంవాళ్ళు సంసారులు బతుకులు చేరి మానోట్లోకూడు పడగొట్టివేశారని యేడుస్తున్నారు. పాపమీమె వొయసుకి ఆరోపడి అనగా అరవయ్యోయేడు దాటుతుంది. ఈవిడ్ని చూడబోతే పదియేడవయేడన్నా లేదు. ఈవిడ యీమధ్య ఆనందులో ఆవిడో "ఓపెరా" చేసిన స్టుడియోలోకి తరుచువెళ్ళివస్తుందని విన్నాను. పెద్దమనుష్యులయినా ఆ స్టుడియోలో అడుగుపెట్టినారంటే యింకమన వశంగాదు. ఆ "విడో" పెద్దపెద్దవాళ్ళకొంపలే తీసింది మిస్ట్రెస్ సుందరమ్, మిస్ట్రెస్ సత్యం, మిస్ట్రెస్ సుబ్బన్ అర్ ది మెంబర్సు ఆఫ్ దట్ స్టుడియో. ఈవిడకూడా తఱుచు అక్కడకు వెళ్లుతూవుండడంచేత, నాకుకాస్త "డౌటు" గానేవుంది. మంచిబుద్ధులంటే అబ్బవుగాని వెధవబుద్ధులెంతసేపులో అబ్బుతాయి. ఆరునెలలు సహవాసంచేస్తె వారు వీరు అవుతారట. నెమ్మదిగా నేను ఈవిడవ్యాపారం కాస్త కనిపెట్టాలి. ఏమిటో నామైెంకుకూడా కాస్త ఈవిడ బ్యూటీ, అట్రాక్టుచేసింది. అదుగో ఆవిడ యిల్లావస్తూవుంది. కూడా యింకో "విడో" కూడా వుంది. దీనమ్మాకడుపుకాలా ఈసమయంలో ఈవెధవముండ యెక్కడ పోగయింది. ఎవరో అనుకొన్నాను. స్టుడియో ప్రొప్రయిటర్ అండ్ మ్యానేజరు అయిన వీరమ్మగారే. కానీ ఈవొడ్డున కూర్చొని యేమి మొఱుగనట్లు ముఖంకడుక్కొంటూ యేమిచెప్పకుంటారో వింటాను,

[వీరమ్మ, నరసమ్మ బిందెలుపుచ్చుకొని ప్రవేశము.]

వీర—ఏం నరసమ్మా. ఇల్లుదగ్గిరయినా కనపడడంలేదు. బొత్తిగా మబ్బులో చంద్రుడువు అయిపోయినావు.

నర—ఏమీ లేదమ్మా. ఏమిటో ఆయన రెండు మూడు రోజులనుంచి యెక్కడికీ వెళ్ళడంలేదు. అందుచేత నేనూ యెక్కడికీ కదలడం లేదు

వీర—పొరుగిళ్ళకు వెళ్ళితే భర్తగారు యేమన్నా అంటారా యేమిటి.

నర—పాపమాయనకు యివన్నీ అక్కరలేదు. ఆయన యింటికివచ్చేటప్పటికి కాస్త వండిపెడితేచాలు. నాఅవస్థకుతోడు భర్తగారిదండోరాకూడా వుంటే ఇకఅడగనా.

వీర—నీకేంఅమ్మా. నీయవస్థకేమివచ్చింది. మొగుడు కావలసినంత సంపాయించి తెస్తాడు. ఇంతకంటె యేమికావాలి.

నర—పిన్నిగారూ. అవును ఏమీ తక్కువలేదు. ఎవరిబాధలు యెవరికి తెలుస్తాయి. నాకడుపులో యెంతచింతవుందో మీకేం తెలుస్తుంది.

వీర—అవునమ్మా. నీవు నిజంచెప్పినావు. అందచందాలికి యేమీ లోటులేదుగాని దానికితగినట్టు ఒక్కటిమాత్రం లోటువచ్చింది. యేం చేస్తాము. ఏఘటానికి యేదిప్రాప్తో అదిఅల్లా జరుగుతూ వుంటుంది.

కేశవ—(లోపల) అమ్మా! మాదర్భోదు వెధవముండ. దీనిని నెమ్మదిగా పాదికవేసి, ‘‘స్టూడి’’యో మెంబరుగా చేరుద్దామని వుద్దేశం.

నర—ఇప్పుడేమనుకొంటే యేం లాభంవుంది. అయిపోయిందిగదా. (విచారించును.)

వీర—విచారించకమ్మా. పిచ్చిదానికిమల్లే వున్నావు.

కేశ—"ఫ్యామిలీ గరల్సు"ను పాచికవేసి చెడగొట్టడానికి దీనిదగ్గిరవున్న శక్తి మరియొకరిదగ్గిర లేదు.

వీర—చూడు, నరసమ్మా. ఆనక భోజనంచేశాకా మాయింటికి ఒకసారివస్తావా! నీతో కొన్నిరహస్యాలు మాట్లాడాలి. అదినీకు-లాభం నాకూలాభం.

నర—అదియేమిటో కాస్త యిప్పుడు చెప్పరాదూ.

వీర—ఇప్పుడు చెప్పడానికి వల్లపడదు. అతిరహస్యం. తరువాతచెప్తాను కాదూ. నామాటవిని ఒక్కసారిరద్దూ. ఇంతట్లోకే కాళ్ళు అరిగిపోవు.

నర—అల్లాగే వస్తాను.

వీర—ఈమాట యింటికి వెళ్ళినతరువాత మఱచిపోతావా?

నర—మఱచిపోను తప్పకుండావస్తాను. రండీ. నీళ్లుముంచుకొని వెళ్ళుదాము.

(ఇరువురును నిష్క్రమింతురు.)

కేశ—(తనలో) ఈముండ యీనరసమ్మను భోంచేసినతరువాత మధ్యాహ్నం యింటికిరమ్మనమని చెప్పింది. ఏదో బాతిసీవేయడానికే ఎవళ్ళో ఒకళ్ళికి దీనిని అతకపెట్టుతుంది. "నాకూ లాభంవుంది నీకూ లాభంవుంది అని యిది చెప్పినమాటల్లోనే తెలిసింది. కానీ; నాకున్నూ, సుబ్బమ్మకున్నూ స్నేహంవుందిగదా. అది మధ్యాన్నపువేళ వీరమ్మ యింటికివెళ్ళి కాస్సేపు కూర్చోడం పేకాడుకోవడం అలవాటువుంది కాబట్టి ఈవిషయంలో లోతు అనుబ్బమ్మద్వారా తీస్తాను.

(నిష్క్రమించును.)

రంగము:—[వీరమ్మయిల్లు, నడవలో సత్యము,
సుందరము, సుబ్బమ్మ, వీరమ్మ పేకాట
ఆడుతూ కూర్చుందురు.]

వీర—సుందరమూ ఈసారి నువ్వు కలుపు. ఆటసరిగా పడుతుందేమో.

సుంద—(పేకకలిపి ముక్కలువేయును.)

సుబ్బ—ఆట.

వీర—పై ఆట.

సత్య—నాకూ ఆటవుంది.

సుంద—నాల్గవ చేతిఆట నాకూవుంది.

సత్య—నువ్వు బాగా ఆలోచించిచెప్పు. ఆటచెప్పి ఓడిపోయినావంటే నాల్గాటలు యెక్కుతాయి. నిష్కారణం నాఆటచెడగొట్టకు.

సుంద—పరవాలేదు.

సత్యం—అల్లాగయితే చెప్పు.

సుంద—ఇస్పేటు.

సత్య—సరే. ఆడండి. నీవేదిగడం సుబ్బమ్మా!

(ఆట ఆడుచూ)

సత్య—ఇకఆట్టే ఆడ అవసరంవున్నట్టుతోచదు. మాకు అవుటయిందేమో అనుకొంటాను.

సుబ్బ—తొందరపడి అవుటుకొట్టకో. మనకింకోపట్టు పట్టితేనేగాని అవుటవదు.

సుంద—అవుటయిందో లేదో చూచుకొని చెప్పుతే నేను ప్రూరుకోను.

సుబ్బ—మాకవుటవలేదు, ఆడవో.

సుంద—ఇంకమీాకు పట్టురాదు ఇదుగో చూచుకోండి. (అని పేకచూపించును)

సుబ్బ—ఇంకెందుకు పారెయ్యండి.

సుంద—మన ఆఫీసుకు వ్యాపారావిడ అంజనీబాయమ్మ ఒక్కతె తక్కువ యైంది.

[నరసమ్మ ప్రవేశము.]

వీర—(నరసమ్మనుచూచి) నరసమ్మా! మొత్తానికి అన్నమాట నెగ్గించుకొన్నావు. వస్తానన్నావు వచ్చినావు.

నర—నేనాడేదిఒకటి చేసేదిఒకటి కాదు.

వీర—(నరసమ్మ చూడకుండా తక్కిన ముగ్గురుని అవతలకు వెళ్లమని కన్నుగీటుచున్నది.)

సుబ్బ—సుందరమూ, సత్యమూ! రండి ఇంటికాడపనివుంది. మళ్ళీ అయినా వద్దాము. (వెళ్ళబోవుచున్నారు)

నర—ఇదేమిటి నేనువస్తే మీరంతా వెళ్లుతున్నారు.

సుబ్బ—కొద్దిగాపనివుంది. కాళ్ళు నొప్పిపెట్టుతున్నాయి. కూచుని కూచుని.

వీర—వాళ్లు మళ్ళీవస్తారులే. నువ్వురా యిల్లాకూర్చో.

నర—(కూర్చుండును)

వీర—ఈవాళ యేమి వండినావు.

నర—రోజూ ఏమివండనమ్మా. కూరలు బజారులోమండిపోతున్నాయి. గుమ్మడికాయముక్క యెక్కడినుంచో మావారు పట్టుకొనివస్తే పులుసుపెట్టినాను, పప్పువండినాను, ఊరగాయ. ఏమిటో, ఏది తిన్నా కడుపు నిండిపోతుంది.

వీర—నేనూ కూరగాయలు కొనడానికి మహా యిబ్బందిపడుతున్నాను. గాజులుతొడిగించుకొని చాలారోజు లయినట్లున్నదే. గంటగంటకు తొడిగించుకోవడంకన్న, రెండు నన్నులుయిచ్చి కట్టించుకుంటే యెప్పుడూ నిలచివుంటాయి.

నర—ఎల్లావస్తాయి అమ్మా! తక్కువనోములు నోచుకొని ఎక్కువఫలములు రమ్మంటే వస్తాయా.

వీర—అవును నిజమే. పాపమెన్నోసార్లు ఆకోమట్ల అబ్బాయి నీవిషయమై చాలా విచారించుతూ నాతో చెప్పతూవుంటాడు.

నర—ఏకోమట్ల అబ్బాయి.

వీర—మీాఆయన పురాణంచెప్పతూవుంటాడే, ఆయింటి యజమానికొడుకే. పాపము చాలామంచివాడు ఈపని నీచేతకావాలి అంటే చేసితీఱుతాడు. డబ్బులేని నిరుపేదలనుచూస్తే అతనికి మహాజాలివేస్తుంది. అన్నిగుణాలు మంచివేకాని అతనిదగ్గిర ఒక్కదుర్గుణంమాత్రం వుంది.

నర—ఆ దుర్గుణంయేమిటి.

వీర—కొద్దిగా తిరుగుబోతు. అయితేనేమి! నిన్ను నమ్మినాను అన్న ఆడదాన్ని సాధారణంగా వదలిపెట్టను. వళ్ళంతాబంగారం యిల్లంతాబంగారంచేసి వదలుతాడు.

నర—డబ్బుగలవాడు గనుక యేపనిచేసినా చేస్తాడు. బాగా చూచిన జ్ఞాపకంలేదు. ఎన్నేళ్ళుంటాయేమిటి. అతని పేరేమిటి.

వీర—నిన్ను చాలాసారులు ఆతడు చూచినాడట. 25 సంవత్సరాలు లోపువాడు, యెర్రిగా వుంటాడు, గుండ్రిమొగము, అందమైనవాడే. చెవులకు దుద్దులు, చేతులకు బంగారపు గొలుసులు, మురుగులు, తోడాలువుంటాయి. నీకుజ్ఞాపకంలేదుగాని చూచేవుంటావు.

నర—ఇప్పడు జ్ఞాపకంవచ్చింది. అతడా! మహాపోకిరీ అండీ.

వీర—కుట్టితనంగాని మరోటికాదు. మాయింటికి తిఱుగుచువస్తూనే వుంటాడు. ఈసారివచ్చినప్పడు చూపిస్తాను వుండు.

నర—ఏమిపనివుంది లెండి.

వీర—పిచ్చిదానవులావున్నావు. అలాటివాళ్ళ అండవుండంటే ఎంతలాభం అనుకొన్నావు.

వర—వాళ్ళఅండ మనకు యెల్లావస్తుందండీ.

వీర—వెఱ్ఱిదానవులావున్నావు. నువ్వేమి గ్రహించుకోవడంలేదు. నీ సౌందర్యమే వాళ్ళను నీయింటికాడ కుక్కల్లాగు చేస్తుంది.

వర—పోనిస్తురూ. ఎందుకీప్రశంస.

వీర—నేను యేమోచెప్పుతున్నానని అనుకోవద్దు. అనుబ్బారావు దయ నీవు సంపాయించు. దీనివలన వచ్చేహాని యేమీలేదు. మీయింటికాడ వ్యవహారం చక్కపెట్టుకోవచ్చు. నిన్ను చూస్తే నాకు చాలాజాలివేస్తూ వుండడంచేత చెప్పినాను కాని మరోటికాదు. ఇక్కడవ్యవహారం హరిహరబ్రహ్మాదులకైనా తెలియదు. నువ్వు ఊఁ. అను. నీవళ్ళంతా బంగారంచేయిస్తాను.

వర—పిన్నిగారూ! నేనిల్లాటి పనులెప్పుడూ యెఱుగను. ఇల్లాటివంటే నాకు చాలాభయమేస్తుంది. ఈపాపంచేయడంవల్ల యిహలోకసౌఖ్యానికి యిదివరకే చెడ్డానుగదా పరలోకసుఖం గూడా లేకపోతుంది. ఎందుకీలాటి నీచపుపనులుచేసి నలుగురినోట్లోపడడం.

వీర—ఎవ్వరూవినరు. రహస్యంగానే జరుపుకోవచ్చును. ఎవరికైనా తెలిసిందంటే నన్ను తుపాకినెయ్యి. నీవావిషయమై నీవు సందేహించవద్దు. ఇప్పుడు నిజంనీతో చెప్పుతున్నాను. ఎల్లాగయినా నిన్ను అతనికి లభింపచేస్తే నీకు మూడునవర్సులు యిచ్చి ముందుమురుగులు చేయిస్తానన్నాడు. ఎన్నాళ్ళు మీఆయన కష్టపడితే వచ్చిన సొమ్ముపెట్టి నీకుమురుగులు చేయిస్తాడు. ఏమంటావు. నామాటనిజమేనా కాదా.

వర—ఏమిటోనండీ. నామనస్సు యిల్లాటి పాపకార్యం చెయ్యడానికి వప్పుకోవడంలేదు. ఏమిచెప్పడానికి నోరురావడంలేదు.

వీర—నీవిల్లా సందేహిస్తూవుంటే యెప్పటికీ మనతనువు తెల్లవారదు. జన్మమెత్తినదెందుకు. బ్రతికిననాలుగునాళ్ళు సౌఖ్యంపొందడానికి. సౌఖ్యంఅనగా నేమిటి. కావలసిన బట్టకట్టుకోవడం కోరుకొన్న వసువులు పెట్టుకోవడం. యౌవనుడైన పురుషునితో కాపురంచేయడం. ఈమూడు లేకపోయింతరువాత జన్మవుండేం లేకేం. ఇప్పుడు నాతో పేకఆడుతూవున్న సుబ్బమ్మను చూచినావా. దానిభర్త చిన్నతనంలోనే పోయినాడు. ఈడువచ్చింది. మొదటదాన్ని చూచినప్పుడు నాకు జాలిచాలావేసింది. ఇల్లాటివాళ్ళను చూస్తేనాకు జాలివేస్తుందని నేను యిదివరకే నీతో చెప్పివున్నాను గదా. అప్పుడది మాయింటికి వస్తూపోతూ వుండేది. నెమ్మదిగా దానికి ఒకమంచికోమటి ప్రియకం సంపాయించిపెట్టినాను. దానికి యిప్పుడు యేమీలోటులేదు. ఈసంగతి యెవ్వరికీ తెలియదు. నీవు కాబట్టి చెప్పినాను. నీవైనా ఈరహస్యం ఎక్కడా బయులుపెట్టవద్దు. అదివితంతువు. ఈలాటిపనులు చేయడానికి దానికే యెక్కువభయం వుండవలసింది. కడుపుగట్రా వచ్చిందంటే యింకేముయినావుందా. అల్లాటివేమీ రాకుండా అవుషధాలు తింటిలే. నీకల్లాటి అవసరంయేమీ లేదు. దానిచెల్లెలు సత్యం. అదికూడా దానిపురాకృత ప్రారబ్ధంకొద్దీ వెధవదియైంది. ఆసత్యాన్నికూడా నీవుచూశావుగదా. దానికి ఒకకరణం ప్రియకందొరికింది. దరిద్రవిచ్ఛిత్తయింది. యింకోచెల్లెలువుంది దానిమొగుడున్నాడు. వున్నప్పటికీ యెప్పుడయినా అక్కలను జూడడానికి వచ్చి యేనెల్లాళ్ళోవుంటే అథమపక్షము రూ 100 లన్నా యేవిలా స్తరుగానో పట్టుకొని వెళ్ళుతుంది. గోదావరికి యిద్దరిని రాజమహేంద్రివరం వుంది. అద్దరిని వాళ్ళువూరువున్నదిలే. తఱుచువస్తూనే వుంటుంది. కాబట్టి దీ

నివల్ల నీకులాభమేగాని నష్టమేమీలేదు. నామాటవిను. ఇందుకుఒప్పుకో.

నర—(తనలో) ఈవిడ చెప్పుతూవున్న మాటనిజమే. పొట్టకూ బట్టకూగూడా మొగంవాచివున్నాను. ఈలాటిపని నేను రహస్యంగాచేస్తే యెవరికి తెలుస్తుంది. ఎవరోకోమటి అని చెప్పుతూవుంది. షావుకారు అవటంచేత మరీలాభంవుంది.

వీర—ఏమినామాటకు ఒప్పుకొన్నట్టేనా. ఊరికే ఆలోచించకు రేపు ఆసుబ్బారావును పిలిపిస్తాను. మధ్యాన్నం రెండుఘంటలకు యిక్కడకురా.

నర—ప్సిన్నీ. నీవుపెద్దదానవు. నీమాటతీసివేయడానికి నేనెంతటిదాన్ని. నీయిష్టప్రకారమే వస్తాను.

వీర—రేపు రెండుఘంటలకల్లా యిక్కడకురా. అన్నియేర్పాటులు నేను చేస్తాను. పద. (నిష్క్రమింతురు.)

రంగము:— [సోమయాజులుగారి గృహము సమీపమున:— కేశవరావు ప్రవేశము.]

కేశ—(తనలో) అమ్మదుండ. ఆవీరమ్మ చూస్తూచూస్తూ వుండగానే వరసమ్మనుఒడుపేసి రకంలోచేర్చింది. కోమటిసుబ్బారావుకి దీనికి స్నేహం కలిపిందట. రోజూ యిది మధ్యాన్నం వీరమ్మయింటికి వెళ్ళుతూండడం, అతను అక్కడికి రావడం తటస్థిస్తువుందట. ఆసుబ్బారావు యీావిడకు మురుగులు అప్పుడే చేయించిపెట్టినాడట. ఆచేతికివున్న మురుగులు, చెవలకున్న తెల్లరాళ్లదుద్దులు అతడు చేయించిపెట్టినవేయని సుబ్బమ్మ చెప్పింది. ఈ పేటలో ఈవీరమ్మ చేరి ఎంతమందికొంపలు తీశేస్తూవుందిరా బాబూ. ఇక్కడనుంచి దీనిని వెళ్ళకొట్టించేమార్గం చూడాలి. (ఆలోచిం

చి) కాదు. కాదు. వెళ్ళగొట్టించితే నాబోటివాళ్ళకు కాస్తఅస రాతగ్గుతుంది. కాబట్టి యిదివుంటేనేమంచిది. ఎప్పుడయినా ఏఅ వసరమయినా వస్తుంది. (ఎదుటచూచి) ఇదేసోమయాజులుగారి రియిల్లు. ఆయన కేయేవూళ్ళల్లోనో వార్షికాలువుంటే తెచ్చు కోవడానికి వెళ్ళినాడట. ఇంకా ఒకమాసంరోజులుదాకా రాడ ట. ఇప్పుడు నేను నెమ్మదిగా వీరింట్లోకివెళ్ళి నరసమ్మను ఒడు పెయ్యాలి. ఒప్పుకోకుండావుంటుందా మీాదుమిక్కిలివచ్చిందంటే కోమటివ్యాపారం అంతా తెలిసిందని డమాయించి బంధంవే స్తాను. నేనుమాత్రిం సామాన్యుడనా యేమిటి? ఈయింట్లోకూ డా రెండోవారు లేరు. వారుఒక్కరే కాపురంవున్నారు. పిలిచి నెమ్మదిగా బాతాఖానీవేస్తాను. (తలుపుకొట్టి) ఏమండోయి సో మయాజులుగారూ, సోమయాజులుగారూ.

(లోపల)

(ఎవరువారు. వారువూళ్ళోలేరు.)

కేశ—తలుపుతీయించండి.

(తలుపుతెరుచును)

నర—వారువూళ్ళోలేరు. అమలాపురం వెళ్ళినారు. ఇంకా పదిపదిహే నురోజులుదాకా రారు.

కేశ—వారు వూళ్ళోలేరనుసంగతి నాకుతెలుసును. నేను యిప్పుడే అమ లాపురాన్నుంచి వచ్చినాను. హోటలులో భోంచేసి యిల్లావ చ్చినాను. నేను వారినిచూచినాను. సుఖంగావున్నానని మీా తోచెప్పమన్నారు. మీాక్షేమంగూడా నన్నుచూచి వారియమ న్నారు. నేనుయింకా ఇక్కడ పదిరోజులువుంటాను. రాత్రిళ్ళు మాయింటికాడ కావలసినంత జాగావుంది పడుకోమనికూడా చెప్పినారు.

నర—ఆయన ఖులాసాగావున్నారుకదా. ఆవూరు యీవూరు అస్తమానం తిరుగుతూవుంటారు. పెద్దకాలం. యింటిపట్టున వుండమంటే వుండరు. పాపము. మీరుభోజనంచేసినారా!

కేశ—చేసేవచ్చినాను.

నర—బసయెక్కడచేశారు.

కేశ—మూటాఅది హోటలులోనే పెట్టినాను కాని యెవరైనా చేతిదెబ్బకొట్టుతారేమో యని భయంవేస్తూంది. ఆనకయిక్కడకు తెచ్చిపెట్టుకుంటాను. మీకేంఅభ్యంతరం లేదుగదా.

నర—(తనలో) ఈయన యిక్కడమూట పెట్టుకున్నాడంటే అస్తమానం యిక్కడనేవుంటే నావ్యాపారానికి యిబ్బందివస్తుందేమో. వీరమ్మగారింటికి నాలుగురోజులనుంచి వెళ్ళకుండా యింట్లోయెవరూ లేరుకదా అని ఆసుబ్బారావును యిక్కడికే పిలిపిస్తూవున్నాను. ఇక్కడ మూటపెట్టుకోడానికి వల్లకాదంటే రేపు మాఆయనతో యీమాట చెప్పినాడంటే యేమిచీవాట్లు తగులుతాయో. (ప్రకాశముగా) అందులో యేండబ్బుందో యేమిటో. నేనూఒంటరిదాన్ని. తరువాత యెల్లాపోయి యెల్లావచ్చి నాకష్టమే.

కేశ—డబ్బుకాదు. మన్ను వుంది. అయినామీదయవల్లయీవూళ్ళోఏమయినాడబ్బుదొరకాలికాదూ. చూడండిమీకేంభయంలేదు. ఇందులోయేమీలేదు. ఏమూలో పడేస్తేవుంటుంది. నేనుఅస్తమానం వూళ్ళోనేప్లీడర్లయింటికి వాళ్ళయింటికి వెళ్ళుతుండాలిలెండి.

నర—ప్లీడర్లయింటికి వెళ్ళడంయెందుకండీ.

కేశ—నేను ‹‹అస్ట్రాలజర్‌ను అనగా జ్యోతిష్కుడినిలెండి. అందుచేత వాళ్ళచేతులుచూచి జాతకంచూచి జరిగినవి జరుగనున్నవి చెప్పేశక్తివుంది. ఇదేనాకువృత్తి.

నర—నాచెయ్యిచూచి చెప్పతారా. నేనుమాత్రిమే మీదబ్బుయిచ్చుకోలేనూ.

కేశ—మీయింటికి వచ్చినానుగదా. మీదగ్గిరడబ్బు పుచ్చుకోవాలి. మీదయవుంటే చాలదా.

నర—లేకలేక మాబోటి బీదవాళ్ళదయేవుండాలి.

కేశ—ఏమిటో. మిమ్మల్ని చూస్తే నాకుఅదిఒకమోస్తరు అనురాగం విచారంగూడా వేస్తూవుంది. పాపము. మీరు కోప్పడనంటే చెప్పతాను. మీరుచక్కగా నవయావనంలో వున్నారు. మీభర్త గారికి 60 సంవత్సరాలు దాటవచ్చినాయి. మీతల్లిదండ్రులు యెల్లాయిచ్చినారోగాని యీయనకు తెలియ లేకుంది. వెధవడబ్బుకోసం యిల్లా పిల్లలగోంతుక్కోయులు కోస్తారు.

నర—(సిగ్గుపడును)

కేశ—ఏమంటారు. నేనన్నమాట నిజమేనా. కాదా. మీరు సిగ్గుపడకండి యిక్కడయెవ్వరూలేరు.

నర—ఇప్పడదిఅంతా యెందుకులెండి.

కేశ—అదికాదు. నేను మాటవరుసకంటున్నాను. మొగుడితో సౌఖ్యమూలేదు. పోనీడబ్బా. అంతకంటులేదు. దరిద్రిమూ తిప్పింది కాదు. నిజంగామీరు నాబోటివాళ్ళను మ్యారియేజ్ చేసుకొంటే యిల్లావుంటూదా. మీరేచెప్పండి. ముక్కచెప్పడానికేముండీ.

నర—అవునండి.

కేశ—అవునాఅండి మరి. నేననేకవూళ్ళు పెద్దపెద్ద టాను సిటీస్, అనగా కలకత్తా, బొంబాయి, మద్రాసు, నెల్లూరు, రాజమండ్రి, కోకనాడ, వైజాగ్, విజయనగర్, మొదలయినవెల్లా వెళ్ళుతుంటానా. ఒకచోట ఒకతమాషాఅయింది. చెప్పితే నవ్వువస్తుంది. ఒకచోట ఒకవ్యాపారి ఆవిడవుంది. ఆవిడ అంతఅంద

మైందికాదుగాని సామాన్యపు అందకత్తెలలో ఒకర్తె అని చెప్పవచ్చును. మంచిఆజానుబాహువు కోమట్లయింట్లో పుట్టవలసినమనిషి లెండి. తప్పిదారి అంములో పుట్టింది. భర్త వట్టిఅమాయకుడు. ఏసోలాఅక్కరలేదు. ఆవిడమొగం చూడగానే నేను యేమైతే అయిందని, చెయ్యిచూచి, కంకణగ్రామంలో రైలు యిలాకా ఒక వుద్యోగస్థునికినీ, ఒక తపాలాఫీసు వుద్యోగస్థునకిన్నీ, మీకూన్నేహంవున్నదని చెప్పేశాను. దాంతో డంగైపోయి నిజమే, నిజమే, ఈరహస్యం యెవ్వరితోను చెప్పవద్దని కాళ్ళమీదపడ్డది. అంతేకాకుండా నన్నుగూడా టోపీలోవేయాలని ప్రయత్నంచేసింది. నేను నవ్వకొంటాను. నేను "బ్యాచిలర్"నే అనగా బ్రహ్మచారినే అనుకోండి. అయితే నామైండ్ యెవ్వరిమీదకు వెళ్ళుతుందో వారినే చేరదీస్తాను. వారినే బాగుచేస్తాను. వారినే మహారాజు భార్యాకంటె ఎక్కువగా చేస్తాను. అనేకచోట్ల అనేకమంది తమంతట తాము వలచి మీదపడడానికివస్తే తప్పించుకొన్నాను. నామనస్సు సాధారణంగా చలించదు. కాని యీవూరువచ్చినతరువాత ఒకరిని చూచినాను. హృదయం చలించిపోయింది. అటువంటికాంత నాకు "వైఫు"గా వుంటే యెల్లావుండునురా అని అనుకొన్నాను. అయితే యేమిలాభం నామనస్సునాతో "ఓయీ! కేశవరావు నువ్వు చూచినఫిమేలు చాలా బ్యూటిఫుల్ గర్లే అయితే అది యింకొకరి ప్రాపర్టీ. అందనిపళ్ళకు చేతులుజాపితే యేంలాభం" అని బోధిస్తూవుంది.

నర—(తనలో) ఈయనచాలా గ్రంథసాంగుడే (ప్రకాశముగా) ఆవిడ యీవూళ్లోనేవుందా యేమిటి.

కేశ— ఈవూళ్లోనే యిక్కడే ఇంతయేల. నాయెదుట వున్నట్టేవుంది.

వర—ఆవిడ అంత అందమైన మనిషాఅండి.

కేశ—నాకు అందమైనదే. తావలచినదిరంభ తామునిగింది గంగ అన్నారు.

వర—వారిల్లెక్కడ. ఆవిడ మెల్లావుంటుం దేమిటి.

కేశ—ఇక్కడే. చెప్పితే నమ్మతారోలేదోగాని అంతా మీమోస్తరే మిమ్మల్నిచూస్తే ఆవిడను చూడనక్కరలేదు. అంతామీతీరె, శరీరచ్ఛాయ మీమోస్తరే.

వర—సరిసరి. అంతా నామోస్తరేవుండాలి; ఈ నిర్భాగ్యురాలిపోలిక యెవ్వరికీ రావద్దు. మీరువలచిన ఆవిడభర్తకు యేంపని.

కేశ—ఆయనకు 60 యేళ్లు వుంటాయి. అక్కడా యిక్కడా పురాణ కాలక్షేపం చేయడం.

వర—(తనలో) ఇదియేమిటి. ఈతడు నన్నుద్దేశించే అన్యోపదేశంగా పలుకుతున్నాడు. (ప్రకాశముగా) ఏమండోయి మీరింకా యేమోఅనుకొన్నాను. చాలు చాలు లెండిసరసాలు. మీమాట నేనుగ్రహించలేననుకొన్నారా యేమిటి?

కేశ—(తనలో) ఆడవాళ్ళు యిల్లాటివ్యాపారాలు వచ్చినప్పుడు ముందు కాస్త కోప్పడుతారుగాని తరువాత వాళ్ళే దయతలుస్తారు. (ప్రకాశముగా) మీరు గ్రహించలేరని నేననుకుంటానా. మీరావలిస్తే పేగులు లెక్కపెట్టే సమర్థులు. ఆసమర్థత నామీద కనుపఱుస్తే యేంలాభం వుంది. నేను మీదయగోరి వచ్చినాను. నన్ను కాస్త మీకటాక్షసముద్రింలో ముంచాలి. మనరహస్యం యెవరికైనా తెలుస్తుందని అనుకొంటారేమో ఏమీ తెలియదు. సందేహించకండి. (చెయ్యి బట్టుకొనపోవును)

వర—ఏమండో యీసరసాలు ముదురుతున్నాయే. రమ్మని బసయిస్తే వాసాలు లెక్కపెట్టిన సామెతయిందే. మనుష్యుల మంచిచెడ్డ

తెలియగకుండామాట్లాడుతారేమిటి! మాభాగావుందే. నడవండినడవండి.

కేశ—రమణీ! నేనబద్ధం ఆడడంలేదు. నిన్ను చూచేటప్పటికల్లా దయ లేకుండా అమన్మథుడు డ్యామ్ రిచెడ్ ఫేలో నామీద తనబాణా లు ప్రయోగిస్తూ శరీరమంతా తూట్లుపడేటట్టు చేస్తున్నాడు. నీదయవుండాలి మనమిద్దరం గలసి వాడిని యుద్ధంలో చెమ్మాలు మెక్కతీయాలి. బొత్తిగా భయంలేకుండా వున్నాడు.

నర—మీవేషం బాగానేవుంది. ఈసంగతి యెవరన్నా విన్నారంటే మీకు యెంతహాని వస్తుంది. మీరేమో పెద్దమనుష్యులు అ నుకొన్నానుగాని యిల్లాటి తుంటరివాళ్ళనుకోలేదు. పరాయి ఆ డవాళ్ళను యిల్లాఅంటె వూరుకొంటారా! బుద్ధి చెప్పిస్తారుగాని మిమ్మల్ని చూస్తే నాకు చిరాకువేసుకొని వస్తూవుంది వెళ్ళండి. అవతలకు మర్యాదగా లేకపోతే కష్టము.

కేశ—నాకు బుద్ధి మీరేచెప్పాలిగాని మరొకరిచేతమాత్రము చెప్పించ కండి. యేమిటో మీదయ ఆసించి ఆసించి వచ్చినాను. నీవు సామాన్యపుదానివి గావు. బాగా చదువుకొన్నావు. కాస్త నా మీద దయజూపాలి. నాస్నేహం నీకెంతలాభం వుంటుందను కొన్నావు. నేను కవీశ్వరుడినికూడాను.

నర—అల్లాటివి యిక్కడసాగవు. అది చాలాతప్పు. మీదారిని మీరు పొండి. యిందుకా మాటకూడా యిక్కడే పెట్టుతానన్నారు.

కేశ—

మ॥ ఒకమాటించుక యీలకింపుమిపుడో • హో యబ్జపత్రాక్షి; తా
వక కారుణ్య సుధారసంబుపు దాత్రి • వర్గవచ్చి యున్నాడ; న
న్నకలంకస్థితి జూచి నెమ్మదిని ను • ద్యత్ప్రీతి గాపాడకక్
వికట భ్రూకుటి దుర్నిరీక్షతనిటుల్ • వీక్షింపగా ధర్మమే॥

(దగ్గరకు జేరబోవును.)

నర—ఇదిగో మీరు దగ్గిరకు రాకండి. నేను కేకలువేస్తాను.

కేశ—

మ॥ తరుణీ! దూరపథశ్రమాగతుఁడ నా ♦ తాపంబు జల్లార్పవే
కరణిన్ దప్పని పల్కఁగాదగునె యీ ♦ కాముండు కోపంబునన్
శరముల్ జిమ్ముచునుండ నేగతినిఁ బ్రా ♦ ణంబుండు దేహంబులో
శరణం బెవ్వరివేఁడుకొందు జెపుమా ♦ సంపూర్ణ చంద్రాననా॥

మ॥ సకలస్థావర జంగమాత్మక ప్రపం ♦ చంబందు సద్బ్రహ్మలై
న కవీశాగ్రణులే నృపాలకులు నా ♦ నాసౌఖ్య భోగంబులన్
సుఖముల్ గాంతురు వారికేమెదురు నె ♦ చ్చోఁ లేదు వీక్షింప నీ
కిక దాసుండను నేమిచెప్పుదును ని ♦ ద్యాపరా భారతీ॥

ఇదిగో చెప్పుతున్నాను. నాస్నేహం వూరికేపోదు. వెధవడబ్బుకోసం నేను ఆలోచించేవాడిని గాను. అల్లాటిగుణం లేనివాళ్ళను బలవంతపెట్టేవాడిని గాను. కావాలంటే నీచెయ్యిచూచి సమస్తము చెప్పుతాను ఇల్లాతే నీచెయ్యి. (ముట్టుకోనబోవును)

నర—నాచేయి ముట్టుకోకండి.

కేశ—పోనీలెండి మొఖంచూసే చెప్తాను. (ఆలోచించి వేళ్ళు లెక్కపెట్టి) మీరు కోప్పడకండేం. నిజంగాచెప్పండి. పదిరోజులక్రిందట యీవూళ్ళో ఒకవెధవ ఆవిడ మీకున్నా ఒక కోమటికిన్నీ స్నేహం చేయించలేదూ. ఆకోమటి మీకు రెండు వస్తువులు చేయించలేదూ. అవునా కాదా చెప్పండి.

నర—(తనలో) ఈయన యెవరోగాని దేవుడులాగున్నవాడు. ఈ సంగతులుకూడా యీయన యెల్లాచెప్పినాడో. ఈయన నాపరువే తీస్తాడో. ఖర్మం బాగానేవుంది. అయినా కాస్త తీక్షణంగా కోప్పడి చూతాము. (కోపముతో) సరి సరి. ఇదికూడా ఒకటి తెచ్చిపెట్టున్నారు మాకు. మీజ్యోతిష్కము తీసుకొని వెళ్ళి అ

గ్నిహోత్రంలో పడవెయ్యండి. (కోపముతో జూచును)

కేశ—

మ॥ ననువీక్షించిన మోముద్రిప్పుట మరి • న్నామాట లాలించిదన్
కనుబొమ్మల్ ముడివేసి కన్నుల మహో • గ్రంబైన దృష్టిన్ ననున్
గినుకన్ జూచుచు బండ్లునొక్కుచు మదిన్ • వీక్షింపగానేల; యు
ల్కను వీసంగదె చేతనైనయెడలన్ • గంజాస్త్రి వారింపవే॥

నర—(తనలో; ఈతనితో స్నేహంచేస్తేనే బాగావుంటుంది. లేకపోతే నాసంగతి టమటమాయిస్తా డేమో. కానీ, మెల్లాగా ఆవీరమ్మ నన్నీ వ్యాపారంలోకి దింపిందిగదా. నూరు నోములూ ఒక అంకుతోసరి యన్నట్లు దుర్వృత్తిలోకి ప్రవేశించిన తరువాత ఒకరైతేనేమి రెండయితేనేం. (ప్రకాశంగా) మీకు నామీదయెంతయనురాగం వుంటుందో కనుక్కోడానికి యిల్లా అన్నానుగాని మరోటికాదు. మీ రాగ్రహించవద్దు. ఇంతటినుంచి నేను మీస్నేహితురాలనని భావించండి రండి. ఈపూట భోజనం యిక్కడనే చెయ్యండి.

కేశ—నేను భోంచేసివచ్చానని చెప్పినానే. నేను మళ్ళీవస్తాను. ఈలోపుగా నీభోజనంకూడా అవుతుంది.

నర—తప్పకుండా రావాలినుమండీ.

కేశ—మరోమా స్తరా. (ఇవతలకు వచ్చి) మనపాచిక పాతింది. కాని నేను యీవూరువాడిని కానని అనుకొంది. నెమ్మదిగా నారహస్యం చెప్తాను. అప్పుడేమి చేయ్యలేదు. ఈ ఫ్రెండ్‌షిప్ లాంగు స్టాండింగుగానే వుంటుంది. నేను యికవెళ్ళి యీవిడ భోంచేసేటప్పటికి వస్తాను. (నిష్క్రమించును.)

నర—(తలుపువేసుకొని నిష్క్రమించును.)

[రంగము:— సింహాచలము క్రొత్తమందిరములో
చంద్రవదన, సింహాచలము ప్రవేశము-]

చంద్రి—అమ్మాయీ! సింహాచలమూ! షావుకార్లు షావుకార్లంటాం గాని వెంకటాద్రియ్యగారు వారినందరినీ మించినారు. మేడ కట్టిస్తామని యిట్టే కట్టించారు.

సింహా—అమ్మా! తరువాత చూచినాను. గృహప్రవేశము రోజున బ్రాహ్మణులకు ఆయనయిచ్చిన సంభావన యెంత అయిందను కొన్నావు. లెఖవేసి ఆఖరునచూచాం. ఆరువందలరూపాయల యినాయి. బుద్ధిపుట్టిందంటే యెంతైనా ఖర్చుచేస్తాడు.

చంద్రి—అవును నీవుకూడా ఆయనయందు బాగా అనురాగంవున్నట్టు కనిపిస్తూ డబ్బు చేదుకోవాలి. ఆయనదగ్గిర డబ్బులాగడానికిదే సమయం డబ్బంతా అయిపోవస్తూంది అని విన్నాను. మనకు వీళ్లంతా శాశ్వితమనుకొన్నావా యేమిటి యిల్లాటివాళ్లు మన చేతిలో ఎంతమంది అవుతారో.

సింహా—అవునమ్మా! ఆయన ఆమధ్య చెన్నపట్నం వెళ్ళినప్పుడు టాకరు అండ్ కంపెనీలోకొన్న వుంగరం నాకిమ్మని అడిగినాను. నాల్గురోజులు మోజు తీరినతరువాత యిస్తానన్నారు. అదిచాల ఖరీదు 3500 రూపాయ లయిందట. ఒంటిరాయి వజ్రపు వుంగరము.

చంద్రి—వీటన్నిటికీ ఏమిగాని వెంకటాద్రియ్యగారిపేరువుంటే వాళ్ళ వాళ్ళు యేమయినా తగాయిదాపరుస్తారేమో అని యీయిల్లు ప్రస్తుతం సుబ్బయ్యగారిపేర పెట్టించాలి. ఈయన కోమటి ఎత్తుల్లోవాళ్లు. ఈకాస్త ఆయన పెరుమాళ్ళకైంకర్యం చెయ్యకుండా నేను యెల్లాగో ఒకలాగున టోపీవేసి మనపేరుపెట్టించే లాగు నేను చేస్తానులే. (ఇంచుక యూరకుండి) సరేగాని వెంక

ట్రామయ్యగారు ఇప్పుడు కలకత్తా యెందుకువెళ్ళినారో నీతో చెప్పలేదా.

సింహా—నాతో చెప్పలేదు, రేపో యెల్లుండో వస్తారు.

[రామన్న ప్రవేశము.]

చంద్రి—ఏం రామన్నా! యీలా వచ్చినావు, ఏదో పనివుంటేనే గాని రావు.

రామ—పనివుండబట్టేవచ్చాను. వెంకట్రామయ్యగారు కలకత్తానుంచి యింకా రాలేదాయేమిటి?

చంద్రి—రాలేదు.

సింహా—రేపో యెల్లుండో వస్తారు, ఏంపనివుంది.

చంద్రి—మేళాల్లోకి వెళ్ళుతున్నావు.

రామ—ఏమిమేళాలమ్మా! గొప్పగొప్పవారంతా బయలుదేరి భోగం వాళ్ళను మేళాలకి పిలువకూడదంటున్నారు. అదికాకపోయినా మీమేళం వున్నప్పుడు తిత్తివూదడానికివస్తే ఓపావలాడబ్బులు దొరికేవి. ఇప్పుడు మీరు గొప్పసానులయిపోయి మేళాలుకట్టడం మానివేసినారు, ఏకూలో చేసుకొని బ్రతుకుతున్నాను.

చంద్రి—సుబ్బయ్యగారికిగాని, వెంకట్రామయ్యగారికిగాని మేము మేళాల్లోకివెళ్ళడం యిష్టంలేదు.

రామ—అవును, మీ యిద్దరికీకూడా మంచిప్రాపకం దొరికింది, హాయిగా గుఱ్ఱపుబళ్ళెక్కి తిరుగుతారు. నౌఖర్లు, చాకర్లు, పోనీ బీదవాడినిగదాఅని నావిషయమై కాస్త సుబ్బయ్యగారితో చెప్పి యేకొట్టుదగ్గిర అయినా చిన్న నౌఖరీఅయినా చెప్పించవు. మీ కులంవాడినిగదా, కూటికి పేదఅయితే కులానికిపేద కాదుగదా.

చంద్రి—ఈమాట నువ్విదివరకెప్పుడయినా చెప్పినావా. ఇప్పుడు చెప్పినావుగనుక గ్యాపకం వుంచుకొంటాను. ఇంతకూ ఇప్పుడునువ్వు

వచ్చిన పనియేమిటి?

రామ—మరేం గొప్పపని యేమీలేదు. అమ్మాయిని యిప్పుడెవ్వరిదగ్గిరకూ పంపడంలేదు కాబోలు.

చంద్రి—ఇప్పుడాసంగతి యెందుకు?

రామ—ఎందుకయితేనేమిలే. చెప్తె చెప్తాను.

చంద్రి—రామన్నా! వెంకట్రామయ్యగారు దీనికి కావలసినంత సొమ్ము యిస్తున్నారు, ఏమీ కొరతలేకుండా వుంది. ఇల్లావున్నప్పుడు నాలుగింటికి అయిదింటికి ఆసపడడం, చివరకు వెంకటామయ్యగారికి తెలియడం యిదంతా యెందుకువచ్చినగోల అని అల్లాటివి మానివేసినాను చూచావుగాదూ. నీలాచలానికి యెంత డబ్బు యిచ్చాడు వెంకటామయ్యగారు. దానితో సంతృప్తి పొందక, తుంటరివేషాలు వెయ్యడంచేతనే కాదూ వదలిపెట్టేసింది.

రామ—దానిమాటకేమిలే. గుట్టు దాచుకోకపోయింది. అదిగాకుండా మీఅమ్మాయిని 4, 5 కు పంపడం నాయిష్టంకాదు. ఎవ్వరన్నా గొప్ప జమీందారులవంటివారు వస్తే పూర్తిగా సంతోషపడుస్తారు. అల్లాటి అప్పుడు ఒప్పుకోకపోతే బాగుండదు.

చంద్రి—నువ్వుచెప్పినమాట నిజమే. ఆమధ్య ఒకరు బరంపురాన్నించి వచ్చినారు, నాయుళ్ళట, కబురుపంపించినారట, చాలా గొప్పవారు, ఏమో వెంకటామయ్యగారు వూళ్లోలేరుగదా అని ఒప్పుకొన్నాము. ఒప్పుకొన్నందుకు ఆయనకూడా అమ్మాయికి 100 రూపాయలుయిచ్చి వెళ్లినాడు. అల్లాటి పద్దేనన్నా కనపడితేనేతప్ప చిల్లరవిషయం మామనస్సులోకి తెచ్చుకోవడంలేదు. ఎందుకు వళ్ళు గుల్లచేసుకోవడం.

రామ—నిన్ననే యీవూళ్ళోకి హైదరాబాదునుంచి ఒకజాగీరుదారు

వచ్చినాడు. మహాబోకేలాపురుషుడు. శ్యామసుందరరావుగారు ఆయనపేరు. సాలుకు 10 లక్షలరూపాయలు వస్తవట. మా యింటిప్రక్కనే ఒకమేడ తీసుకొన్నాడు. ఏదో వ్యాపారంమీద వచ్చినాడట. ఎల్లావిన్నాడో మీయమ్మాయిసంగతి విన్నాడు. ప్రక్కనే వుండడంచేత నన్నుపిలిచి కనుక్కొన్నాడు. అందు చేతనే వచ్చినాను ఆలోచించండి. ఆయనమళ్ళీ రెండు మూడు రోజులలో వెళ్లిపోతాడు.

చంద్రి—యేమో ఆయన యెల్లాటివాడో.

రామ—అసందేహంయేమీఅక్కరలేదు, 500 రూపాయలకు తక్కువ వద్దుపడదు, అందుకునాదీపూచి, నీవునన్ను కూడా కనిపెట్టాలి.

చంద్రి—ఇంతకీ అమ్మాయి వప్పుకోవాలికదా. (సింహాచలాన్ని చూచి) అమ్మాయీ! విన్నావా, నీకిష్టమేనా.

సింహా—ఒకవేళ వెంకటాద్రియ్యగారు యీరాత్రి వస్తారేమో.

చంద్రి—వస్తేనేంలే. యింతమేడలో యేదారినైనా పంపకపోతాము. ఎంతపెద్దమనుష్యులయినా, డబ్బు గుమ్మంలో అడుగుపెట్టగానే వసూలుచేస్తాముకదా, తరువాతసంగతి చూచుకోనవచ్చు, నీకిష్టమయితేచెప్పు. రామన్నవున్నాడు అన్నిటికీ.

సింహా—కానీ నీయిష్టం. అయినా వెంకటాద్రియ్యగారు యీవాళ యెక్కడవస్తారులే. వచ్చేటట్టయితే గుఱ్ఱపుబండీ స్టేషనుదగ్గిరకు పంపమని టిల్లిగ్రాము యిస్తారుగదా.

చంద్రి—అవును. (రామన్ననుచూచి) రామన్నా! ఈరహస్యంమాత్రం నీవు యెక్కడా బయలుపెట్టకూడదుసుమా. అమ్మాయి తినే తినేకూడు పడిపోతుంది. వెధవ డబ్బాశచేత యిల్లాటి కక్కుర్తి పడవలసి వస్తూవుంటుంది. ఎంతడబ్బు వస్తూవున్నా తృప్తియుండదుకదా.

రామ—దాసికేమన్నా మహామహాశాల్లె చేశారు. సరేనేను ఆయన్ని పెండ్రాళే తీసుకొనివస్తాను. ఇంకనే వెళ్లుతాను.

చంద్రి—అమ్మాయీ! ఆయనయెవ్వరో గొప్ప జాగీరుదారులట. నీవు సందెపాటునే చక్కగా నీళ్ళుపోసుకొని అన్నివస్త్రాలు పెట్టుకొని సుబ్బయ్యగారు కాశీనుండితెచ్చిన జరీపట్టుచీరె కట్టుకొని బనారను రవికె తొడుక్కో. తెలిసిందా. పోనీ ఒక అయిదువందల రూపాయిలు వస్తాయి. అందులో వెంకట్రామయ్యగారు వ్రాళ్ళో శేరుగదా. ఇందులో మనకు మించిపోయింది యేముంది.

సింహా—ఈసంగతి నువ్వు నాకు చెప్పాలాయేమిటి. దాసీఅసిరిని షాపులోకిపంపి లావండరుసోపు పెట్టె ఒకటి తెప్పించు. సబ్బుబిళ్ళ అయిపోయింది.

చంద్రి—అల్లాగే. ఇప్పుడే తెప్పించుతాను రా. (నిష్క్రమింతురు.)

——

[రంగము:—సింహాచలము మందిరములో ప్రవేశము రామన్న, శ్యామసుందరరావు.]

శ్యామ—రామన్నా! ఆహా! ఏమిమేడోయి యిది. ఇది చంద్రివదనకీ సింహాచలానికిన్నీ యెవ్వరు కట్టించారోయి. భోగందాని కిట్టిమేడ కట్టించినవాళ్ళను యెక్కడా చూడలేదు.

రామ—బాబూ ఇది కట్టించడానికి సొమ్ము యిచ్చింది ఒక బ్రాహ్మణాయన. పేరు షావుకారిది. సింహాచలాన్ని వెంకట్రామయ్యగారను ఒక బ్రాహ్మడుంచుకొన్నాడు. ఆయన దీనికంతకు కారకుడు.

శ్యామ—చాలా గొప్పవాడుకామోను.

రామ—ఓ లక్షరూపాయల ఆస్తిపరుడు. అంతా అయిపోవచ్చింది. ఒక్కొక్కబాకీకే కంప్లయింటులు దాఖలు అవుతూవున్నవి.

శ్యామ—ఏదీ! ఆ సింహాచలం యింకా యివతలకు రాదేమి. పాపము
నీభోజనం యింకా అవలేదుకామోను.

రామ—భోంచేస్తాను. తమ పాదసేవకంటె నాకు అన్నం తినడం యె
క్కువ. తమపని సప్లయిచేసేసి వెళ్ళుతాను. ఇంకా లోపట
ఆలస్యం యేమిటో కనుక్కొనివస్తాను. (నిష్క్రమించును.)

శ్యామ—(తనలో) ఈవూరువచ్చి జమీందారునని పేరుపెట్టుకొని నె
ల్లాళ్ళుబట్టి వుంటూ గ్రామంయొక్క ఆచోకీ తీశానుగదా. ఈ
చంద్రవదన కూతురుకి వంటిమీద ఇరవై వేల రూపాయల నగ
లున్నాయని విన్నాను. అవిఅన్నీ యీరాత్రి పెట్టుకొండా దా
నికొంప గూల్చినవాడనే. లేకపోతే నేను దీనికిప్పుడిచ్చే వెయ్యి
రూపాయలైనా తీసుకొనలేకపోతాను. వస్తువులు కత్తిరించే సా
మాను తెచ్చినానుగదా. పైగా యీసింహాచలం కాస్త డో
సుకూడా వేస్తుందని విని యక్షానంబరు వన్ బుద్ధి పట్టుకొని వ
చ్చినాను. నెమ్మదిగా దానితో చల్లనికబురులు చెప్పుతూ రెం
డుడ్రాములు తాగేటట్టు చేస్తినా కైపెక్కి నిద్రపోతుంది. ఆస
మయంలో దీనివస్తువులు అన్నీ తస్కరించేది. నెమ్మదిగా తలు
పుతీసుకొని వుడాయించేది. కానీ, భగవంతుడు వున్నాడు. అ
డుగో రామన్న వస్తున్నాడు.

రామన్న—(ప్రవేశించి) బాబూ! వస్తూవుంది. చీరె కట్టుకోవడం ఆల
స్యమైనది.

[సింహాచలం ప్రవేశము.]

సింహా—(శ్యామసుందరరావును చూచి) పంతులుగారూ! నమస్కా
రములు.

శ్యామ—దా. ఇల్లాకూర్చో.

సింహా—పరవాలేదు. కూర్చుంటానులెండి. తమవంటి జాగీరుదారులు వచ్చినప్పుడు తగినట్లు మర్యాదలు చేయడానికి బొత్తిగా బీద వాళ్ళమై యున్నందుకు చాలా విచారంగావుంది. ఏమిటో మట్టికొంపలు, నులకమంచాలు.

శ్యామ—ఓహో! గొప్పవాళ్లు గొప్పవాళ్ళమని చెప్పుకోరుగదా! మా హైదాౖబాదులో యిటువంటి మేడగలవేశ్య ఒకటీలేదు.

సింహా—ఆవూళ్ళో మేడలకేమితక్కువ. తమది పెద్దమేడ అని తోస్తుంది.

శ్యామ—అదో మోస్తరు యిదో మోస్తరు. మా యింటికాడనుంచి మాఆఫీసువరకు చూశావు బెజవాడలో బందరురైలు యెక్కే స్థలానికి, చెన్నపట్టణం రైలుయెక్కే స్థలానికిమధ్య రైల్వేవంతెనవుందే ఆమోస్తరుగా మాయింటివద్దనుంచి పైగా ఆఫీసువరకు వంతెనవుంది. అది నేనే కట్టించాను. మూడులక్షలరూపాయలయింది. ఒకసారి హైదరాబాదు రారాదు! అన్నీ చూడవచ్చును.

సింహా—తమదయ వుండాలిగాని రావడానికేమి. ఇప్పుడల్లా అంటారు గాని తీరావస్తే అప్పుడు మీరు మమ్మల్ని చూస్తారా!

శ్యామ—ఎంతమాట అన్నావు. మర్చిపోతామనుకొన్నావా యేమిటి.

సింహా—తమసంగతి అంతా యీరామన్న చెప్పినాడు. మీరు మా యింటికిరావడం గంగానది చొటినేలమీంది బాటిసట్లున్నది.

శ్యామ—నన్నేకాదు నవాబులంతటి వారినిగూడా నీసౌందర్యము ఆట్రాక్టుచేస్తుంది.

సింహా—ఏమిటో మీకు నాయందు పూరాదయ వుండడంచేత నేను చాలా అందకత్తెనని చెప్పుతున్నారు. మీ హైదరాబాదులో నాతాతలంటివా ళ్ళున్నారు.

శ్యామ—వెధవది మోటదేశం. యెడ్డిమనుష్యులు. నీ కాలిగోరుకైనా అక్కడివేశ్యలు చాలరు. (మెడకేసిచూచి) ఈవస్తువులు అన్నీ నిన్నిప్పుడుంచుకొన్న వెంకట్రామయ్యగారు చేయించినవేనా.

సింహా—చాలాభాగం వారు చేయించినవే. కొన్ని మాఅమ్మను వుంచుకొన్న సుబ్బయ్యగారు చేయించినారు.

శ్యామ—అన్నీ యిరవై వేల రూపాయలు వుంటాయి.

సింహా—వుంటాయండి.

శ్యామ—నువ్వు మాపూరువస్తె నా. నెత్తిమీద పెట్టుకోనా.

సింహా—ఎప్పుడన్నా రావాలండి. మీరు వెళ్ళేటప్పుడు మీఅడ్రెస్సు అది యిచ్చి వెళ్లండి.

రామ—బాబూ పంతులుగారూ! ఇంకనేను వెళ్లనా.

సింహా—ఇంకా భోంచెయ్యలేదా యేమిటి.

రామ—లేదమ్మాయి,

సింహా—పోనీ! ఇక్కడన్నా భోంచెయ్యలేకపోయావా! ఇంతిలో మాకు పోయేది యేమిటి.

రామ—పరవాలేదు. మీఅమ్మ వస్తుందేమో చెప్పి వెళ్ళుదామని వూరుకొన్నాను.

(లోపల రామన్నా, రామన్నా.)

రామ—వస్తున్నాను.

శ్యామ—ఎవరది.

సింహా—మాఅమ్మలెండి.

రామ—ఎందుకో పిలుస్తూవుంది వెళ్ళివస్తాను. (నిష్క్రమించి వెంటనే ప్రవేశించి) బాబూ. పంతులుగారూ! యిల్లా ఒక్కసారి దయ చేయండి.

శ్యామ—(రామన్నను సమీపించును.)

రామ—(రహస్యంగా) ఎంతడబ్బువున్నా మాభోగంవాళ్ళు వాళ్ళ జాతి లక్షణం వదలరు. ఇది తమకువరాత్రిము తెలియదాయేమి. ఇప్పుడే మిమ్మల్ని అడగడం నాకుచాలా సిగ్గుగావుంది. పోనీలెండి. ఎప్పుడయితే నేంయివ్వడానికి దీనితల్లి శాస్త్ర పిఱికిదిలెండి. వెనుక ఒక మొఖాసాదారువచ్చి మొదటరాత్రికి వేయిరూపాయలిస్తానని చెప్పి తుదకు 801 రూ. చేతిలో పెట్టినాడు. అప్పటినుంచీ దీనికి యెవరేమిచేస్తారో అని భయంపుట్టింది. అందుకనే డబ్బు యియ్యమని అడిగింది. ఆయన అల్లాటివారు కాదు సంగతి తెలియకుండా మాట్లాడుతావని నాల్గు చీవాట్లు వేసినాను గాని యెందుకు దానికినన్ను చిన్నబుచ్చాలి. తమ రియ్యదలచుకొన్నది యేమిటో యిచ్చేస్తే బాగుంటుంది.

శ్యామ—ఏమిస్తే బాగుంటుంది నీవుచెప్పు.

రామ—ప్రభువులు మీకు నేను చెప్పాలా. ఇదేమీకు కొత్తా ఇల్లాటిసానులను యెంతమందిని మీరు చూచారో కాని సాధారణంగా యీసింహాచలం యెవరిదగ్గిరకు వచ్చేమన్షి కాదు. మహాకష్టంమీద వప్పించాను. తరువాత తమచిత్తము. ఆసొమ్ము మీరేయిచ్చ్యండి. నేనే యియ్యనక్కరలేదు.

శ్యామ—సరే. ఇవిగో ఇవి వెయ్యిరూపాయల నోట్లు. రెండు కట్టలు రెండు అయిదువందలవి. ఇచ్చివేసి రా. ఎవరైతేనేం.

(ఇచ్చుచున్నాడు)

రామ—(పుచ్చుకొని తనలో) ఇందులో ఒకకట్ట నాజేబులో వేసుకొని తక్కినవి చంద్రవదనకిస్తే యెవ్వరెరుగుతారు. నాదారిని నేను చక్కాబోతాను. తరువాత ఈయన యెవరో నేను యెవరో. (నిష్క్రమించి వెంటనే ప్రవేశించి) అమ్మాయీ! సింహాచలమూ! అంతాముట్టింది. మీరు చాలాగొప్పవారు. ఎల్లా నను

చుకొంటానో నేనువెళ్ళి వస్తాను. (శ్యామసుందరరావును జూచి) బాబూ భోజనానికి పొద్దుబోయింది. నేను శెలవుతీసుకొంటాను. ఉదయం బసలో దర్శనంచేస్తాను. (నిష్క్రమించును)

సింహా—పంతులుగారూ! ఇప్పుడే మాఅమ్మతో ఒకమాటచెప్పి వస్తాను కూర్చోండి. (నిష్క్రమించును)

శ్యామ—(తనలో) నెమ్మదిగా దీనికి డోసువేయించి మెళ్ళోవన్నీ ఖవరంచెయ్యాలి. వెనక యేలూరులో కూడా ఒక భోగందానికి రెండువందల రూపాయలిచ్చి ఆరాత్రి వెళ్ళి అయిదువేలరూపాయలనగలు కైకర్యంచేసినాను. ఏముందీ తెల్లవారేటప్పటికి మళ్ళీవేషం మార్చేస్తాను. ఇప్పుడున్న బసకు వెళ్ళకుండా యేసాయిబువేషమో సన్యాసివేషమో వేసుకోవచ్చును. నాపత్తా యెవ్వరికీ చిక్కదు.

సింహా—(ప్రవేశించి) పంతులుగారూ! ఆలస్యమైంది క్షమించాలి.

శ్యామ—పరవాలేదు ఇంతమాత్రానికే. సరేకాని యిల్లాకూర్చో.

సింహా—(కూర్చుండును.)

శ్యామ—నీకళ్లు కొద్దిగా యెర్రగావున్నాయి యెందుచేత. అడిగినానని కోప్పడకు. కొద్దిగా యేమయినా—

సింహా—అదేమిటండోయి! కొద్దిగా యేయినా అంటున్నారు.

శ్యామ—మరేంలేదు. విస్కీగాని, బిస్కటుగాని యేమయినా అలవాటు కాస్తవుందేమో అని.

సింహా—(తనలో) నేనుతాగిందే విస్కీ ఒక్కడ్రాము. దిక్కుమాలిన వాసన ఆగదుకదా. ఈయన ఆనవాలుపట్టినాడు. పెద్దమనిషి దగ్గరకూడా బయలుపడ్డది.

శ్యామ—నీవు సందేహించకు. నాకూ అలవాటువుందిలే. ఏమయినా హాజరులో వుందా.

సింహా—లేకపోతే నౌఖరును పంపించి షాపునుంచి రెండునిమిషములకు తెప్పించుతాను.

శ్యామ—అక్కరలేదు నాదగ్గిర వున్నదిలే. నాకు అప్పుడప్పుడు పుచ్చుకోవడం అలవాటుంది. ఇల్లాటిసమయంలో పొరుగూళ్ళు వచ్చినప్పుడు నీళ్ళుపడక యేంజబ్బు చేస్తుందోఅని కాస్త పుచ్చుకొంటాను. నీదగ్గిర వైనుగ్లాసు యిల్లా పట్టుకురా.

సింహా—(వైనుగ్లాసు పట్టుకొనివచ్చి యిచ్చును.)

శ్యామ—(తనలో) నేనుకొద్దిగాపుచ్చుకొని తాగుతూవున్నటు అటుచేపు తిరిగి పారపోయ్యాలి. నేనుగూడా పూర్తిగావేస్తే నాకార్యము నకు భంగమాతుంది. దీనిని పూరాగా తాగించాలి. (ప్రకాశముగా) ఇది వెండిదిలావుందే! వైనుగ్లానుకూడా వెండిది చేయించావా! చాలాబాగుంది. (బ్రాందీ గ్లానులోపోసి) నువ్వు కూడా కాస్త పుచ్చుకోమరి. భారమంతా నేనే వేసుకోగలనా?

సింహా—నేనిప్పుడే కొద్దిగా పుచ్చుకొన్నాను. నాకంతచేటు అలవాటు లేదు. మీారు కానియ్యండి. ఎక్కువగా పుచ్చుకొంటే వెళ్ళిపోతుందేమొ.

శ్యామ—పరవాలేదు. ఇది వెళ్ళిపోయేది కాదు. నిషాచేసేది కాదు. పరవాలేదు పుచ్చుకో (అనియిచ్చును.)

సింహా—(తాగి) ఇదోమోస్తరు గులాబివాసన. ఇల్లాటిది మునుపెప్పుడూ నేనుచూడలేదు.

శ్యామ—ఇది బుడ్డి 15 రూపాయలు ఖరీదు. ఖరీదునుబట్టి వస్తువుయొక్క మంచిచెడ్డలు వుంటూంటాయి. నేనూ కాస్త పుచ్చుకొంటాను. (కొద్దిగా పుచ్చుకొనును)

సింహా—పంతులుగారూ! మీారు యిప్పుడు రామన్నకు మాఅమ్మకు యెన్నిరూపాయలు యిమ్మని యిచ్చినారు.

శ్యామ—ఏమి అల్లా అడుగుచున్నావు.

సింహా—ఏంలేదు వూరికేనే.

శ్యామ—నేను వెయ్యిరూపాయలు యిచ్చినాను. అంతా ఇయ్యలేదా యేమిటి.

సింహా—నిజమేనా. అంతసొమ్ము మీరు యిప్పుడు యిచ్చినారా!

శ్యామ—నేను అబద్ధంఆడుతానా. వాడేదో టోపీవేశాడుకాబోలు.

సింహా—ఏమయితే నేమిలెండి. సగం మాకు ముట్టింది.

శ్యామ—నేను మొదట నీకే యిద్దామనుకొంటే మీఅమ్మ యిప్పుడే యిమ్మంటే యిచ్చినాను. దానికి నేనేమిచెయ్యను. నావల్ల యేమీ లోపము లేదు.

సింహా—మీవల్ల యేమీ లోపములేదు. ఇప్పుడేమనుకొన్నా యేమి లాభమువుంది. రండి పొద్దెక్కింది పడుకుందాం.

శ్యామ—ఇంకొక్కడ్రాము వేసుకుందాం గ్లాసు ఇల్లాపట్టుకొని రా.

సింహా—అబ్బా! మీరు పుచ్చుకోండి. నేను పుచ్చుకోలేను.

శ్యామ—పర్వాలేదు ఇంద.

సింహా—(పుచ్చుకొనుచున్నది.)

శ్యామ—(పుచ్చుకొన్నట్లు నటించును)

సింహా—ఏమండీ ఇది నిషాచెయ్యదన్నారు. భూమిఅంతా తిరిగిపోతూ వుంది మహాజోరుగావుందే, నాకు ప్రపంచకమే కనపడడంలేదు.

శ్యామ—(తనలో) ఇదినెమ్మదిగా నిద్రకు వళ్లుతెలియకుండా పడ్డదంటే నా కార్యంనేను చేసుకొనిపోతాను. ఆహా! దీనివంటిమీద యేం నగలు, ఇవిచూస్తే నాకళ్ళు కుట్టుతూవున్నాయి, త్వరగా కత్తి రించి తీసుకొనిపొమ్మని కత్తిరలు తొందరపడుతున్నాయి. (ప్రకాశముగా) పద పడుకుందాము.

(నిష్క్రమింతురు.)

[శ్యామసుందరరావు ప్రవేశము]

శ్యామ—(తనలో) ఆహా! తానొకటితలుస్తె దైవమింకొకటి తలుస్తాడట, ఆసామ్యం నిజమైంది. ఈముండ ఓను బిగువుమీద మైమఱచి నిద్రపోతూవుందిగదా అనితలంచి నెమ్మదిగా వస్తువులు తస్కరించడానికి కత్తెరలు కత్తివగైరాలు లోపలిజేబులోనుంచి తీసేసమయంలో దీనితల్లికి తేలుకుట్టింది. దానితో అది గోల యెత్తేటప్పటికి దాసీదివచ్చి దీన్ని లేపటం మొదలుపెట్టేటప్పటికి నిద్రతెలిసి లేచింది. అక్కటా! ఏదో కొండంత ఆసపెట్టుకొని ముందు సంచిరూపాయలు వదిలినాను, ఇదివరకు యెక్కడకువెళ్ళినా నాపాచిక పాఱుతూనేవుంది కాని యీవాళ యిల్లాఅయినది. ఇంతమాత్రంచేత ధైర్యం వదిలివేయకూడదు. ఈవూళ్లో యింకా డబ్బువున్న సీతాచలం అని ఒకర్తె వుందట. దాని యింటికి సాహేబువేషముతో సరసానికివెళ్ళి యిక్కడపోగొట్టుకొన్న వెయ్యిరూపాయిలు కూడబెట్టుకోవాలి. ఈకాయభారం రామన్నచేత కాకుండా మరొకరిచేతపంపే ప్రయత్నంచెయ్యాలి. ఈవెయ్యిరూపాయలు వచ్చేదాకా నిద్రపట్టదు.

(నిష్క్రమించును)

రంగము:—[మందిరములో వెంకటాద్రిమయ్య సింహాచలము]

సింహా—ఏమండీ! పంతులుగారూ! ఇదిగోవస్తానని అల్లాగేవెళ్ళి రెండు నెలలు చేశారేమండి. మీరు ఒంటరిగా కలకత్తాకువెళ్లితే యేదో శాస్త చిన్నకురుపువేస్తే అక్కడ యెవ్వరూలేకుండా ఆపరేషను చేయిస్తె మాపని యెల్లావుంటుంది, మాకెంతభయంగా వుంటుంది. ఏదో కురుపువేసింది ఆపరేషను చేయించేనని వ్రా

యడమేగాని దానితప్పీలు యేమయినా వ్రాసినారా, అవును లెండి, నామీద ఆపేక్ష యెందుకువుంటుంది, మేము మీ క్షేమం కోరినవాళ్ళము గనుకనా.

వెంక—(తనలో) అన్నా వేశ్యలంటే సామాన్యులుకారు, వీళ్ళకుఎంత డబ్బు యిచ్చినా సంతృప్తియుండదు. నేను వూళ్ళోలేనప్పుడిది యెవరో హైదరాబాదునుంచివస్తే ఆయనను రప్పించినదట. ఫిడేలువాయించే శ్రీనివాసులుకి దీనికి యిలాకావుందట. నేనిది కర్ణాకర్ణికగా వినడమేగాని కళ్ళతో చూడలేదు కాబట్టి యిప్పుడు దీనిని ఘుందలించితే లాభంలేదు. అయినా ఒకతమాషాగా ఆసంగతి యెత్తుతాను.

సింహా—ఏమిటో ఆలోచించుచున్నారు.

వెంక—ఏమీలేదుగాని, అకలకత్తా చూచినమీదట యీవూరు మళ్ళీ చూస్తె నాకంతా అదియొకమోస్తరుగావుంది. పూరాగాడబ్బు వున్నవాడు కలకత్తాలో వుండాలి ఆవీధులేమిటి, ఆమేడలేమిటి మేడలోపలికి వెళ్లినామంటే మళ్ళీ యివతలకు రావడానికి దారి తెలియక కొట్టుకోంటాము.

సింహా—ఎక్కడికెళ్లినా మీరే ఒంటరిగా వెళ్ళుతారుగాని నన్నెక్కడకీ తీసుకొనివెళ్ళరు ఖర్చయిపోతుందని బెంగ.

వెంక—పాపము, ఖర్చయిపోతుందనిబెంగవుంటే 40 వేలుయిచ్చి మేడ యెల్లా కట్టించుతాను, 20వేల రూపాయలుయిచ్చి వస్తువులు యెల్లా తెప్పించిపెట్టుతాను. ఇవన్నీ యియ్యగాలేంది ఇక కలకత్తా తీసుకొనివెళ్లితే ఖర్చుఅవ్వుతుందీ. ఆలోచించకుండా ఏదో మాట అనేశెయ్యడమే.

సింహా—మాటవరసకన్నానుగాని మీకుయింతకోప మేమండీ. కోపము

మీాకు ముక్కు మీాద అడ్డబాస మోాస్తరుగా వేళ్లాడుతూ వుంటుంది.

వెంక—నాకు కోపము యెప్పుడూ లేదు.

సింహా—పోనియ్యండి. ఇప్పుడా అనవసరమైన సంగతియెందుకు. సన్నే దైనావ్వారు షోగ్గాతీసుకొనివెళ్ళండి. దగ్గిరేకదా. పోనీఒకసారి హైదరాబాద్ తీసుకొనివెళ్ళుతారా.

వెంక—(తనలో) ఈహైదరాబాదు వ్యాపారం యెత్తుకొని నిమ్మళంగా రంగులోకి దింపాలి. (ప్రకాశముగా) ఏంహైదరాబాదుమీాద మనస్సుపోయింది.

సింహా—ఏంలేదండీ. అక్కడవ్వారు చాలాబాగావుంటుందట. గొప్ప గొప్పమేడలున్నాయట. నవాబున్నాడు.

వెంక—అన్నీవున్నాయిగాని మడ్డిదేశం. నాగరికతయున్నమాటపూజ్యం.

సింహా—ఇక్కడవాళ్ళము అల్లాఅనుకుంటాముగాని వాళ్ళుఖర్చుపెట్టినంత భారీగా మనవేవువాళ్ళు ఖర్చేపెట్టలేరు.

వెంక—అవును. అక్కడవాళ్ళు అంటే గొప్పగొప్పమిరాసీదారులు, యీానాందారులు, జాగీరుదారులు మొదలయినవాళ్ళు యీావూళ్ళువచ్చి సానిదానింటికి సరసానికి వెళ్ళినారంటే రూ 500 లకన్న తక్కువయియ్యరట.

సింహా—(తనలో) ఇదేమిటిచెప్పా ఈసంగతి యెత్తుచున్నాడు. నారహస్యం యేమీా తెలియులేదుకదా. తెలిస్తే నానోట్లోమన్నే. (ప్రకాశముగా) అదంతావుట్టిమాట ఒక్కరాత్రికి 500 రూపాయలు యెవ్వరుయిస్తారు. కాస్తపుంటే గంపంతచెయ్యడం మనవాళ్ళకు సహజమే.

వెంక—నాకూ బాగా తెలియదుకాని, యీావూళ్ళోనే ఒకబోగందానికి

యెవడో జాగీరుదారు 500 రూపాయలు యిచ్చినాడట. నిజమో అబద్ధమో.

సింహా—(తనలో) ఈయన నావిషయమై సంపూర్తిగా తెలిసివుంటే యిలాతమాషాగా అడుగుతున్నట్లు తోస్తూవుంది. కానీ భగవంతుడున్నాడు. అంతగా తెలిస్తే యేంచేస్తాడేమిటి. (ప్రకాశముగా) ఇల్లాటిపరీక్షలన్నీ నాకేం తెలుస్తాయి. అస్తమానం అదే వృత్తిమీద మీరువుంటారుగనుక మీకు తెలుస్తాయి.

వెంక—(తనలో) నిజంగా జాగీరుదారు దీనియింటికి వచ్చియుంటాడా. ఇదినప్పుకొందా. నేను యింతధనంయిస్తూ, యిన్నినగలుచేయించిపెట్టూ, యింతమేడ కట్టించియిచ్చినానే, అల్లాటప్పుడు నన్ను స్వామిద్రోహంచేస్తుందా. దీనితల్లి చాలాపెద్దమనిషి ఒకవేళ కుఱ్ఱతనపుచేష్టలచేత యిదిచెయ్యబోయినా అది ఆటంకంపెట్టుంది. కాబట్టి యీవ్యవహారం నేనునమ్మను. మాస్నేహంచూడలేక యిల్లాటితప్పు పెట్టామని యెవ్వరోవేసిన పుకారుగాని మరోటికాదు. ఏభోగంముండో ఆనీలాచలమో యెవ్వరో వాడు పుట్టించి వుంటారు. అంతేకాని ఇదియేమిటి అయిదువందలుకాదు ఆరువందలుయిచ్చినా మరొకరిని చేరనిస్తుందా. నేనునమ్మను. నమ్మను.

(వాకిట్లో:—ఏమండోయి వెంకటాద్రియ్యపంతులుగారు. వెంకటాద్రియ్యపంతులుగారు.)

వెంక—ఎవరువారు.

(వాకిట్లో—నేనుగణపతిలాల్ని)

వెంక—కుఱ్ఱాడా తలుపుతీయరా.

(గణపతిలాలు ప్రవేశము.

సింహా—(లోపలికిపోవును)

గణ—(వెంకటాద్రియ్యనుచూచి) ఏమండీ! ఎప్పుడువచ్చినా మీదర్శనంకాదు. మాకు యెన్నిసార్లురావాల మీదగ్గిరకు. రెండుమూడుసార్లు వస్తే ఇదిగో అదిగో అన్నారు. ఇంతవరకు దస్తావేజు మీద వసూలుకొంచమైనా పడలేదు. ఏసంవత్సరంవడ్డీ ఆసంవత్సరంయిస్తానన్నారు, అదిలేదు. దస్తావేజుకైదు దాటవస్తూంది. మీరు వారంరోజులలో ఫయిసలు చేయకపోతే కోర్టుకువెళ్ళవలసివస్తుంది. తరువాత మీచిత్తం.

వెంక—సేట్ గారూ. ఏదోవూళ్ళో లేకపోవడంచేతనున్నూ, కొన్నికొన్ని తొందరపనులు వుండడంచేతనున్నూ ఆలస్యమైంది. లేకపోతే యీపాటికి యిచ్చివెయ్యవలసిన బాకీయేనండీ. ఇంక తొందరపడకండి. ఒక్కవారం రోజులాగండి. ఫయిసలుచేశేస్తాను. ఇప్పటికేమాత్రిం అయిందేమిటి వడ్డీకో.

గణ—53 వేలు.

వెంక—(తనలో) అబ్బా. చాలాఅయింది. ఇదితీర్మానం అయ్యేవిధం యేలాగో అన్నిపొలములుకూడా తాకట్టులోవున్నాయి. అప్పులునెత్తి నెక్కితంతున్నాయి. మార్గంయేమీ కనపడదు. అప్పుకిఆస్తికి సరిపడేటట్టున్నాలేదు. కాని భగవంతుడున్నాడు.

(వాకిట్లో—ఏమండోయి—వెంకటాద్రియ్యగారూ
నేను కోర్టుజవాన్ను)

వెంక—ఏమిటోయి అదియిల్లా తీసుకొనిరా.

కోర్టు-జ—ప్రతివాదిసమను.

వెంక—ఎవరిది అది.

కోర్టు-జ—వంకాయలపాటి వీరయ్యగారు తెచ్చినవ్యాజ్యం.

వెంక—మొత్తం యెంతయేమిటి.

కోర్టు-జ—ఎంతండీ. 17000 వేల పైచిల్లర.

వెంక—సరేలే. ప్రస్తుతం వ్యాజ్యేలేని తిప్పెయ్యి. నీకు తెలియునిదేము న్నది. వాయిదా గడువుచాలదా. మళ్ళీవాయిదావేస్తారు. ఈ లోవుగా ప్లీడరును కనుక్కొంటాను.

కోర్టు-జ—తమసెలవైతే అల్లాగేచేస్తాను. తమకోసంచాలా కష్టపడ్డాను

వెంక—సరే. ఈరూపాయివుచ్చుకో. (రూపాయియిచ్చును.)

కోర్టు-జ—బొత్తిగా చిన్నచూపుచూచినారు.

వెంక—పరవాలేదు. నువ్వెక్కడికి వెళ్ళుతావు. నేనెక్కడికివెళ్ళుతాను.

కోర్టు-జ—తమదయవుంటేచాలు. (నిష్క్రి)

వెంక—నెమ్మదిగా అన్నీకోర్టులో దాఖలుఅవుతున్నాయి. మనపని తీ సికట్టులోకి వస్తూవుంది.

(వాకట్లో—ఏమండోయి—వెంకటాద్రయ్యగారూ)

వెంక—ఎవరోయిబాబూ.

(వాకట్లో, నేనుసబుకోర్టు ప్రోసెస్సుసర్వర్ని.)

సబు-ప్రో—(ప్రవేశించి) ఏమండీ పంతులుగారూ మీకోసం పదిరోజు లనుంచి తెగతిరుగుతున్నాను. మీకు అరెస్టువారంటువుంది. తమరు కోర్టుకురావాలి.

వెంక—దిక్కుమాలిన అవస్థ యేమిటిది. మార్వాడీరామనాధు పెట్టిం చాడాయేమిటి?

సబు-ప్రో—అవునండి.

వెంక—సరేలే. దీనివిషయమై నేను అతనితో వేరేమాట్లాడుతాను. క లకత్తావెళ్ళినారని వ్రాసెయ్యి. ఇదిగో యిరవైదురూపాయలు పుచ్చుకో.

సబు-ప్రో—చిత్తము. (పుచ్చుకొనివెళ్ళును)

(సింహాచలం ప్రవేశించును)

సింహా—ఏమిటండీ. పంతులుగారు. చాలామంది వచ్చివెళ్ళినారు. వీరంతాయెవరు.

వెంక—ఏముంది బాకీలవాడావడి. మరేంలేదు.

సింహా—మీారు ముందువెనుక చూడకుండా తెగఖర్చుపెట్టేశాస్తారు. ప్రతిచోట అప్పలుతెస్తారు. చూడండి యిప్పుడు వాళ్ళువచ్చి గొంతుక్కూయుమీాదు కూచున్నారు. ఎంతకష్టమో.

వెంక—కూర్చుంటే యేమిచేస్తారులే. బాకీలు యియ్యలేకపోతే ఇన్ సాల్వెన్సీ ఒకటివుందికదా. ఇప్పుడు చాలాడబ్బువున్న షావుకార్లే వూరునిండా అప్పలుచేసి ఆస్తిఅంతా పెళ్ళాముపేరబెట్టేసి కోర్టుకువెళ్ళి దివాలాపిటీషను దాఖలుచేస్తున్నారు. కాబట్టి మనబాకీలవిషయమై నీవు యేమీాభయము అందవలసినపని లేదు.

సింహా—దివాలాపిటీషను దాఖలుచేస్తే పరువువుంటుందా. పరపతిపుట్టుతుందా. ఇది ఇల్లావుండగా అవతలవాడు ఖైదులోపెట్టిస్తే మర్యాదపోదా?

వెంక—సివిలుఖైదుకున్నూ, క్రిమినల్ఖైదుకున్నూ చాలాభేదంవుంది. సివిలుఖైదీకి అయ్యేఖర్చులన్నీ అవతలవాడే ముందుగా దాఖలుచెయ్యాలి. సంకెళ్ళుగింకెళ్ళు యేమీా వేయరు. ఏకోఒకనెల చూస్తారు. అల్లాఖైదులోపెట్టితే సిగ్గుచేత యిస్తాడేమో అనిచేస్తారు. మొండివాడయితే వదిలివేసి వకనమస్కారము చేస్తారు.

సింహా—మీాకదువులో మాచెడ్డవూహాలున్నాయండీ. రండి. చాలా ప్రొద్దెక్కుతుంది. మీారింకా భోజనానికి వెళ్ళిరావాలి.

వెంక—ఈవాళనేను హోటలుకువెళ్ళలేను. ఇక్కడికే భోజనం పంపమన్నాను. ఇంకాస్సేపటికి బ్రాహ్మణకుఱ్ఱవాడే యిక్కడకు పట్టుకొని వస్తాడు.

సింహా—మీరు వెళ్ళేదియేమిటి. రోజూవచ్చేటట్టు అల్లాయేర్పాటు చెయ్యండి. తెచ్చినందుకు ఒకరూపాయియెక్కువయియ్యవచ్చును.

వెంక—అల్లాగేచూడాలి. లేకపోతే యీమూలనుంచి ఆమూలకు వెళ్ళడం చాలాకష్టంగావుంది. కాని చూతాం. ఈవాళగడిచిపోని య్యి. రా. త్వరగా భోంచేసి ప్లీడరుగారియింటికికూడా వెళ్ళాలి.

(నిష్క్రమింతురు.)

[రంగము—సింహాచలము—చంద్రవదన.]

చంద్ర—ఇదియేమిటేఅమ్మాయీ. చూస్తూచూస్తూవుండగానే యిల్లాఅయింది. మన వెంకట్రామయ్యగారు మంచంయెక్కినారు. గుండెలన్నీ యెండిపోయినాయి. డాక్టర్లకు యెంతమందిచూచినా కార్యంలేదని చెప్పతున్నారు.

సింహా—భగవంతుడుచేసేదానికి మనము కర్తలమా, చాలారోజులనుంచి నన్ను కనిపెట్టివున్నాడుగనుక యీసమయంలో మన కొంతడబ్బుకు లోభించకుండా వైద్యంచేయించాలి. లేకుంటే మనమూరుకొన్నామంటే యెటుబోయియెటువచ్చినా అపవాద మనకు వస్తుంది.

చంద్ర—నువ్వన్నమాట నిజమే. నిన్నవచ్చిన డాక్టరుగారు గుండెలన్నీ తణిఖీచేసి అతిత్రాగుడుచేత ఖలేజాఅంతా తినేసింది. మందులవల్ల మాత్రులవల్ల లాభంలేదుఅన్నారు.

సింహా—అంతేకాకుండా, నేను పైగాతిరగేవిషయం ఆయనకు బాగా తోచింది. రెండుమూడుసారులు ఆయనగదిలోనికి వచ్చేటప్పటికి శ్రీనివాసులు నేనూ తలుపువేసుకొని కూర్చోటం ఆయన బాగాచూసినాడు. దీనిచేతకూడా ఆ మనకు యీజబ్బుకుతోడు బెంగ అధికమైపోయింది. ఆయన సాధారణంగా బ్రతుకు

తాడనిశోచదు. అయినప్పటికి మనశక్తివంచనలేకుండా వైద్యంచేయిస్తే మనలోపం కనిపించదు.

చంద్రి—ఇక్కడ ఆయనకు పత్యపానాలు పరాయిబ్రాహ్మడిని పెట్టి చేయించాలి. పోనీ నెమ్మదిగా యింటికి వెళ్ళితే అన్నలువారూ వున్నారు. వాళ్ళు కావలసినట్టు వుపచారంచేస్తారని చెప్పదామనుకొంటే ఆయనకు మన స్మృతిలేకుండావుంది. ఇదంతా మన నెత్తిమీద అపవాద పడడానికివచ్చింది.

సింహా—ఏమయినా మనంయీపూట ఆయన అన్నగారికి టెల్లిగ్రాము యిస్తే బాగావుంటుంది. వారువచ్చి యేమయినా ఆలోచించుకొంటారు. మనము వూరుకొంటే ప్రయోజనం లేదు. రా. త్వరగా వెళ్ళి టెల్లిగ్రాము వ్రాయించి ఆఫీసుకు పంపుదాం.

(నిష్క్రమింతురు.)

రంగము:—సింహాచలము మందిరములో వెంకట్రామయ్య జగన్నాథము వైద్యుడు మొదలయినవారుందురు.

జగ—తమ్ముడూ ఇల్లా ఒకసారిచూడు తండ్రీ! నీకెంతగతివచ్చిందోయి. కావలసినంత ఆస్తివున్నవాడవు. హాయిగా యింటికాడ కూర్చునితిని సుఖంపొందకుండా కానివూళ్ళువచ్చి యిల్లా అయిపోయినావా నిన్నుచూస్తే నాకళ్ళంబడినీళ్ళు ప్రవాహమోస్తరుగా పాఱుతూవున్నవి. నీవుబ్రతికివుంటేనే మాకు యేమయినావుందిగాని నువ్వులేకపోతే మాబ్రతుకేమిటి. పండంటి శరీరం వెల్లాఅయిపోయిందిరా. ఆభగవంతుడి కంటికి బాధపెట్టడానికి నువ్వేకనపడ్డావాతండ్రీ!

వెంక—అన్నయ్యా. నీవూరికే విచారించడంవల్ల ప్రయోజనం లేదు. ఇదిఅంతా స్వయంకృతాపరాధము. మహాఆస్తిపరుడనని గర్వించి

యీచంద్రవదనకూతురు సౌందర్యం అనేటటువంటి మోహసాగరంలో పడిపోయి త్రాగుడుకు అలవాటుపడి సమస్తమయిన ఆస్తినిపాడుచేసి తుదకు జాడ్యగ్రస్తుడనైతిని. ఎంతధనముయిచ్చినను వేశ్యలుఒకనిని నమ్మివుండరని నాకు బాగాతెలిసింది. నేనుపాడవడానికి సింహాచలమే కారణము. ఇప్పుడేమన్నను లాభములేదు. అదినామీద అనురాగంచూపిందల్లా డబ్బులాగడం కోసం అనినేను తరువాత తరువాత అనుకొన్నాను. నేనెంతడబ్బు యిస్తూవున్నా తృప్తిబొందక యితరులంగూడుట కన్నులార చూచినాను. విశ్వాసంకలదని నేనెంతయోడబ్బు దీనికిచ్చినాను. ఇంతయేల. నాయాస్తి పాడవడానికి యిదేకారణం. వళ్ళుపైతెలియకుండా తిరిగిన నావంటినిర్భాగ్యు డిల్లాటి స్థితిపొందవలసిన వాళ్ళే, అనేకులు వేశ్యలవలన పాడైనారను సంగతి తెలిసివుండికూడా యిల్లా అయిపోయినాను. మహాసముద్రముయొక్క లోతయినా తెలుస్తుందిగాని వేశ్యామోహసాగరానికి మాత్రము లోతుతెలియదు. ఇది మహాఅగాధము. వేశ్యలను వుంచుకొన్నవాళ్ళు యెవ్వరూ బాగుపడలేదు. అంతా దుర్మరణాలేచెందినారు. ఈవేశ్యలకె కరుణయున్నదినాస్తి. కటాక్షము భూగోళము. నిశ్చలమైనమనస్సు హుళక్కి. నిశ్చలమైనచిత్తం సున్న. వావివరుసలు పూజ్యం. అనురాగంచుక్కెదురు. కంచుకాగడావేసిచూచినాగానికడుపులోయెక్కడా ప్రేమవుండదు. వీరితో మైత్రి ధననాశనంబగుటయేగాక ప్రాణనాశనంబుగూడనగును. అగ్నిహోత్రునిసాక్షిగా పెండ్లాడినభార్యనువదలి ఈవేశ్యలను జేరినవారిబ్రతుకులిట్టవే. ఈవేశ్యలుండుటచేతనే పెక్కండ్రుపురుషులు పాడయిపోవుచున్నారు. సంఘసంస్కరణ పరాయణులు వేశ్యలవిజృంభణమునాపి వీళ్ళనుగూడ సంసారులనుజేసి, తక్కి-

నకులములతోపాటు వివాహములుచేసినచో బాగుండును.

జగ—తమ్ముడా ఈబుద్ధి మొదటనేవుంటే యిన్నియవస్థలువస్తాయా.

వెంక—అన్నయ్యా ఏదేహికెల్లాఅవాలో అల్లాగవకతప్పదు. అంతా భగవద్వశం. ఇప్పడిక చింతింపబనిలేదు నేనుబ్రతుకుట అసత్యము. కాబట్టి నామాటవిని అన్నయ్యా, నాయందు దయవుంచి నేనుచెప్పినట్లుచెయ్యి. నాకువు:డుకొన్నఆస్తి ఖరీదుకట్టినయెంచుమించుగా లక్షరూపాయలవును. అందులో 63 వేలు అప్పలకుపోను. ఇక 37 వేలలోను 7 వేలరూపాయలు వేశ్యపిల్లలకు వివాహాలనిమిత్తంయిచ్చి 25 వేలు నాభార్యకిచ్చి కుమారుడిని దత్తతచేసుకొననిమ్ము. తక్కిన అయిదువేలును నావిషయమై ఖర్చుచెయ్యి. నాభార్య సాధ్వీగనుకనే నేనిట్టి యకార్యములుచేయుచున్నను సైరించి యూరకొన్నదిగాని మరొకరైనచో యీపాటికే నుయ్యోగొయ్యో చూచుకొనియేయుండును. నీవు నాయందు దయవుంచి దానితో "ఇంత ధనవంతుడినైయుండి నీమొఖంచూడక వేశ్యమాయలోబడి బ్రతికియుండియు నిన్ననాధగాసల్పినపాపుడను. నీవునావిషయమై విచారింపక యన్నగారుచెప్పినచొప్పననుండి తనువువెళ్ళదీసుకొనుము. అతడునీకు ఇరువదివేలొసంగగలడు. అది జాగ్రత్తగా వడ్డీకివేసికొంటే కావలసినంతఅగును. నీవొకపిల్లవాడిని నాఅన్నగారుచెప్పినవానిని పెంచుకొని నే నె:తదుర్మార్గప్రవృత్తి బూనిచరించినను నాపేరు నిలబెట్టుము." అనిచెప్పితినని చెప్పుము. అన్నయ్యా నీకు సమస్తము తెలిసేవుంది. నేను చెప్పవలసినవాడిని గాను. దానిసంరక్షించేభారమంతానీది. ఈఆస్తులవిషయమై క్రమమైన ష్టాంపుమీద వీలువ్రాస్తాను.

జగ—తమ్ముడా నీవధైర్యంపడకు.

వెంక—అన్నా ఇంకావైద్యమేమిటి. కాలదండమువుచ్చుకొని యము డు నన్ను తీసుకొనివెళ్ళడానికి సమయంకోసం కనిపెట్టుకొనివున్నా డు. గుండెల్లో మాడడగావుంది. నాలుకఆర్చుకొనిపోతూవుంది.

జగ—నేనువెళ్ళి జిల్లాసర్జనుగారినైనా తీసుకొనివస్తాను. మరేం భయ పడకు.

(అందరు నిష్క్రమింతురు.)

రంగము:—[మోహిని—అలివేణి—మందిరములో ప్రవేశము.]

మోహిని—అలివేణీ! రోజూ మనయింటికి సంగీతంచెప్పకోడానికివచ్చి ఆకోమట్లఅమ్మాయి రాలేదేమి. రోజూ యీపాటికల్లా వచ్చేదే.

అలి—వస్తుంది పిల్లకాదా పపిల్లలన్నా ఆడుకోడానికివస్తే ఆటరంధిని పడ్డదేమో.

మోహి—నేనోరహస్యం చెప్తాను. నీవు కాస్తన్నా బయలుపెట్ట కుండావుండాలి. బయలుపడ్డదంటే మనప్రాణాలుదక్కవు ఈ కార్యం మనంచేస్తి మా మనకు చాలాడబ్బువస్తుంది. ఎంతమం దిదగ్గరకువెళ్ళి ఎన్నిరూపాయలుతెచ్చుకుంటే పదివేలురూపాయ లవుతాయి.

అలి—డబ్బులాభించేపనిఅయితేయెల్లాటిపనియైనా చేదాము.

మోహి—నేననుకొన్నపని సామాన్యపుదిగాదు. మహాసాహసంవుండా లి. ఈరహస్యం మనయిద్దరిలోనేవుండాలిగాని మూడోకంటికి తెలియకూడదు.

అలి—ఎందుకుతెలుస్తుంది లే. జాగ్రత్తగానేచేయువచ్చును. అదియేమి టో చెప్పు.

మోహి—నీవు యెవ్వరితోనూ వెల్లడిచేయనని యిల్లాటిపని నీతోకలి సిచేదామని చెప్పతున్నాను. గనుక నీవుకూడా మహాజాగ్రత్త

గావుండాలి. ఏమిటనగా, మనయింటికివచ్చే కోమట్లఅమ్మాయిని చూచినావా.

అలి—చూడకేం. రోజూచూస్తూ నేవున్నాను.

మోహి—అదికాదే. వంటిమీద యెన్నినగలున్నాయో.

అలి—వడ్డాణం, వుదుచ్చేరీనాను, బంగారిపుతాడు, కడ్డీపు కాసులపేరు, గజ్జలపట్టెడ, మురుగులు, మురిడీగొలుసులు, కంటె, తోడాలు, వంకీలు యింకాయేమిటో చాలావున్నాయి. అన్నీ రెండువేలరూపాయల ఖరీదుగల వస్తువులున్నవి. అయితేనేం.

మోహి—అవిమనవి యెల్లాగయినా సంగ్రహించాలి.

అలి—ఇదా నీవు డబ్బులాభంఅని చెప్పినావు. ఆఅమ్మాయివంటిమీద నగలు మనకెల్లావస్తాయి. అందనిపళ్ళకు చేతులుజాపితే ఏంలాభంవుంది.

మోహి—ప్రయత్నంచేస్తే రాకేంచేస్తాయి.

అలి—ఎల్లాగ ప్రయత్నంచెయ్యడం. నోరెరుగనిపిల్లగనుకనా. మెళ్ళోవి తెంపుకొని సాగసంపడానికి.

మోహి—అల్లాటిఅభిప్రాయంకాదు. (ఇటుఅటుచూచి) ఎవ్వరూలేరుగదా. విన్నారంటే కొంపమునుగుతుంది. గుప్పచప్పగాకుండా పిల్లను చంపడమే.

అలి—అయ్యబాబో నువ్వు ఆమాటఅనేటప్పటికే నాకాళ్ళల్లోనుంచి వణుకుపుట్టుకొని వస్తూవుంది. దిక్కుమాలినడబ్బు లేకపోతేపోయిందిగాని యిల్లాటిపని చేసినామంటే ప్రాణాలువుంటాయా. ఇల్లాటివిదాగుతాయా. అమ్మయ్యో. మోహినీ నీకు యీలాటిబుద్ధి పుట్టిందేమే. ఇల్లాటివూహలు యెప్పుడూ మనస్సులో పెట్టుకోకు. కొంపలుమునుగుతాయి.

మోహి—నీవెక్కడో వెఱ్ఱిమొగంలావున్నావు. మనయింట్లోగదిలో గుప్పుచప్పుగాకుండా చేసేయీపని యెల్లాబయులుపడుతుంది. నీవావిషయమై సందేహించవద్దు. కావలసినంతడబ్బు గుభాలుమని చేతిలోపడుతుంది. యెన్నాళ్ళుసంపాయిస్తే యింతడబ్బు వస్తుంది. నీవేమీ భయమున్నూ అనుమానమున్నూ పడవద్దు. దీనివిషయమై నేను తగినప్రయత్నంచేస్తాను.

అలి—ఏమోగాని యిల్లాటిపనిచెయ్యడానికి నామనస్సు ఒప్పుకోడంలేదు. యిదిచాలా పాపమని భయమేస్తూవుంది.

మోహి—పాపమనా నీకుభయమేస్తూవుంటా. పిచ్చిదానా మనంచేసేపనులన్నీ పాపంగాదా. లంకుతనంచెయ్యడం పుణ్యమేనాయేమిటి. ఇల్లా ఆలోచిస్తే జగంలో మనం యేపనిచేయలేము. రెండోకంటివాడికి తెలియకుండా యీపని మనముచేస్తాము.

అలి—నేనేంచెప్పగలను. డబ్బులేకపోతే ముష్టెత్తుకోవచ్చునుగాని యిల్లాటి దారుణవుపనులుచేస్తే చాలా పాపమేకాకుండా నలుగురులో తలయెత్తి బ్రతుకలేము కాబట్టి నీవు నామాటవిని యీపూనికమానివేయి లేదా తరువాత నీయిష్టము.

మోహి—ఈవిషయంలో నీవు నామాటకెదురుచెప్పకు నీకేమీ భయంలేదు నీప్రాణానికి నాప్రాణం అడ్డువేస్తాను.

అలి—ఇకనీయిష్టము నీకునేను యెదురుచెప్పలేనుకాని యీదారుణహత్య మనయిద్దరివల్ల అవుతుందాఅని సందేహంగావుంది మనము ఆడవాళ్ళము.

మోహి—నీకాసందేహం అక్కరలేదు నేను మనమద్దెలసోమన్నతో మాట్లాడినాను అతనికిందులో వాటాయిస్తానన్నాను. వాడు వప్పుకొన్నాడు.

అలి—కాని బహుజాగ్రత్తగాచేయాలి.

మోహి—అదుగో ఆకోమట్ల అమ్మాయి లక్ష్మమ్మ వస్తుంది. ఈవ్రేళ యేమీయెత్తకు. ఈపిల్ల భోంచేసి వచ్చినట్లున్నది. పరవాలేదు. కూర్చోపెట్టి నెమ్మదిగా సంగీతం చెప్పతూవుండు. సోమన్నను పిలుచుకొనివస్తాను. చేయుదలంచుకొన్న కార్యం యిప్పుడే చేసెయ్యవచ్చును. (నిష్క్రమించును.)

అలి—(తనలో) నాహృదయంలో యిల్లాటి తుచ్ఛపుకోరిక లేకపోయి నా యీపిల్ల వంటిమీద వస్తువులు చూచేటప్పటికి నాకూ తెగులుపుట్టింది.

[లక్ష్మమ్మ ప్రవేశము.]

అలి—అమ్మాయీ వచ్చావూ! దా అమ్మా.

లక్ష్మ—మోహిని యేది.

అలి—వస్తుంది కూచో. పాఠం వర్లించావా!

లక్ష్మ—ఓమోస్తరుగా వచ్చింది. రాత్రి పాడుకుందామనుకొంటే మా యింటికి యెవరో బంధువులువచ్చినారు. వారు భోజనాలుచేసి వెళ్ళే హడావిడిలో పడిపోయినాను. కాస్త తెల్లవారజామున లేచి చదివినాను.

అలి—ఏది నువ్వు చదివింది పాడు.

లక్ష్మ—పుస్తకం మఱిచిపోయినాను యింటివద్ద పెట్టి.

అలి—పోనీలే. ఆగీతము మోహినికి వచ్చును. అది వస్తుంది వుండు.

[మోహిని ప్రవేశము.]

అలి—అదుగో మీామోహిని వచ్చింది. ఇంక నీ యిష్టము. దాని యిష్టము.

మోహి—ఇదేమిటి లక్ష్మమ్మా! చావిట్లో కూర్చున్నావు. గదిలోకి పదా.

లక్ష్మ—ఎక్కడయితేనేం కూర్చొనడానికి.

మోహి—నీవు మాటలు మహానేర్చావు పదవో. (గదిలోనికి తీసుకొని వెళ్ళును.)

లక్ష్మ—నువ్వెక్కడికి వెళ్ళినావు.

మోహి—కొద్దిగాపనిమీదవెళ్ళినాను. నువ్వెంతసేపయిం దేమిటివచ్చి.

లక్ష్మ—ఇప్పుడే వచ్చినాను.

మోహి—ఏం ఈవాళ చాలా ఆలస్యంచేశావు.

లక్ష్మ—తలకు నీళ్ళుపోసుకొని భోంచెయ్యడం అలస్యమైంది.

మోహి—అందుకనే తాంబూలం జాడించావు.

లక్ష్మ—ఏమిటో భోంచెయ్యగానే అలవాటు.

మోహి—పొద్దున్నే అప్పిడే వంట అవడం భోంచెయ్యడం కూడా అయింది యేమి వేసుకొనితిన్నావు.

లక్ష్మ—ఏముంది. కందిపచ్చడి, వంకాయకూర, వుల్లిపాయపులుసు.

మోహి—మీకోమట్లకు ఉల్లిపాయఅంటే బహిఃప్రాణంగదా.

లక్ష్మ—మీరు తినరా యేమిటి?

[సోమన్న ప్రవేశము.]

సోమన్న—ఏం మోహినీ.

మోహి—అంతా సిద్ధంగానేవుంది.

లక్ష్మ—సిద్ధంగా వున్న దేమిటి.

మోహి—నేరేసంగతిలే. (సోమన్ననుచూచి కన్ను గీటుచున్నది.)

సోమ—(గదిలోకివచ్చి) కోమట్ల అమ్మాయా ఏవిటి! సంగీతం నేర్చుకోవడానికి వస్తూవుంటుందా యేమిటి. ఈ అమ్మాయికి పెళ్ళి అయిందా?

మోహి—అయింది.

లక్ష్మ—నేను వెళ్ళిపోతాను తరువాత వస్తాను.

మోహి—సిగ్గుపడకు మద్దిలవాయించే అతడలే.

సోమ—అమ్మాయి వంటిమీద చాలానగ లున్నాయే. (లక్ష్మమ్మను చూచి) అమ్మాయీ! యిన్ని నగలు నీవు మోయలేవు. నాకు యిచ్చివేద్దూ నీపేరుచెప్పుకొని హాయిగా వేసుకొంటాను.

అలి—ఆపిల్లను అల్లామాట్లాడించకు సిగ్గుపడుతుంది.

సోమ—అయ్యబాబో. ఇల్లాసిగ్గుపడేపిల్ల రేపుమొగుడుతో కాపురము యేలాచేస్తుంది.

లక్ష్మ—ఇదేమిటి మోహినీ. ఈలాటిమాటలంటాడు యితడు. నేను వెళ్ళిపోతాను.

మోహి—వెళ్ళవచ్చును లేవమ్మా వెళ్ళియింటికాడ పంపెయ్యాలి. (తలుపుదగ్గిరసావేయును)

అలి—సోమన్నా. వీధితలుపు వేశేవుందా.

సోమ—వెయ్యకుండా వుంటానా.

(సోమన్నకూడా గదిలోప్రవేశించును)

లక్ష్మ—ఇదేమిటి. తలుపుదగ్గిరవేశావు. ఇతనుకూడా లోపలికివచ్చినాడు యెందుకు.

మోహి—నీకోసమే.

లక్ష్మ—ఇల్లాటిమాటలన్నావంటే నాకు కోపంవస్తుంది. నేను వెళ్ళిపోతాను.

మోహి—మావలలో చేపజిక్కినట్లు చిక్కినావు. ఎక్కడికి వెళ్ళగలవు.

లక్ష్మ—నన్ను వెళ్ళనియ్యవా యేమిటి.

మోహి—వెళ్ళనీయడానికి గదిలోనికి తీసుకొని రాలేదు.

సోమ—(కత్తిచూపి) ఆనగలుతీసి అక్కడపెట్టమను త్వరగా.

మోహి—లక్ష్మమ్మా. ఆవస్తూలుఅన్నీతీసి అక్కడపెట్టు.

లక్ష్మ—(తనలో) వీళ్ళునావస్తువులు తీసుకోవడంకోసం కాబోలు నెమ్మదిగా యీగదిలోని తీసుకొనివచ్చినారు. వస్తూలు యియ్యకపో

తే చంపుతారేమోకదా. నాకెందుచేతనో వళ్ళంతా బిగిసుకుంటూవుంది. (ప్రకాశముగా) నావస్తువులు మీకెందుకు ?

సోమ—మాకుకావాలి. తక్షణంతీశెయ్యి. ఇంకనిన్ను వదలము. వస్తువులుతీసుకొని నిన్నుసఫా చేయడానికే తీసుకొనివచ్చినాము.

లక్ష్మి—(తనలో) అన్నా వీళ్ళునన్ను చంపేసినగలు వల్చుకోవడంకోసం యిల్లాచేస్తున్నారు. (ప్రకాశముగా) నేనుమాయింటికి వెళ్ళుతాను నన్ను వెళ్ళనీయండి.

సోమ—మోహినీ. చూస్తావుయేమిటి. ఆలస్యంచేసినకొలదీ మనకుకష్టము. మెళ్ళోవున్నవన్నీ నెమ్మదిగా కత్తిరించండి. తరువాత గొంతుకాయమీద ఒకయేటువేస్తాను.

మోహి—(లక్ష్మమ్మమెడలో చేయిపెట్టి బలవంతంగా వస్తువులుతీసుకొనును)

లక్ష్మి—నావస్తువులు మీకుయిస్తాను. నన్ను ప్రాణాలతో వదిలివెయ్యండి. మీకుదణంపెట్తాను.

సోమ—నిన్నువదిలివేస్తే మాకొంపతీయవు.

మోహి—గట్టిగామాట్లాడకు.

సోమ—ఇంకాఆలోచనయెందుకు (కత్తియెత్తును)

లక్ష్మి—అయ్యో. నన్నుచంపకండి. రక్షించండి. మీకాళ్లు పట్టుకొంటాను.

సోమ—కేకలువెయ్యకు. (పట్టుకొనగా గింజుకొనును;

మోహి-అలి—కాళ్లుచేతులు పట్టుకొందురు.

లక్ష్మి—బాబో. బాబో.

సోమ—(నఱుకును)

మోహి—చచ్చింది.

అలి—రక్తం ప్రవాహంమోస్తరుగా కారుతూవుంది. ఇప్పుడీమొండేలు యెక్కడదాద్దాము.

మోహి—ఇప్పటికి అటుకుమీదబెట్టి రాత్రి రెండుఝాముల అప్పుడు పాఱవేద్దాము.

సోమన్న—సరే ఆపనిచేదాము.

(నిష్క్రమింతురు)

రంగము:—(మోహినియింటివద్ద—పోలీసుయినస్పెక్టరు పోలీసుకాన్స్టేబిలు సాహేబు.

పో-ఇ—ఏమోయీజవానూ. పాపమా కోమట్లఅమ్మాయి పొద్దుట నుంచి యిప్పటివరకు కనబడడంలేదట. మనఆఫీసుకు రిపోర్టు యిచ్చినారు. వంటిమీద రెండువేలరూపాయల నగలున్నాయట. పాపము. నాకుచూడగా యెవరైనా ఆవస్తువులకోసం ఆశపడి అవితీసుకొని చంపేశారని తోస్తూవుంది. ఆఅమ్మాయి సాధారణంగా రోజూవెళ్ళేయిళ్ళన్ని సోదాచేసినాము. కాని ఆచోకీయేమీచిక్కలేదు. ఈభోగందానింటికీ రోజూపాట నేర్చుకోడానికి వస్తూవుంటాదట. ఇక్కడకూడాచూదాం.

కా-సా—చూడండీమహారాజ్ వీళ్ళకీకంచనులు. బడాబడామాదర్చోదులు. వీళ్ళకియెంతపని చేసినాచేస్తారు. నాకుయీళ్ళమీదే నిండాఅనుమానంవుంది. ఇప్పుడు మనము అంతాపరీక్ష చేస్తే సంగతి తెల్స్తాది.

పో-ఇ—సరే. లోపలికివెళ్ళుదాము. తలుపుతీయుమని పిలువు.

కా-స—లోపలాయెవరూ. దర్వాజాతీయుండి. (తలుపుకొట్టుచు కేకలు వేయును)

మోహి—(తలుపుదీసి) ఎందుకండి. సాయెబుగారూ.

కా-సా—ఎందుకండీయేమిటి. అందుకనే. దాక్కోలెగు. ఇనస్పెక్టరుసాబ్ వచ్చినారు. జత్తావిూయిల్లు సోదాచెయ్యాల. మీాయింటికి సంగీతం సెప్పకోడానికి వచ్చేకోమిటోళ్ళది యియ్యాల పొద్దుటినుంచి కన్పించడంలేదు.

మోహి—ఈవాళవిూ యింటికి సంగీతం చెప్పకోడానికిరానేలేదు. (ఇనస్పెక్టరుగారినిచూచి) దండాలండి. (తనలో) అయ్యో ఇప్పుడేమిచెయ్యను. నటికినమొండెములు రాత్రియెక్కడనన్నా పాఱవేద్దామని అనుకుంటూవుండగానే పోలీసువారువచ్చారు అక్కటా. ఇప్పుడేమిచేయును. అయినా ఆపిల్లను నటికిసగదికి తాళంవేశానుగదా. పోలీసువారు ఆవలిస్తే పేగులులెఖపెట్తారు. భగవంతుడిదయవల్ల గుట్టుబయలుపడకుండా వుంటేసరిగాని లేకపోతే మాఅందరిప్రాణాలు పోయినట్టే. అలివేణి యెంతవద్దనిబోధించినాగాని వినకుండా యింతదారుణహత్య యెందుకుచేశానోగాని భగవంతుడా యిప్పుడు నీవురక్షించాలి. సోమాలమ్మతల్లీ. ఈగండంగడస్తే నీకుచీరా పసుపు కుంకం వచ్చేవారంపట్టుకొనియిస్తాను.

పో-ఇ—నీవేనా యీాయింటికి యజమానురాలవు.

మోహి—అవునండి.

పో-ఇ—నీదగ్గిరసంగీతం చెప్పకోవడానికి రోజూ యెంతమంది వస్తూవుంటారు.

మోహి—నేను యెవ్వరికీచెప్పడం వృత్తిగాపెట్టుకోలేదు. ఒక్కకోమట్లఅమ్మాయి మాత్రం ప్రతిరోజూసరదాకు పాటలునేర్చుకోవడానికి వస్తూవుంటుంది.

పో-ఇ— ఆఅమ్మాయిపేరు ఎవరు?

మోహి—లక్ష్మమ్మ.

పో-ఇ—ఆఅమ్మాయి యీవాళరోజున ప్రొద్దున్నమీయింటికి వచ్చిందా.

మోహి—నేను పొద్దున్న యింట్లో లేను. కొద్దిగాపనిమీదవెళ్ళినాను.

పో-ఇ—ఇప్పుడుబంట్రోతుతో ఆపిల్ల యీవాళమాయింటికే రాలేదని చెప్పినావే.

మోహి—నేను చూడలేదుగనుక రాలేదనుకొన్నాను.

పో-ఇ—నువ్వుయింటో లేనప్పుడు యిల్లుతాళంవేసి వెళ్ళినావా. లేకయింటో యెవ్వరన్న వున్నారా.

మోహి—మావాళ్లే. అలివేణిఅని యింట్లోవుంది.

పో-ఇ—ఇప్పుడది యేది.

మోహి—ఇంట్లోవుందండి.

పో- ఇ—సాహెబుదానిని పిలుచుకొనిరా.

కా-సా—అచ్చా. (లోపలికివెళ్ళి అలివేణితో ప్రవేశించును)

అలి—(ఇనస్పెక్టరుగారినిచూచి) దండాలండీ.

పో.ఇ—పొద్దున్నమీయింటికి లక్ష్మమ్మఅనే కోమటిపిల్ల పాటనేర్చుకోడానికివచ్చిందా.

అలి—(తనలో) కొంపమునిగింది. అయ్యబాబో యిప్పుడేంచెప్పను. (ప్రకాశముగా) వచ్చిఅప్పుడేవెళ్ళిపోయింది. ఈవాళఅట్టేసేపు కూర్చోలేదండీ.

పో-ఇ—అప్పుడుమోహిని యింటోవుందా.

అలి—ఆఅమ్మాయి వచ్చేటప్పటికి మోహిని యేదోపనిమీదవెళ్ళి వచ్చింది మోహినిరాగానే యీపూలమాయింటికి యెవ్వరో బంధువులువచ్చినారు అనిచెప్పేసి వెళ్లిపోయింది.

పో-ఇ—ఎవ్వరితో చెప్పింది.

అలి—మాయిద్దరితోను చెప్పింది.

మోహి—(తనలో) ఇదికొంపతీసింది.

కా-స—దేఖో. మహరాజ్. ఏకంచర్ కై సాబో త్తే బడాఅద్మే.

పో-ఇ—మీరాపిల్లను యేంచేసినారో అనిమాకు పూరాఅనుమానంగా వుంది.

మోహి—ఆపిల్లను మేమేమిచేసామండి. సరదాకు కాస్తపాట చెప్పమనివస్తూవుంటేచెప్పతున్నాము.

పో ఇ—ఆపిల్లసాధారణంగా మీయింటికి తప్ప మరియెవ్వరియింటికి వెళ్లదట. కాబట్టి నిజంచెప్పండి. మీరు నిజంచెప్పకపోయినా నేముకనిపెట్టగలము. మాకుశ్రిమయియ్యకుండా చెప్తే మాకుచాలాసంతోషమవుతుంది.

కా-సా—సర్కార్. వీళ్లైఆకురిదాన్ని మర్గయాచేసిఫుంటాను మనములోపల్కి వెళ్ళిసూద్దాం.

పో-ఇ—మమ్మల్నిలోపలికి వెళ్లనియ్యండి. మేముదొడ్డియిల్లుఅంతాసోదాచేయాలి.

మోహి—అనుమానంవుంటే చూసుకోండితఁడీ మాకేంభయంవుంది.

పో. ఇ—(లోపలను దొడ్డియు వెతకివచ్చి తాళమువేసివున్నగదినిచూచి) ఈగదితాళంకూడా తీయండి.

అలి—(తనలో) అయ్యో అయ్యో ఇంకేముంది కొంపమునిగిపోయింది.

మోహి—ఈగది మాకింద లేదండి ఒకఆడమనిషి ఇందులో అద్దెకువుండేది సామాను అందులోపెట్టుకొని తాళంవేసుకొనివెళ్ళింది.

కా. సా—జూటాబాత్ సర్కార్.

పో. ఇ—ఆడమనిషి అద్దెకుండడంలేదు గద్దెకుండడంలేదు మాకు తాళంబద్దలుకొట్టి చూడడానికి అధికా[illegible]వుంది నీవు దీనితాళం తీస్తావా! మేము బద్దలుకొట్టమా.

కా. సా—సార్ నాదగ్గిర దీనికి సరిపోయేతాళంవుంది.

పో-ఇ—వుంటే తియ్యిచూస్తావుయెందుకు.

కా-సా—(తీయుచున్నాడు)

మోహి—అందులోసామాను యేమయినాపోతే అద్దెకువున్న మనిషి మామీాద పెట్టుతుందండీ.

పో-ఇ—పర్వాలేదు (తలుపుతీసుకొని లోపలికివెళ్లి) సాయీాబూ' ఇక్కడనేలమీాద రక్తంకాతినట్లున్నది.

మోహి—(తనలో) ఇంకేముంది. కొంపమునిగింది.

కా-సా—(స్థలముపరీక్షించి) హాం. మహారాజా! ఇక్కడమనిషినిచంపినట్లు కనపడుతూవుంది. (అటుకుకేసి పరీక్షించిచూచి) దేఖో మహారాజ్. పైనుంచిరక్తపుచుక్కల్ పడుతున్నాయి.

పో-ఇ—అవును. సాయీాబూ పై కెక్కిచూడు

కా-సా—ఏకంచెక నీకొంపమునిగిందిరా నిచ్చెనతీసుకొనిరా

మోహి—పైనయేదన్నా పిల్లిగిల్లి దెబ్బతగిలి చచ్చిందేమోనండి

పో ఇ—ఎదిచస్తే నేమిలే. ముందు నిచ్చెన తీసుకొనిరా, అట్టే మాట్లాడకు (సాహేబును జూచి) సాహేబ్ ఇంట్లోవాళ్ళు అవతలికి వెళ్లిపోకుండా వాకిట్లో పోలీసుజవానులున్నారా!

కా సా—హాయ్ మహారాజ్.

మోహి—(తనలో) నాకు వినాశకాలం సమీాపించటంచేతనే యిట్టి దారుణవుపనిచేసినాను. ఇంక నాకు చావుతప్పదు. (నిచ్చెన తెచ్చి యిచ్చును)

కా సా—(నిచ్చెనపైనుంచి పై కెక్కి) మహారాజా! పీఁల్లుబడే దారుణ కార్యంచేశారు. ఆడపిల్లే దీన్ని చంపి రెండుముక్కలేసి దీనిమీాదవుంచినారు.

మోహి—అయ్యో! ఇదియేమి! మేమేమీ ఎఱుగమండీ ఎవరు తెచ్చి పెట్టినారో భగవంతుడా!

పో-ఇ—వీళ్లను ముందు అరెస్టుచేసి స్టేషనుకు తీసుకొనిపో. ఈశవాన్ని పైనుంచి తీయించి డాక్టరుపరీక్ష మొదలయినవి చేయించాలి గ్రామమునసబును వాళ్లను పిలిపించాలి.

(పోలీసుజవాను అలివేణిని, మోహినిని సంకెళ్లువేసి స్టేషన్కు తీసికొనిపోవుదురు.

[రంగము—కారాగృహము—మోహిని]

మోహి—(తనలో) పాపం దాగదనేచెప్పేమాట అబద్ధమవుతుందా. అలివేణి వద్దనిఅంటూవున్నా నాకు చేటుకాలం రాబట్టి యింత దారుణం నేను చేయించాను. ఇప్పుడేమిచేస్తే యేమిలాభంవుంది. హత్యా మేమేచేసినామని నేరంమోపబడి, సోమన్నకు, అలివేణికీ నాకు ద్వీపాంతరశిక్ష విధించినారు. నాపాపం నన్నే కట్టికుడిపింది. నేనిల్లాటినీచమైనపనిచేసి మాకులానికల్లా అపకీర్తి తెచ్చినాను. వ్యభిచారంచేసేవాళ్లు యెంతదారుణపుకార్యాలయినాచేస్తారు. కాకపోతే నాకీపాయ్యకాలం యెందుకుపుట్టాలి. పోనీ. లోకంలోనైనా యికనుంచి నన్నుచూచియైనా ఆడవాళ్ళుగాని మగవాళ్ళుగాని యిట్టిహత్యాలు చేయకుండా వ్యభిచారవృత్తిలో వుండడముచేతనే యిల్లాటిసాహసపుపనులు చేయడానికి బుద్ధులుపుట్టుతూవుంటాయి. మాలో యీవ్యభిచారవృత్తి మాన్పించి విధిగా పెళ్ళిచేసుకొనేమార్గము గవర్నమెంటువారూలు ప్యాసుచేస్తే బాగుంటుంది. ఓవేశ్యాస్త్రీరత్నములారా! మనము యెంతఆలోచించినా ఈవ్యభిచారంవలన లాభములేదు. ఈవ్యభిచారపిశాచము మనల నావహించియున్నంతవరకు మన

మగవాళ్ళకును మనకును ననేకదుర్బుద్ధులుపుట్టును. కాబట్టి యింతటినుంచి మనపిల్లలకు చక్కగా వివాహములుచేసి సంసారుల్నుగానొనర్చి సుఖించండి.

పోలీసుబంట్రోతు—(ప్రవేశించియింకరా. మిమ్మల్నందరినీ ఈ వేళే రైలుయెక్కించాలి. (తాళము తీసుకొనిపోవును.)

రంగము:—[నీలాచలముయిల్లు—ప్రవేశము శ్యామ సుందరరావు సాహేబువేషములో].

శ్యామ—(తనలో) అప్పుడు చంద్రవదనకూతురుకు వెయ్యిరూపాయలు దండగపెట్టినాను. కాని మనకు నగలు అక్కడపేమీచిక్కలేదు. ఈనీలాచలంవంటిమీద పదివేలరూపాయలనగలున్నాయి. దీనికియిప్పుడు పదిహేనురూపాయలు యిస్తానని చేరినానుగదా. నెమ్మదిగా దీనికి కాస్తసరుకు పూటుగావేయించి మేళ్ళోవున్న నాలుగు తీసుకొని చక్కాపోతాను.

[నీలాచలం ప్రవేశం]

నీలా—సాహేబుగారూ ఏమిటి ఆలోచిస్తున్నారు.

శ్యామ—ఏముండాది నీయుందచందంషూచి మాకు పూరా సంతోషం వేస్తూవుంది. నీలాటికంచెక మాపుర్మేవుంటే నీపాదాల్కి బ్రాహ్మల్ గమ్మల్ తెలగాల్ గిలగాల్ మొక్కుతార్.

నీలా—దిక్కుమాలినడబ్బుకోసం యెట్టినీచకులజునితోనైనను దిరుగుచుంటినిగదా. (ప్రకాశముగా) లెక్కయిప్పిస్తారా. ముసలిది అడుగుతూవుంది.

శ్యామ—అరే మాకీ నీకీ సామ్ము యియ్యకుండా పారిపోతాం అనుకున్నావ్ యేమిటి. పర్వానహి. ఆముసల్దీ కోనో. భాంచోత్. పెద్దమనుష్యుల్ని యిల్లా అడుగుతుంది. ఖతల్ చేస్తాక. నవాబ్

సాహేబ్ అనగా యేమనుకొన్నావు.

నీలా—మాలో సాధారణంగా యెవ్వరూ సాహేబులతో స్నేహంచెయ్యరండి. యేమో మీరు గొప్పవారని నేను ఒప్పుకొన్నాను. మాకులంవాళ్ళు విన్నారంటే యిదిచాలా తప్పుక్రింద భావించుతారు.

శ్యామ—మాకీ కోస్తే నెత్తుర్. మీకీకోస్తే ఫాలువస్తాయ్. అరే ఏమిమాట చెప్పతావ్. మాకీ అనేకపట్టణాల్ వెళ్ళినాము. పెద్ద పెద్ద కంచెన్కు మాశామ్

నీలా—గొప్పవారు మీకేం.

శ్యామ—ప్యారీ! జరా ఇల్లారా మాతో కొంచం సరసంచెయ్యి. నీమీద మాకు నిండా కుషిగావుంచె. నీకీ సలాంచేస్తాము.

(చెయ్యిబట్టుకొని కూర్చోబెట్టును.)

నీలా—(తనలో) దిక్కుమాలిన చేతులు తాటిబద్దలులా వున్నాయి.

శ్యామ—హేనీలాసలం! జబ్బా బాగింది పీవో. అమ్ లకాయే. తీన్ చార్ డ్రామ్ లగాయేసో భోత్ కుషి హోజాత్.

నీలా—మాకొట్టే అలవాటులేదండీ!

శ్యామ—పర్వానై (త్రాగించి) పాన్ సుపారి కాహై.

నీలా—తురకలు తమ కులలక్షణాలు పోనియ్యరుగదా. ఇది పుచ్చుకొన్నప్పటినుంచి వళ్ళు తిరుగుతూవుంది.

శ్యామ—మాకూ జబ్బా సోజాతే. పూరానిషా యెక్కింది అవ్.

(నిష్క్రమింతురు.)

[తరువాత శ్యామసుందరరావు ప్రవేశించును]

శ్యామ—ఇప్పుడు రెండుఘంటలయింది. ఇంక అట్టే ఆలస్యం చేస్తే తెల్లవారుతుంది. ఈముండకు పూర్తిగా కైపెక్కడంచేత నిద్రపోయింది. మెళ్ళోవున్నవి అన్నీ బంగారం కనపడ్డంతమట్టు

కు వలుచుకొన్నాను. ఈసాహేబు బట్టలుకూడా యిక్కడే వదిలివేసి నెమ్మదిగా తలుపుతీసుకొని యిప్పుడు నాలుగుగంటల రైలుమీద ప్రయాణించుతాను. (నిష్క్రమించును.)

[నీలాచలం ఏడుస్తూ ప్రవేశించును.]

నీలా—అయ్యో! అమ్మా! అమ్మా! ఇల్లారా. దిక్కుమాలిన సాహేబు యెక్కడనుంచి వచ్చినాడే. పీనుగొంగే అయ్యో! నావస్తువులుఅన్నీ దోచుకొని తలకత్తిరించిమరీపోయినాడే. ఇప్పుడు పోలీసువారితో యేమనిచెప్పను. సాయిబు నాయింటికి వచ్చినాడని చెప్పితే మనవాళ్ళు నలుగురూ నవ్వుతారు. ఎంతోమందిని వంచించి యార్జించిన డబ్బంతా ఒక్కపూటలో పొట్టను పెట్టుకొన్నాడే. నా దేహం కుంగిపోయింది. దిక్కుమాలిన వ్యభిచారం వృత్తివలన మావాళ్లు లాభం వుందంటారు కాని కూడబెట్టిన డబ్బు యిల్లాగే పోతుంది. ఛీ! దిక్కుమాలిన వ్యభిచారమా నీవింక మాకులంలోకి రాకు. ఓ నా అక్కలారా! వ్యభిచారం పూని మనము పురుషులను వంచించిన దాదిన పాపముసొమ్ము మనకూ దక్కదు. తత్కాలిక సౌఖ్యమిచ్చినా అది స్థిరమైనది గాదు. లోకానికి మనము చీడపురుగువంటి వారమని లోకులనుకొనుచు మనలను అతిహేయము జూచుచున్నారు. కాబట్టి మనమందరము వ్యభిచారవృత్తిమాని మనపిల్లలకు వివాహములుసేయుట మంచిది. మానాభిమానములు వదిలి మేళములలోకివెళ్ళి గంతులువేయకండి. ఇది మనకు శ్రేయస్కరము. వినండి నామాట వినండి. (నిష్క్రమించును.)

రంగము:—[రామయ్య ప్రవేశము]

రామ—(తనలో) ఈవేశ్యలలో యేమి "యలక్ట్రిసిటీ పవర్" వుం

డో దీనమ్మాకమువు కాలా. ఎవర్ని చూద్దామన్నా కష్టపుట్టు తూనే యుంటాయి. మొన్న ఒకసారి యేలూరు వెళ్ళి ఆబోగ మాళ్ళ వీధికేసి షికారు వెళ్ళేటప్పటికి దివ్యమంగళ విగ్రహంవం టిచిన్నది ఒక్కతె కనిపించింది. ఆవేశ్యతో పొందుసల్పని జన్మ మెందుకని తోచింది. ఎల్లాగయితేనేం నాదగ్గిర " బోత్రికరుగా వున్న చాకలి యెల్లిగాడిద్వారా దానిపేరు గరుడాచలం అని కనుక్కొన్నాను. దానికింకా కన్నెరికం అవకపోవడంచేత మన కేమైనా కార్యసాధన మవుతుందేమో అని ఎల్లిగాడిని యేలూ రు పంపించాను. వాడేం చేసుకొస్తాడో ఏమీ తోచకుండా వున్నది. అయినా మాయెల్లిగాడు యెక్కడికి వెళ్ళితా కార్యం అనుకూలంచేసుకొని వస్తాడుగాని సామాన్యంగా తెల్లమొగ మువేసికొని రాడు. వాడు ఈవాళనేవస్తానన్నాడు. ఇప్పుడు 8 గంటలయింది. అదుగో కూతవినిపించింది. రైలు గోదావరి స్టేషనుకు వచ్చింది. వాడు బహుశః ఈరైలుమీద వస్తాడు. బహుశఃయాయేమిటి? తప్పకుండానే వస్తాడు. ఆ యేలూరు లో ఆగణికను చూచినప్పటినుంచి చిత్తమంతా చలించిపోయిం ది. నిద్రలో కలలోను అదే కనిపిస్తూవుంది. కలవరించినను దా నినిగూర్చిన మాటలే. అందుకనే యెంత డబ్బయినాసరే యెల్లి గాడిని వ్యాపారం ఫయిసలుచేసుకొని రమ్మని చెప్పి పంపినాను.

(వాకిట్లో—అయ్యా ! రామయ్యగారూ !)

రామ—ఎల్లిగాడే వచ్చినట్లున్నాడు. ఎవరువారు.

(వాకిట్లో—బాబూ ! నేను యెల్లిగాడిని)

[తలుపుతీయగా ఎల్లిగాడు ప్రవేశించును.]

రామ—ఏమిరో యెల్లిగా ! నీవెప్పుడు వస్తావోఅని నేను. కనిపెట్టుకొని యున్నాను. కార్యం పండా పచ్చా !

ఎల్లి—అయ్యా! నేను వెళ్లడం కార్యం కాకపోవడంగూడానా. అయిందిగానట్టి కొంతకిటుకు పెట్టింది.

రామ—అదేమిటి! ఆకిటుకు ఏకిటుకుపెట్టినా కార్యసాధనం అయేటట్టే వుందా.

ఎల్లి—మరేమీ లేదు. ఏముందిబాబూ! భోగంలంజలకు డబ్బువిషయంలోనేగా ఏకిటుకు పెట్టినా. అంతేగా.

రామ—ఏముందేమిటి? అది యేకోత్వరగా చెప్పరా ఏలాగో ఒకలాగున ఫయిసలు చేదాము.

ఎల్లి—ఏంలేదు బాబూ! ఆప్రాదుకి తమరు దయచేసిన న్నెతీకమహోత్సవం జరిగించేటట్టయితే నాలుగువందల రూపాయీలు యిమ్మంది. లేకపోతే అదే యిక్కడకు వచ్చేటట్టయతే అయిదువందల రూపాయలు యిప్పిస్తేనేగాని వల్లకాదంది ఇది వున్నమాట తమయాజ్ఞ లేందే ఎట్లు ఫయిసలుచేయడానికి మనస్సుపోక తిరిగి వచ్చేశాను.

రామ—ఓరీ! వెధవయ్యా! ఏడవలేకపోయావు! ఈమాత్రానికి మళ్ళీ తిరిగి రావాలా ఇల్లాటి వ్యాపారంలో నమ్మి హెచ్చుతగ్గులు వస్తే నేనుమాత్రము యేమయినా అంటానా.

ఎల్లి—డబ్బుతో వ్యాపారంగనుక కాస్త ఆలోచించవద్దా బాబూ! డబ్బుయిచ్చే కామందులు మీరు సౌఖ్యరాడ్ని నేను మీసెలవు లేకుండా స్వతంత్రించడానికి వల్లవున్నదా.

రామ—ఇప్పుడయితే నేమి. నీవు తిరిగీ యీ 10 గంటల ప్యాసెంజరులోనే యేలూరు వెళ్ళి అయిదువందల రూపాయలకు వప్పుకొని యిక్కడకువచ్చే యేర్పాటుచేయ్యి పైగా దానికి రాకపోకలకు రైలుఖర్చులకు వగైరాలు ఇంకో 50 రూపాయలకంటె యెక్కువ అవవు పోనీ దానమ్మాసిగ్గోసిన డబ్బులేమన్ని డబ్బు

సంపాయించలేముగాని డబ్బును మనము సంపాయించగలము.

ఎల్లి—నేనిప్పుడు వెళ్లి వ్యాపారం యెల్లాగో అల్లాగ ఫయిసలుచేస్తానుగాని నాకొక్కసందేహంపట్టుకుంది. అదియేమిటంటే మరేంలేదుగానిబాబూ అదియీపూటవస్తే యెక్కడవుంచుతారు. మనయింటికి తీసుకొనివస్తే యింట్లో అమ్మగారు మీమొగాన్న నామొగాన్నకూడా పెడనీళ్ళుచల్లరా. ఆసంగతి ఆలోచించకుండా తీసుకొనిరాఅంటే ఏమయినట్లు.

రామ—పర్వాలేదు. ఆసంగతి నేను అంతమాత్రము ఆలోచించకుండానేవుంటానా. ఈపూళ్ళో చకోరాక్షిని నాల్గురోజులదాకా దానియింట్లో గదియియ్యమంటాను. కాకపోతే పదిరూపాయలు దానికిస్తాను. అదిరాగానే ఆయింట్లో బసచేయించవచ్చును.

ఎల్లి—ఆచకోరాక్షియెవరు నేనుయెప్పుడూ చూడనేలేదండీ.

రామ—నీకెప్పుడూ చూదినాకొత్తే నీకుపేరుచెప్పితే తెలియదులే. మొన్నయీమధ్య షావుకార్లయింట్లో పెళ్లికి మేళానికివచ్చినప్పుడు చేతికి "రిస్టువాచీ" గడియారం) తగిలించుకొందే అది.

ఎల్లి—అదా బాబూ. అది దేవాంతకంముండ గదియియ్యడానికి వప్పుకుంటుందో లేదో. ఆసంగతిమీరు మధ్యాహ్నముగాని యిప్పుడుగాని కనుక్కోండి. ఈవ్యాపారంమీరు ఫయిసలుచేసుకొంటే నేను రాత్రి మెయిలుమీద ఏలూరువెళ్లి అక్కడ వ్యాపారం ఫయిసలుచేసుకొనివస్తాను. ఫయిసలుచేసుకొనిరావడంయేమిటి వెంటపెట్టుకొని వస్తానన్నమాటే.

రామ—అల్లాగయితే నేను యిప్పుడేవెళ్ళి చకోరాక్షిని కనుక్కొంటానురా.

(నిష్క్రమింతురు)

రంగము :—[చకోరాక్షియిల్లు—ప్రవేశము
రామయ్య—చకోరాక్షి.

చకో—షావుకారుగారు యీవాళ మాయందు దయతలచినారు అందుకనే మబ్బుపట్టింది.

రామ—ఆ ఏంతమాషాగామక్కలేస్తావు నేనుయెప్పడూ మీయింటికి రావడమేలేవాయేమిటి?

చకో—ఇప్పుడు యెందుకువస్తారులెండి మీరంతా పెద్దపద్దులు మావంటి బీదవాళ్ళమీద దయవుంటుందాయేమిటి? మీరు పిఠాపురపు దాసీలన్ను మరిగినారు. ‟దూరవుకొండలు నునుపుగదా.”

రామ—(తనలో) ఈకాలము గోడలకు చెవులున్నాయి నేను పిఠాపురందాసీకి 500 రూపాయలుయిచ్చి కన్నెరికంపెట్టినానని దీనికెల్లా తెలిసిందోకదా (ప్రకాశముగా) నీమాటలకేమిలే నీవు మాటలయందు మహాజాణవు నీమాటలకుయెవ్వడూ జవాబు చెప్పలేడు.

చకో—దీనికేంలెండి మీరేదో పెద్దపనివుంటేనేగాని యిల్లా దారితప్పి రారు ఆపనేమిటో కాస్త చెప్పండి.

రామ—నేను నిజంగా నీవన్నట్లు పనివుండేవచ్చినాను. ఆపని నీవుతప్పకుండా నాయందు దయవుంచిచేస్తానంటే చెప్పతాను. నీవు తప్పకచేస్తావనేధైర్యము చేతనే యిల్లావచ్చినాను.

చకో—మీకు మాయందు దయలేకపోయినా నేనుమీపనిఅంటే చేయడానికి వెనక్కితీస్తానాయేమిటి అదేమిటో చెప్పండి.

రామ—ఏమీలేదు రేపురాత్రికి యిక్కడికి యేలూరునుంచి మీవాళ్లే ఒకమనిషి వస్తుంది నేనురమ్మనమని కబురుపంపినాను అది యీవూళ్ళో నాలుగైదురోజులువుంటుంది ఈనాల్గురోజులూ మీయింట్లో ఏర్పాటు నాగది యియ్యాలి.

చకో—ఎవరండీ ఆమనిషి. ఏంపనిమీదవస్తావుం దేమిటి?

రామ—(తనలో) ఈముండ కోడుగుర్తిక్కి వెండ్రుకలులెక్కపెట్టుతుంది (ప్రకాశముగా) ఏమిటో నానోటితో చెప్పిద్దామని అడుగుతావుకాని ఈలాటిరహస్యాలు నీకు తెలియకుంటాయాయేమిటి.

చకో—మళ్ళీ యేలూరునుంచి యెవ్వరినైనా కన్నెతికంకోసం పిలిపిస్తున్నారాయేమిటి అల్లాగేవుందిలెండి వ్యాపారంచూస్తే.

రామ—ఆమాట నాచేత యెందుకుచెప్పిస్తావు.

చకో—మీకేమండీ మహారాజులు పెద్దలుసంపాయించిన ఆస్తి వుందిగదా అన్నదమ్ములతో దెబ్బలాడి పంచుకొన్నారుగదా.

రామ—ఈమాటలకేమిగాని నాసంగతియేమిచేస్తావు.

చకో—మా అమ్మను కనుక్కొంటేనేగాని ఈసంగతియెల్లా నేనుస్వతంత్రించి చెప్పగలను ఇల్లాటిది నేను చేశావంటే ముసలిది యేమంటుందో.

రామ—మీరు నాకు వుచితంగా యేమిపనీచెయ్యవద్దులే. మీకూనేను యేదోమాట్టచెప్పదలచుకునేవున్నాను అదిగాకుండా నేను మీకు యింతమాత్రము వుపకారంచెయ్యలేకపోలేను డబ్బుయిస్తే మీవాళ్ళల్లో యెవరైనా గదియిస్తారుగాని యేమో నీవు యెఱిగివున్నవానవుగనుక ఆమాట్టచెప్పేదినీకే మాట్టచెప్పితే సంతోషిస్తావనే యుద్దేశంచేత వచ్చినాను.

చకో—అయినా మాఅమ్మని మీయెదరికేపిలిచి కనుక్కొంటాను. (ప్రక్కంజూచి) అమ్మా అమ్మా.

[వేశ్యమాత ప్రవేశించును]

వేశ్యమాత—ఎందుకేఅమ్మాయీ! పిలిచినావు (రామయ్యనుచూచి) వీరెవరూ! ఓహో రామయ్యగారాయేమిటి? ఈవాళ యిల్లాదారితప్పివచ్చినారు.

చకో—అమ్మా! వీరికి మనయింట్లో నాలుగై దురోజులదాకా ఒక గదికావాలట ఎవరో మనవాళ్ళే ఏలూరునుంచివచ్చి నాల్గురోజులువుండి పోతారట.

వేశ్యమా—గదులు కావలసివచ్చినప్పుడు మనం కనపడుతామా యేమిటి? మనయింట్లో గది యేలాగు రేపటిరోజున మీచెల్లెలు వరలక్ష్మీవ్రితము చేసుకొంటానంటూవుంది. మనయింటికి చాలా మంది మనవాళ్ళంతావస్తారు అదికాకుండా వ్రితిగదిసిండా సామానువుంది ఎల్లాగేపాపము పెద్దమనుష్యులువచ్చి అడిగినప్పుడు వీలులేదని చెప్పడానికి చాలా చింతగావుంది.

రామ—నీవు యియ్యాలని వుద్దేశంవుంటే యెల్లాగో అల్లాగ యియ్యగలవు నేనుమిమ్మల్ని సంతోషపటుస్తాను: లే మీఋణము వుంచుకోను నీవేమీసందేహించనక్కరలేదు.

వేశ్యమా—(రామయ్యవేలి వుంగరముచూచి) ఈవుంగరం క్రొత్తగా చేయించినారా యేమిటి? ఎన్నాళ్ళనుట్టో యిల్లాటివుంగరము చేయించవలసినదని మా రెండోపిల్ల చంపుకుతింటూవుంది. వెనుక ఒకరివేలుకుచూచింది. అప్పటినుంచి ఒకటేపట్టుపట్టింది నమూనా కంసాలికి చూపిద్దామంటే దొరకకుండావుంది. ఒక్కసారి తమరైనా యిప్పిద్దురూ. కంసాలికిచూపించి మళ్ళీ యిచ్చివేస్తాను.

రామ—అల్లాగే యిస్తాను నీవంటే అల్లాచెప్పినావు గానినేను భయపడుతానా యేమిటి! ఇదిగో తీసుకో నీపని యైనతరువాత మళ్ళీ యియ్యి. (ఇచ్చును.)

వేశ్యమా—యియ్యక యెగగొట్టుతా ననుకొన్నారా యేమిటి ?

రామ—నీదగ్గిర యేమాటచెప్పినా తంటాగానే యుంది. సరేగాని గది సంగతి యేమిచేస్తావు.

వేశ్యమా—ఏంలేదు గడియియ్యాలంటే మా అమ్మాయి వరలక్ష్మీవ్రతము మానమనాలి. మానమంటే అది యేడుస్తుంది లేకపోతే కొత్తనగచేయిస్తున్నాను అదివచ్చిన తరువాత పెట్టుకొని వ్రతంచేస్కుందుగాని అనిచెప్పాలి.

రామ—ఏదో మోస్తరుగా నీవు సప్లయిచేయక తప్పదు కాకపోతే ఈ అయిదు సవర్నులుతీసుకొని నానుచేయించి పెట్టానని చెప్పు.

(5 సవర్నలుతీయిచ్చును.)

వేశ్యమా—ఏమిటండి మీకు శ్రమయియ్యడం.

రామ—నా అవసరం అదికాకుండా మీయింట్లో అయితే నేను యిల్లా చేసినానని రెండోకంటివాడికి తెలియకుండా వుంటుంది.

వేశ్యమా—పెద్దమనుష్యులమాట తీసెద్యలేను సరే మీచిత్తంప్రకారమే చేస్తాములెండి.

రామ—సరే. ఇక నేను వెళ్ళుతాను మళ్లీమళ్లీ చెప్పక్కర లేదుకదా.

వేశ్యమా—అక్కరలేదండి.

(అందరు నిష్క్రమింతురు.)

[రంగము:—చకోరాక్షియిల్లు, ప్రవేశము,
గరుడాచలము, ఎల్లిగాడు.]

గరు—చూడు ఎల్లిగా! అంత దూరాన్నుంచి యింతదూరం వచ్చినాను. నాకు ఇక్కడ యేమిచిక్కులు వస్తాయోఅని భయంగాను అనుమానంగాను వుంది. అందుకుగాను నేను చెప్పమన్నమాట మీ షావుకారుగారితో చెప్పినావా లేదా.

ఎల్లి—డబ్బులంటే అయిదువందల రూపాయలు యిప్పుడే తెమ్మన్నమాటేనా చెప్పినాను. ఆయన విషయంలో నీవు అల్లా సందేహించ నక్కరలేదమ్మా. అల్లా దగాచేసేవారుకారు ఆయన

మనస్సు కుదిరిందా ఐదువందలకి యింకా ఐదువందలు చేర్చి యి
స్తారు డబ్బుఅంటే ఆయనకు లక్ష్యంలేదు. ఇల్లాటి ఆయనకు
మెన్నిఅయినాయి అనుకొన్నావు. ఇదే క్రొత్త గాదు ఇలాటి
వెన్నిఖర్చు లయినవో.

గరు—వారు పెద్దమనుష్యులేఅయివుంటారు అందులో సందేహమేమిలా
లేదుగాని అయినా ఆహారంపట్ల వ్యవహారంపట్లా మొఖమా
టం వుండకూడదని చెప్పినారు అందుచేత అడిగినాను కాని మ
రోటికాదు నీవు యింకోమోస్తరుగా ఆలోచించవద్దు.

ఎల్లి—అవునులెండి అందుకనే ఆయనతో చెప్పినాను ఆయన యిప్పుడే
డబ్బు పట్టుకొనివస్తారు ఆయనకు డబ్బు కేంకొదవ.

గరు—నేనూ డబ్బుకోసం అట్లాలోచించలేదు. వారు చాలాగొప్ప
వారని మర్యాదస్థులనిన్నీ యింతదూరము వచ్చినానుకాని లేక
పోతే ఈమాత్రిముసొమ్ము ఏలూరులో యిచ్చేవారు లేక
పోలేదు.

ఎల్లి—అదుగో ఆయనేవస్తున్నారు. ఇక మీరాయిష్టము.

గరు—(లేచి) దండాలండీ.

రామ—(తనలో) భగవంతుడు నాయందువుండబట్టే యిట్టి దివ్యమం
గళవిగ్రహం అంతదూరాన్నుంచి యింతదూరం వచ్చే భాగ్యం
లభించింది. వెధవడబ్బు పోతేనేంగాక. ఆహా! దీనిమొగంచూ
స్తే చంద్రవదనియనుపదము నిఘంటువులో వేసి కవీశ్వరులు గ్రం
థాలలో వాడడం మొదలుపెట్టినారనితోస్తుంది. దీనిపళ్ళు బ్రి
హ్మదేవుడు వజ్రాలతో చేసినాడుకాబోలు. నవ్వితే మొహరీలు
రాల్తాయి. (సమీపించుచున్నాడు.)

గరు—ఇల్లా దయచేయండి.

రామ—నీవు మావూరుకు వచ్చినప్పుడు మేము నిన్ను మర్యాదచెయ్యాలి. నిన్ను మర్యాదచెయ్యడానికి తగినట్టియిల్లు దొరకనేలేదు. ఎల్లాగయితేనేం కష్టముమీద యీచక్కోరాక్షి పాపము నాయందున్నవిలువచేత యీయిల్లుయిచ్చింది.

గరు—మీకునాయందున్న ప్రేమచేత అల్లాచేస్తారుగాని, నేనంతమర్యాదకుదగినదాన్నా. మీలాటివారిదయ సంపాయించుకొని జీవించవలసినదాన్ని.

రామ—నీవల్లాగ చేస్తావుగాని, నీయొక్కఅందమే నాబోటివాళ్ళను వనేకమందిని నీకు దాసానుదాసులుగా చేస్తుంది. నీదగ్గిరవున్న సౌందర్యముచేతనేకాదూ నిన్ను నేను యేలూరునుంచి రప్పించాను.

గరు—నాయందుమీ కు దయవుండడంచేత.

రామ—నీకు కావలసినదంతా యీయెల్లిగాడు సప్లయిచేసినాడా. ఎల్లిగా బజారు వెళ్ళిరాలేదా.

ఎల్లి—వెళ్ళలేదుబాబూ వెళ్ళుదామనుకొంటూవుంటే యింతట్లోకి మీరు వచ్చినారు.

రామ—అల్లాగయితే నీవుబజారుకు తొందరగావెళ్ళిరా. పాపము వీళ్ళకు భోజనానికి పొద్దెక్కదు.

గరు—పరవాలేదులెండి. పొద్దునే మాతమ్ముడు కాఫీహోటలుకువెళ్ళి ఉపమా యిడ్లెన్నూ కాఫీతెచ్చినాడు. అవిపుచ్చుకొన్నాము.

రామ—ఒరే. యెల్లిగా. బజారునుంచి ఏంకూరలుపట్టుకొనివస్తావు.

ఎల్లి—ఏంపట్టుకునిరమ్మనిసెలవిస్తే అవిపట్టుకొనివస్తాను.

రామ—గరుడాచలాన్ని కనుక్కో. వాళ్ళకు మేమియిష్టమో.

గరు—ఏవయినా సరేనండీ. మీయిష్టవచ్చినవి తెప్పించండీ.

రామ—ఒగే చూడు. ఒకవీశెడు బంగాళాదుంపలు. ముప్పావలా అ వుతాయి. తరువాత పెద్దచిక్కుడుకాయలు ఒకవీశెడు. అర్ధరూ పాయి యిస్తున్నారు. దోసకాయలు వదలం. బియ్యం వున్నా యే. సన్నబియ్యం అనిచెప్పు. లేకపోతే ఢిల్లీభోగాలంటే తెలు స్తుంది. రూపాయికి 3 శేర్లన్నరయిస్తారు. అవి రెండురూపా యలవి పట్టుకొనిరా.

ఎల్లి—బాబూ. మనయింటికాడకూడా కూరలు బియ్యం అయిపోయి నావని చెప్పినారు.

రామ—యింట్లోకూడా అయిపోయినాయా. సరే. అల్లాగయితే మన మామూలుకొట్టుదగ్గరకు వెళ్ళితే అక్కడ్సుబియ్యం రెండురూపా యలవి తీసుకొనిరా. జాగ్రత్తగా కొలిపించుకో 16 శేర్లు యి స్తాడు. ఇంక కూరలు చౌకగాచూచి బజ్జవంకాయలు, ఒకపొ ట్లకాయ కానీయిస్తే వస్తుంది. ఒకడబ్బు తోటకూరకూడా తీసు కో ఒకడబ్బు పచ్చిమిర్పకాయలు కొత్తిమీరతో కలిపిపుచ్చుకో. తెలిసిందా వెధవా మఱచిపోయేవు. జాగ్రత్తగా పట్టుకో నిరా. పో.

ఎల్లి—చిత్తం. (నిష్క్రమించును)

[మాధవుడు ప్రవేశము.]

మాధ—ఏమే. అక్కయ్యా. ఇంకా యిల్లాగేకూర్చున్నావు. వంటప్ర యత్న ఏమీలేదాయేమిటి?

గరు—అప్పిడే నీకాకలివేస్తూవుందా. ఇప్పడే కాదంటూ కాఫీతాగిండే.

రామ—మీరాతమ్ముడాయేమిటి.

గరు—అవునండీ. నాతోకూడావచ్చినాడు. (మాధవునిజూచి) పెద్దమ నుష్యులతో మాట్లాడేటప్పుడు అల్లరిచెయ్యకు. వీరెవరుఅను కొన్నావు. ఈయనే మనలను యిక్కడకు పిలిపించింది.

మాధ—అల్లానా భావగారూ దండాలు. మాభావగారన్న సంగతి నాకు తెలియలేదండీ. (యించుక యూరకుండి) ఏమండీ భావగారూ. మీావూరకవస్తే యేమీా తోచడమేలేదు.

రామ—మీావూరకంటె మావూరేబాగావుంటుందే. కాఫీతాగినవాడవు నాల్గుబజారులు షికార్లుకొట్టి రాకపోయావు.

మాధ—బజార్లు షికార్లుకొట్టడం అంటే సామాన్యంగావుందా. ఏమన్నానాలుగుడబ్బులు వుండాలాలేదా. మాకెక్కడినుంచి వస్తాయి. పోనీ కొండంతషావుకార్లు. యిక్కడకు మమ్మల్ని పిలిపించారు. ఈవెధవకు యేమయినా ఖర్చుకిచ్చారుగనుకనా.

గరు—షావుకారుగారు నీకప్పిడే యియ్యనివేళ అయిందిరా.

మాధ—ఎప్పుడో యిస్తారంటావు. అడిగితే యివ్వనులేదుగాని అనుగందే ఎప్పుడో యిస్తారంటావు పగలుచేతితో పిలిస్తేలేదుగాని, రాత్రికనుసైగచేశాడట" నువ్వుచెప్పినమాట అల్లావుంది.

గరు—ఏడిశావు నీవుమాటలు మానేర్చావు.

మాధ—నూాబావగారి జేబులో యేముందో. (జేబులో చేయిపెట్టబోవును)

గరు—ఒరే. ఏమిటాసాహసము. జేబుల్లోచేయిపెడ్తావు. యేమనుకొన్నావేమిటి. వారిజేబులు యెప్పుడూ నోట్లతోను నవర్సులతోను నిండివుంటాయి. యేమన్నా పోయిందంటే నిన్నూ నన్నుకూడా స్టేషన్కులాక్కెళ్తుతారు.

రామ—మరేంపర్వాలేదు. ఇంతమాత్రానికే. జేబుల్లోవుంటేమాత్రము. ఈజేబులోవుండేదంతా మీాకోసమే.

గరు—జేబులోవుండేదంతా మాకోసమే అయితే మాయింటికి బంగారపుగోడలే పెట్టుతాము.

రామ—నేను అబద్ధంచెప్పలేదు. ఇదుగో. 34 నవర్సులు తెచ్చినాను. తీసుకో. ఎప్పుడయి తేనే నీకియ్యవలసినవేగా. డబ్బు తెస్తేదాచుకోవడం కష్టమేమోయని కాసులు తెచ్చినాను. (కాసులు యిచ్చును)

గరు—(పుచ్చుకొనును)

మాధ—బావగారూ. బజారుఖర్చుకు నాకేమయినా యిప్పించరూ.

రామ—ఇదిగో ఈఅయిదురూపాయలు పట్టుకొనివెళ్ళి నీయిష్టమైన ఖర్చుచేసుకో. (యియ్యబోవును)

మాధ—ఇదేనా. ఇవినాకెందుకూ.

గరు—ఇచ్చిందియేదో ముందుపుచ్చుకో.

మాధ—(పుచ్చుకొని) ఈవాళా రేపు యెల్లుండి కాఫీకియెవర్ని ముష్టెత్తఅనవసరంలేదు. (ఇంచుకయూరకుండి) షావుకారుబావగారూ. ఈవూళ్ళో పట్టుబట్టలు నేసే మగలు మహావున్నాయట. ఎరివంటిమీద చూచిన పట్టువుత్తర్వులే. తినడానికికూడువున్నా లేకపోయినా. నెలకుపదిరూపాయలు జీతమయినా సరే ఒకనెలలో పస్తుపడుకునన్నా సరే లేకపోతే పెళ్ళాముపుస్తె తెగనమ్మయిన సరే ఒకపట్టువుత్తర్యం వేసుకొనేవాళ్ళున్నారు. అల్లాటప్పుడు మీావూరువచ్చినందుకు నాకు ఒకపట్టుఖండ్వా కొనిపెట్టండి. మీాపేరు యెప్పుడూ చెప్పుకుంటాను.

గరు—నీకు పట్టుఖండ్వామీాద మనస్సుపోయింది. అదిసామాన్యపు ఖరీదనుకొన్నావా యేమిటి. 15 రూపాయలు అవుతుంది.

మాధ—షావుకారుగారికి కొనిపెట్టాలంటే వారురోజూ వాడేకోటాకు పాగాకంత ఖరీదైనా లేదు. వారుదయవస్తే సరి. ఏమండీ. బావగారు అంతేకాదు.

రామ—నిజంగా నీకుపట్టుఖండ్వా వేసుకోవాలనివుందా. అల్లాగయితే

నీవుమధ్యాన్నం భోంచేసి మా కోర్టుదగ్గిరకురా. మిల్లులోకితీసు కొనివెళ్ళి నీకుకావలసిన ఖండ్వా యిప్పించెదను.

మాధ—చిత్తము.

రామ—గరుడాచలం. ఇంకనాకూ కాస్త కోర్టుదగ్గిర పనివుంది. నీకూ వంటకు పొద్దెక్కుతూవుంది. కాబట్టి నేనువెళ్ళి సాయింకాలం పెందరికాళే భోంచేసుకొని యిక్కడకువస్తాను.

గరు—చెప్పడం మఱచిపోయినాను. మీయెల్లిగాడు నాతో మూడు కొత్తచీరెలు పంపిస్తారని చెప్పినాడే. అవియేవి.

రామ—మూడుచీరలుకావాలి.

గరు—తమబోటివాళ్ళు యియ్యకపోతే మరెవరు యిస్తారు. నేను యే లూరుకువెళ్ళితే మావాళ్ళందఱూ అంతదూరం వెళ్ళియేంతెచ్చావు. పావుకాసుగారు యేంబహుమతిచేశారంటే యేంచెప్ప మన్నారు. తెల్లమొగంవేసుకొని చూస్తే నలుగురూ నవ్వరా యేమిటి? పోనియ్యండి మీగొప్ప వుంచుకోడానికన్నా నన్ను సన్మానించవద్దూ.

రామ—పోనీ. ఇంతేకదా. ఇందులోనాకు పోయిందేమిటి. అల్లాగే ఎల్లిగాడిచేతికిచ్చి మంచివిజరీచీరెలు మూడుపంపుతాను. ఇంకనాకు పొద్దుపోతూవుంది వెళ్ళుతాను.

గరు—వూరుకొన్నవా రూరుకోక మాతమ్ముడికి పట్టుఖండ్వా కొనిపెట్టానన్నారు. ఇంక అ స్తమానం వాడునన్ను అదేఅడుగుతూ వుంటాడు. మీతో వాడిని యిప్పుడు పంపమన్నారా లేకపోతే భోంచేసి పంపమన్నారా?

రామ—ఇప్పుడు నేనుకోర్టుదగ్గిరకు వెళ్ళుతాను. మధ్యాన్నం యెల్లిగాడితో మాకోర్టుదగ్గిరకుపంపు. వాడికికావలసింది కొనిపెట్టాను.

(అందఱు [illegible]మింతురు.)

రంగము:—రామయ్య. యిల్లుప్రవేశము;—
రామయ్యభార్యయగు, కామమ్మప్రవేశము.

కామ—(తనలో) నేనుకాపరానికి వచ్చిందిమొదలు యీయన ఒకనాడైనా యింటినద్దపనుకున్న పాపాన్ని పోలేదుకదా. అస్తమానం యేకబోగంవాళ్ళు. వాళ్ళం టేపడిచస్తారు. ఈబోగంవాళ్ళకోసం ఎప్పుడుచూచినా యేలూరు, పిఠాపురం, మొదలయిన వూళ్ళకి వెళ్ళి వస్తూవుండడంగూడా సాగించినారు. యింక యీకాపురం బాగుపడేదెల్లాగు. ఈవాళమట్టుకు యీవాళయెవత్తో బోగందాన్ని ఏలూరునుంచి పిలుపించినారట. నాల్గురోజులు ఈ వూళ్ళోవుండడానికిన్నీ, ఈయన దానికి 500 రూపాయలు యియ్యడానికిన్నీ వప్పుకొన్నారట. అయ్యో, డబ్బంతా యిల్లాగే పొయ్యిలో పోసేస్తూవున్నారు. పోనీనాకేమని వూరుకొందామం టే చూస్తూచూస్తూ వూరుకోవడం యెల్లాగు. కానీ, ఈ రాత్రి ఈయన ఏలూరు బోగందానింటికి వెళ్ళుతారట. ఎల్లాగయినా దానికి విఘాతంకలిగించాలి. అయ్యో, ఈయన కార్యానికి నేనువిఘాతంకలిగిస్తే రాత్రికినాయుడు నాయింటికి రావడానికెల్లా వీలుంటుంది. పోనీ. ఈవేళ ఒక్కరోజు రాకపోతే నేం. నేనుమూర్ఛలు వచ్చేదానికిమల్లే నటిస్తాను. దానితో ఆయన ఖంగారెత్తి యెక్కడకు కదలకుండా వూరుకొంటారు. ఏమయినా సరే. యిల్లాచేస్తాను.

(ఎల్లిగాడు ప్రవేశము)

ఎల్లి—యిదిగోనండమ్మా. కూరలు తెచ్చాను.

కామ—అబ్బా! ఏమికూరలురా. నాకువంట్లో చాలానుస్తీగావుంది. వళ్ళంతా తిరుగుతూవుంది. మీకామందుగారిని త్వరగా యింటికివచ్చి వంట చేసుకోమని చెప్పు. నేనువంటవండలేను. నీవు తె

చ్చిన వస్తూలన్నీ అక్కడపడెయ్యి. సర్దడానికన్నా శక్తి లేదు. నీవుత్వరగా వెళ్ళి షావుకారుగారిని పిలుచుకొనిరా!

ఎల్లి—చిత్తం. అమ్మా. (నిష్క్రమించును)

కామ—(తనలో) కానీ. ఏమయితే అయింది. రానీ ఆయన్ని మువ్వతిప్పలుపెట్టి మూడుచెర్వులనీరు తాగిస్తాను.

(పడుకొనును)

[రామయ్య—ప్రవేశించును]

రామ—(భార్యనుచూచి) ఏమే! యింకా మడికట్టుకోలేదు. వంటప్రారంభించడానికి యింకా వేళకాలేదనుకొన్నావా యేమిటి?

కామ—అయ్యో. నన్ను మాట్లాడించకండి. నావళ్ళంతా తిరుగుతూవున్నది. గుండెలలో దడగావుంది. నేనువంటచేయలేను. పోనియ్యండి ఈపూటకు యెవళ్ళనయినా పిల్చుకొనివచ్చి వంటచేయిస్తురు. ఏదో ఈపూటకు ఒకపావలా యియ్యవచ్చును.

రామ—యింతపొద్దెక్కిన తరువాత యెవరువస్తారు. పోనీలే. నేనే కాసినినీళ్ళు పోసికొని ఏదో అత్తిసరుపడేస్తాను.

కామ—ఏదో ఒకటి కానియ్యండి త్వరగాను. వళ్ళుతిరుగుతూవుంది. అమ్మా. అయ్యో. ఉఊ. (మూలుగుచున్నది)

రామ—(త్వరలో) దీనికి మంచిసమయానికే సుస్తీ చేసింది. ఈరాత్రికూడా గరుడాచలం దగ్గిరకువస్తానని అయిదువందల రూపాయలుకూడా యిచ్చినాను. దీనిసుస్తీ నాకార్యానికేమి యెంత రాయంగలిగిస్తుందో.

కామ—అయ్యో. అయోమయంగావుందండీ. (మూర్ఛపోవుచున్నది.)

రామ—యిదెక్కడిఅవస్థ యిప్పుడేంచెయ్యను. ఒరే ఎల్లిగా నీవు ఒకసారివెళ్ళి డాక్టరుగారిని నేనుచెప్పినానుఅని చెప్పితీసుకొనిరా.

నేను నెమ్మదిగా దీనిని యిక్కడనుంచి గదిలోనికి తీసుకొనివెళ్ళి పరుణ్ణోపెట్టాను.

(నిష్క్రమింతురు)

[రంగము—గరుడాచలం—ఎల్లిగాడు]

గరు—ఏమి మళ్ళీ యిప్పుడింతతొందరగావచ్చావుయేమిటి.

ఎల్లి—ఏంలేదు ఒక్క గొప్పవిఘాతంవచ్చింది. రామయ్యగారిభార్యకు చాలా జబ్బుచేసింది. రెండుమూడురోజులదాకా తీరుబడివుండదు. అందుచేత మిమ్మల్ని నాల్గురోజులదాకా వుండమన్నారు. ఈలోపుగా మీకుఅయ్యేఖర్చంతా పెట్టామన్నారు.

గరు—బాగానేవుంది. పొరుగూరువచ్చి యిన్నాళ్లు ఒకయింట్లోవుంటే యేంబాగావుంటుంది. తీరాఆయనదగ్గరనుంచి డబ్బుకూడా ముందేపుచ్చుకున్నాను. యిప్పుడిచ్చేస్తే ఏంబాగావుంటుంది. పోని యిచ్చేసి మరొకప్పుడు ఆయన యెప్పుడురమ్మంటే అప్పుడు వస్తానని చెప్పితే ఏమనుకొంట్నారో.

ఎల్లి—మీకేం పర్వాలేదు. నేను చకోరాక్షితల్లితో మాట్లాడినాను. మీరెన్నాళ్ళయినా వుండవచ్చును. ఆలస్యమైనందుకు మీరా మాత్రములాభము ఆయనవల్ల పొందకపోరు. హఠాత్తుగా ఆయనపెళ్ళానికి జబ్బుచేస్తుందని యెవరైనా అనుకొన్నారా మీకేంభయంలేదువుండండి. మీకయ్యేఖర్చులన్నీ ఆయన భరాయిస్తుంటే మీకు సందేహంయెందుకు?

గరు—సరే. యిప్పుడాలోచిస్తే యేమవుతుంది. మావాళ్ళకు యీవాళ వుత్తరమువ్రాస్తాను. లేకపోతే వాళ్ళు బెంగపెట్టుకుంటారు. పోస్టాఫీసుకువెళ్ళి కవరుఒకటి తెచ్చిపెట్టు.

ఎల్లి—మంచిది. (నిష్క్రమించును)

[చకోరాక్షితల్లియగు వేశ్యమాత ప్రవేశించుట.]

వేశ్యమాత—ఏం అమ్మాయి. ఏదోఆలోచిస్తున్నావు. పాపముఅనుకొన్నదానికి భంగమయిందికదా. ఈవాళ వద్దామని షావుకారు గారు మహాసంతోషపడ్డారు. అయితేనేంగాక పాపమాయన పెళ్ళానికి హఠాత్తుగా మూర్ఛలరోగంపుట్టింది.

గరు—అవునట పెద్దమ్మా. ఆయనసౌఖరు యెల్లిగాడు యిప్పుడే చెప్పినాడు.

వేశ్యమా—పోనీలే. యిప్పుడు మించిపోయిందేమున్నది. మీాస్వంత యింట్లో యేలావున్నావో యిక్కడా అల్లాగేవుండు. నీకేమీా అభ్యంతరములేదు. ఈ వాళనుంచి వంటకూడా నువ్వుచేసికోక్క. మాతోపాటు నువ్వు మీాతమ్ముడు భోంచేతురుగాని. ఏమిటో మళ్ళీ నువ్వు చెయ్యికాల్చుకొనేదియేమిటి.

గరు—పాపము మీాకు శ్రమయియ్యడంయెందుకు.

వేశ్యమా—మాకు శ్రమయేమిటి. నువ్వేమిపరాయిదానవాయేమిటి. మాకు బంధుకోటిలోదానవే. నీవాసందేహం యేమీా పెట్టుకోవద్దు.

గరు—నువ్వు అల్లాచెప్తూవుంటే నీమాటవల్ల కాదండం నాకు యేమిబాగుంటుంది. నీయిష్టప్రకారమే చేస్తాను.

వేశ్యమా—ఈసంగతి అల్లావుంచు, నీకింకోసంగతిచెప్తాను. అదినీవు రహస్యంగా దాచాలి. ఎందుచేతనంటే నీవుచిన్నదానవు. యింకానీకు మనవృత్తియందు అనుభవంబాగాలేదు. నీవు మీావూరునుంచి పొరుగూరువచ్చినావా. వెళ్ళేటప్పుడు నాల్గుడబ్బులు సంపాయించుకొని పోవాలిగాని వూరికేవెళ్లితే అట్టేగొప్పకాదు

గరు—డబ్బుకోసమేకాదూ. పెద్దమ్మా. ఈషావుకారు కబురంపితే వచ్చింది.

వేశ్యమా—ఈసంగతిసరేలే. షావుకారు యువతలకు రావడానికి రెండుమూడురోజులు పట్టుతుంది. ఆయనభార్యాకు నెమ్మదిగావుండాలా. అంతవరకు నీవు ఆయనపంపించేది పూరికేతింటూ కూర్చుంటే యేమిలాభమువుంది.

గను—ఏంచెయ్యమన్నావు?

వేశ్యమా—ఏంచెయ్యమన్నావని నన్ను అడుగుతున్నావా. యింతమాత్రంనీవు గ్రహించుకోలేవు. నేనుచెప్పాలీ పొద్దున్న మాయింటికివచ్చిన ఆయన్ని చూశావా ఆయన ఒకనాయుడులే చాలా గొప్పవాడు మాయిల్లు ఆయనకు తాకట్టువుంచి ఒకవేయిరూపాయిలు అప్పుతెచ్చుకొన్నాము.

గను—ఆయనమొగంచూస్తేనే భాగ్యవంతుడని తోస్తూవుంది.

వేశ్యమా—ఆయనకంట నీవుపడ్డావు దానితో ఆయనచిత్తం చలించిపోయింది. ఈవిషయంలో ఆయన నాతోమాట్లాడితే, ఈపిల్లకు యింకా కన్నెఱికంకాలేదు ఈవూళ్ళో ఒకషావుకారు గారు పిలిపించినారు అనిచెప్పినాను చెప్పితేనేమి ఆయన నాకదంతావనికి రాదు ఎంతడబ్బుకావలస్తే అంతడబ్బాయిస్తాను అని నన్నుకనుక్కోమని బలవంతపెట్టే పెద్దదాన్నిగనుక నామాటనీవు తోసివెయ్యవని నూటపదహార్లు యిస్తే ఆలోచిస్తానని చెప్పినాను అందుకు ఆయనవప్పుకొన్నాడు నేను నీతల్లివంటిదానిని, కాబట్టి నీవుయిందుకు వప్పుకో. రామయ్య షావుకారుగారు యీవాళరారు.

గను—రామయ్యగారు విన్నారంటే యిలాంటివగానుండనని నిందించరా.

వేశ్యమా—ఆయనకు తెలుస్తుందిగనుకనా. ఆభయమేమీ నీకు అవసరంలేదు.

గరు—నీవు నామంచికోసమున్నా, నాకు డబ్బురావాలనివుద్దేశ్యంతో చెప్పతూవున్నప్పుడు నీమాట తీసివేస్తే యేంబాగావుంటుంది.

వేశ్యమా—మనలో యిదిమామూలే కన్నెతికంఅంటేగాని ఎక్కువడబ్బురాదుగనుక యెప్పటికప్పుడే మాపిల్లకింకా కన్నెతికంకాలేదు అని వంకపెట్టుతూవుండడం మనలో అచారమే. నీవు ఆవిషయం సందేహించవద్దు (తనలో) దీనివి యెల్లాగయినా ఆనాయుడికిగూర్చి, అతనిదగ్గరవున్న యింటితనఖా దస్తావేజు లాక్కోవాలి యిదేమంచిసమయం.

గరు—(తనలో) పోనీ పూరికేపోనియ్యడంయెందుకు నూరు రూపాయలు పూరికేకూర్చుంటే వస్తాయా ఆరామయ్యగారు ఈవారారుగదా (ప్రకాశముగా) పెద్దమ్మా నీమాటకాదనలేను.

వేశ్యమా—సరే అల్లాగయితే నాయుడుగారిని రాత్రికిరమ్మని కబురు పంపుతాను రా.

(నిష్క్రమించును.)

రంగము:—[ఒంటరిగా రామయ్య ప్రవేశము.]

రామ—(తనలో) అన్నా! ఈవేశ్యలను నమ్మగూడదు. ఎంతధనమిచ్చినా వీళ్లకు సంతృప్తియనుమాట కడుపులో కంచుకాగడాపెట్టి చూచిననుగాని కనుపించదు. నేను మహాశ్రమపడి ఏలూరునుంచి ఆగరుడాచలాన్ని కన్నెఅకంకోసం పిలుపిస్తే ఆముండయెంత మాదరోచ్ఛదీపనిచేసింది. ఎవడోనాయుడువస్తే వాడిదగ్గిర వందరూపాయలు పుచ్చుకొండట. ఆలోచించగా ఇది దీనికి బుట్టిన బుద్ధిలాలేదు. ఆ చకోరాక్షి తల్లి యిదిఅంతాచేసింది. ఆముసలిముండ ఆనాయుడుకు ఏమో డబ్బు యివ్వవలెనట. దీన్నికూర్చుస్తే ఆ అప్పు అడగడం మానేస్తాడుగదా అని యిల్లా

చేసింది. ఒకవేళ ఆముసల్ది బోధిస్తేమాత్రము యిది యిల్లా చే యాలి. కానీ మించిపోయింది. తీరా అది వెళ్ళినతరువాత తె లిసింది. ఒకవేళ వున్నప్పుడు తెలిసినా యేమిచేస్తాను. వలపు కొద్దీ 500 రూపాయలూ ముందూ యిచ్చివేశానుగదా. ఆహా! ఈవేశ్యలు యెంతకయినను జాలుదురు. సుజ్ఞానులయినవారు వీళ్ళ జాతిలక్షణాలు కనిపెట్టే వీళ్ళపొందు రోతయని శాస్త్రము లలో చెప్పినారు. ఛీ! ఎంతధనమిస్తే నేమి. కుక్కని తీసుకొని వచ్చి సింహాసనంమీద కూర్చోపెట్టితేమాత్రం దాని గుణము అది వదలుతుందా.

సీ॥ మాయమంత్రముబన్ని ♦ పతితగుణాఢ్యుల
విటకాండ్రగాజేసి ♦ వెలయుచుండు
పటురాగమునుజూపి ♦ విటకాండ్రవలపించి
ధనమునెంతైన గై ♦ కొనుచునుండు
పలపుమందులఁబెట్టి ♦ భర్తలు సతులను
విడనాడగాజేసి ♦ వెలయుచుండు
కపటంబు ప్రేమఁబు ♦ కల్పించిజారుల
సేవకుల కరణిని ♦ జేయుచుండు
తే॥ గీ॥ నిదియు నదియంచు ♦ మదినినెన్నఁ
దరముగానట్టి కృత్యముల్ ♦ ధరణియందు
సలుపగాజాలుదురు వెల ♦ సతులు; వారి
వలచి, చెలగెడిపురుషుల ♦ బ్రతుకురోత.
తే॥ గీ॥ ధనము నిచ్చినవాడెపో ♦ ధవుడటంచు
వలపు జూపించుచుండెడి ♦ వనితకెట్లు
మదిని ననురాగమేరీతిఁ ♦ గుదిరియుండు
తృప్తియనుమాట నెట్టులు ♦ తెలియగలదు.

సీ॥ వ్యభిచారవృత్తి జీ ♦ వనముగా భావించి
ధర్మమార్గము వీడి ♦ తనరుచుండ్రు
వరుసవావులు లేక ♦ పశువర్తనము దాల్చి
కుంటిగ్రుడ్డియనక ♦ కూడుచుండ్రు
వేళపాళలు లేక ♦ విత్తమిచ్చినవాడె
ధవుడంచు వానితో ♦ దనరుచుండ్రు
ద్రవ్యంబునాసించి ♦ తగనికార్యములెన్ని
యైనను గావించి ♦ యలరుచుండ్రు
తే॥ గీ॥ కరుణయున్నది యావంత ♦ గానలేము
ప్రేమయున్నది పూజ్యమై ♦ వెలయుచుండు
అమిత మాయగుణంబుల ♦ కాటపట్టు
వారసతుల జేరెడివారి ♦ బ్రతుకు రోత.
సీ॥ ముసిముసినవ్వులన్ ♦ మోహమందగ నెమ్మొ
గము వంచి యొకనిగ్రే ♦ గంటజూచు
కనులు చిట్లించుచు ♦ గమనీయమౌ పైట
జారించి యొకనిని ♦ సైగజేయు
చిలుకపల్కులగతి ♦ లలితమౌ ముద్దు
మాటల నొక్కని ♦ మరులుగొలుపు
గబ్బిగుబ్బలజూచి ♦ యుబ్బి తబ్బిబ్బులా
డగ నొక్కరునకు క ♦ వ్రగలినొసంగు
తే॥ గీ॥ యొకనితో ముచ్చటలుసల్పు ♦ నొకనిజేరు
యొకని ముద్దిడుచుండు వే ♦ రొకనిగొట్టు
మోహనాస్త్రంబు భంగిని ♦ వారగుద; విటుల
హృదయ ధనములనింతలో ♦ గొల్లగొనును.

ఛీ! ఇట్టి వారాంగనలను చేరుట పరమ అసహ్యకరము. ధనగర్వము

చేత కన్నను మిన్నను తెలియక మొదటవున్న డబ్బంతా తగలేసాను. ఎంతడబ్బిస్తే యేమిలాభంవుంది. ఇకనైనా బుద్ధితెచ్చుకొని జాగ్రత్తగా వుండాలి. ఈవేశ్యలపొందు నేనేగాక యెవ్వరు చేయకుండా వుందురుగాక.

చ॥ పరువుప్రతిష్ఠ లన్నియును • బాయును; ద్రవ్యము గూర్చుకొంటకై
తలచగుచుండు యోచనలు • దగ్గరబంధువు లేరు రారు సో
దరులును దిట్టుచుండెదరు • దల్లియు దండ్రియు లోనగుందు; సుం
దరియు ననేకభంగులను • దైన్యమునొందును చిత్తమందునన్॥

(నిష్క్రమించును.)

రంగము:—[సింహాచలము, చంద్రవదన.]

చంద్ర—అమ్మాయీ మనకు మంచి అండఅయిన వెంకటాద్రిమయ్య గారు పరమపదించారుగదా. పాపము.

సింహా—అమ్మా! మన జాతిలక్షణాంచేత ఆయనవున్నప్పుడు వాళ్ళతో వీళ్లతోనూ తిరిగేదాన్నిగాని ఆయన నామీదచూపించే ప్రేమ తలచుకొంటే నిజంగా యేడుపువస్తుంది. ప్రపంచకంలో వేశ్యలను వుంచుకొన్నవాళ్లు ఆయన పెట్టినంతడబ్బు యెవ్వరు పెట్టనారు. నిజంగా యిప్పుడు మనదగ్గిర నిలవవున్నడబ్బు ఆయనవల్ల గణించిందేగదా.

చంద్ర—అవునమ్మా! ఇంక నీకు సహస్రన్నాళ్లు వెతికినా అల్లాటి అండదొరకదు. జరిగిపోయిందానికి విచారిస్తే యేమిలాభంవుంది. ఎల్లాగో మనకులవృత్తి మనకుదప్పదు. వూరుకుంటే యేం లాభమువుంది. కాని సింహాచలమూ అన్నీ బాగానేవున్నాయి గాని, మీఅక్కయ్య చేసేపనిమాత్రం యేమీబాగాలేదు.

వుంచుకొన్నాయన యెంతోడబ్బు యిస్తున్నాడు. చాలా సంపా యిస్తూవుంది. కాని యేంలాభము. నిలబెట్టుకోలేదు. ఆ కృష్ణ మూర్తి దానికి అషో కేలీ భర్తయై వున్నాడు. ఇది సంపాయించిన డబ్బల్లా అతనిచేతులో పెట్టుతూవుంది. అతడు లేకపోతే ఒక నిముషమయినా వుండలేదు. అతడుబాగా దీనిని గోలుకుతున్నాడు. పోనిలే, ఏంచేస్తాము.

[రామన్న ప్రవేశించును.]

చంద్రి—ఏం రామన్నా! ఏదోపనిమీద వచ్చినావు. వూరికే యెప్పుడూ వచ్చేవాడవుగావు.

రామ—(తనలో)వెనుక హైదరాబాదు జాగీరుదారుని యిచ్చ[illegible]ను కొనివచ్చినప్పుడు అయిదువందల రూపాయిలు లాభంగలిగింది. ఈ సింహాచలానికిగూడా ఆదర తగ్గిపోయింది! వెంకట్రామయ్య గారు చావగానే యీవితగ్గింది. (ప్రకాశముగా) ఏముంది. పాపము. మీకుమంచి అండ పడిపోయిందిగదా.

చంద్రి—అవును. ఏమిచేస్తాము. ఎంత ప్రాప్తమంతే. ఇప్పుడునువ్వువచ్చినపని యేమిటో కాస్త చెప్పదూ.

రామ—ఏముంది విశేషము. చిత్తూరునుంచి నరసింహంగారని ఒక ఆయన వచ్చినాడు. నెమ్మదిగాఆయన్ని యిక్కడకు యీరాత్రి వచ్చేయేర్పాటు చేదామనే వుద్దేశంవుండి మిమ్మల్ని కనుక్కొందామని వచ్చినాను.

చంద్రి—ఏమిటో! ఈలాటి స్వల్పముల జోలికిపోవడం యెందుకు?

రామ—స్వల్పాలుకాకపోతే కాలము యెప్పుడూ ఒక్కమోస్తరుగా వుంటుందేమిటి? ఆవందలు వేలు వెంకట్రామయ్యగారితోనే పోయింది. ఇప్పుడు మళ్ళీ మామూలు వుంతలోకి అనగా 4.5

లో పడ్డది. ఎల్లాగయితేనేమి కులవృత్తి గదా. చిల్లరశివాలక్ష్మి అన్నాను. ఎప్పుడూ ఒకటేనేమంపెట్టుకొనికూర్చుంటే యెల్లాగ?

సింహా—సరేగాని రామన్నా, నీయిష్టంవచ్చినట్లు యేర్పాటుచేయవచ్చును గాని, నిన్నొకసంగతి అడుగుతాను, కోపంరాదుగదా, నిజంచెప్తావా?

రామ—బుర్రపోయినా కోపంరాదు. ఒకరి ప్రాణంపోయినా అబద్ధమాడను.

సింహా—వెనుక నీవుతీసుకొనివచ్చిన జాగీరుదారు మాఅమ్మకియ్యమని నీకు యెంతయిచ్చినాడు.

రామ—అయిదువందలేకా. మీఅమ్మకే అయిదునోట్లూ యిచ్చేశాను. ఏమన్నా యెక్కువయిచ్చినానన్నాడా యేమిటి?

సింహా—నిజంగా వేయిరూపాయలు యిచ్చినానన్నాడులే.

రామ—దొంగనాకొడుకూ, అల్లాఅన్నాడు. ఇన్నాళ్ళనుండి మీయింటికి వచ్చిపోతూవుంటాను, ఎప్పుడైనా యేవ్యాపారంలో ఐనా తేడావచ్చిందా. కావాలంటే మిమ్మల్ని అడిగిపుచ్చుకొంటాను గాని దొంగపని నాకెందుకూ. మీరెప్పుడూ నావిషయంలో అల్లా అనుకోవద్దు. నేనుఅల్లా చేసేవాడినిగాను. ఆమోస్తరుగా చెప్పిన జాగీరుదారు యిప్పుడెక్కడుంటావుంటే నా మాయలంజకొడుకును మక్కెలిరగకొడదును. ఏమైనాసరే.

సింహా—ఎప్పటిసంగతో యిప్పుడెందుకు అమ్మాయి!

రామ—అడిగితే తప్పేమిటి? అనుమానరహితం చేసుకొంటే మంచిది.

చంద్రి—అనుమానంలేదు గినుమానంలేదు. ఇంకనీవు వెళ్లుమూ. మాకిక భోజనంవేళ అయింది.

రామ—మాపటికి నేనుచెప్పినఆయన్ని తీసుకువివస్తాను.

చంద్ర—మంచిది (నిష్క్రమించును)

(అందరు నిష్క్రమింతురు)

రంగము:—సింహాచలము-నరసింహము.

నర—(తనలో) నేను చాలామంది వేశ్యలను చూచినాను గాని యిల్లాటి అందంగల మనిషిని యెక్కడను చూడలేదు. దీనికి ఇంత అందం వుండడంచేతనే యింతఆస్తి సంపాయించగలిగింది. అబ్బా! ఏమిమేడ! మేడంతా కడపనాపరాళ్ళచేత స్థాపించి సిమెంటు చేయబడినది.

సింహా—ఏమిటి పంతులుగారు మహాఆలోచిస్తున్నారు.

నర—ఏమీలేదు. నీయొక్క వైభవాన్ని చూస్తే నాకుఛాలా ముచ్చటవేస్తున్నది. ఆవెంకటాద్రిమయ్యగారు బ్రదికివున్నప్పుడింకా యెంతహోషుగా వుండేదానవోగదా.

సింహా—ఆసంగతి యిప్పుడెందులకు లెండి. ఆయనమాట తలంచుకుంటే గుండె నీరైపోతుంది. ఆయన సరసత్వము, ఆయనధర్మగుణము, ఆయనప్రేమ ఎవ్వరికన్నా వుంటుందా. అల్లాటిమనిషి యెన్నిజన్మాలు తపస్సు చేసినా దొరుకుతాడా!

నర—పాపము చాలాడబ్బు యిచ్చినాడట.

సింహా—ఒకడబ్బేఅన్నమాట యేమిటి! పోనిద్దురూ! ఇంకా అప్మాను యెత్తకండి. అయిపోయిందేదో అయిపోయింది. (ఇంచుక యూరకుండి) తాంబూలంవేసుకోండి. (అని చేతికియ్యబోయి) అమ్మో! ఇదియేమిటి! చేతులు వణుకుతున్నాయి. ఎన్నడూ లేదు. అదేమిటో భయమేస్తూవుంది.

నర—ఏమిటో నాకూఅల్లాగేవుంది. అదుగో వికృతమైన స్వరూపమొక టి నాకంటికి అగపడుతూవుంది మీాయింట్లో దెయ్యాలుగాని బ్రిహ్మరాక్షసులుగాని యేమయినా వున్నాయాయేమిటి?

సింహా—ఎప్పుడూ మాయింట్లో అల్లాటివి లేవండీ.

నర—(అదృశ్యరూపముననెవరో చెంపకాయగొట్టగా) అబ్బా ! ఇది యేమిటి, సింహాచలమూ ఏదో భూతంలాగువుంది. ఎదురుగా నిలుచుంది. చెంపకాయ గూబలుగుయ్యమనేటట్టువేసి ఆత్రేరి ఇంతడబ్బు దీనికి నేనిచ్చి కర్మంచేత స్వర్గానికి వెళ్ళితే నీవు దీని దగ్గిదకు వచ్చావా అని గొంతుక్కాయ పిసుకుతూవుంది. ఓయిబాబూ ! భోగందానితో సరసంవద్దూ వల్లకాడూవద్దు. ఎల్లాగయినా అవతలపడితే చాలురాబాబూ.

సింహా—(గడగడ వడకుచుండును)

(సింహాచలమున్నూ, నరసింహమున్నూ హఠాత్తుగా నేలబడుదురు)

నర—(లేచి) వోయి బాబో. చచ్చిన వెంకటాద్రిమయ్య బ్రిహ్మరాక్షసి అయినాడురాబాబూ. ఆయన నన్నుతరుముతున్నాడు. నాపని డబ్బూపోయి శనిపట్టిందన్న మోస్తరుగా వుందిరా బాబూ. ఇంకదీనిగడప తొక్కరాదు. ఎవళ్ళువచ్చినా యిల్లాగే శాస్తి అవుతుంది. (పరుగెత్తుకొని పోవుచున్నాడు)

సింహా—(బిగ్గఱగా) అయ్యొ బాబో ! అయ్యొబాబో ! నాయినో ! (కేకలువేయును;

(చంద్రివదన ప్రివేశించును)

చంద్రి—(ప్రివేశించి) ఇదేమిటే ! ఈలా కేకలువేస్తావు?

సింహా—అదుగో బ్రిహ్మరాక్షసి. నామీాదకు దూకుతూవుంది. నా గొంతుక్కాయ నొక్కేస్తూవుంది. నన్ను చెంపకాయలువేస్తూ

వుంది. నేను ఎంతో డబ్బు నీకుయిస్తే విశ్వాసంలేకుండా మరి యొకరిని చేరనిస్తున్నావా ! అని అంటూవుంది.

చంద్రి—(తనలో) ఇదెక్కడ మాయరోగం. ఇదంతా వెంకట్రామయ్య గారి చర్యలావుంది. చచ్చినవాడు చావక దెయ్యమై దీన్ని బాధించడం మొదలుపెట్టినాడు. బాగా నేవుంది ఖర్మం. భూతవైద్యులను బిలిపించి యిందులకు తగిన గట్టిపని యేమయినా చేయిస్తేనేగాని లాభంలేదు. (ప్రకాశముగా) అమ్మాయీ ! భయపడకురా ఏమీలేదు. ఏదో కాస్త జడుసుకున్నావు. (లోపలికి తీసుకొని వెళ్ళిపోవును)

సంపూర్ణము.

ప్రకటన.

భారతీనికేతన గ్రంథమాలః—రాజమండ్రి.

Branch:—Cocanada.

Edited,	Proprietor,
డా॥ సీతారామారావు.	బి. వెంకటరమణ.

పోషకులు.

1 శ్రీమత్కుమారరాజా అంకినీడుప్రసాదు బహదూర్ వారు
బి. యే. జమీందారు, చల్లపల్లి.

శ్రీరాజా వెంకటాద్రి అప్పారావు బహదూరువారు,
జమీందారు, నూజివీడు.

3 శ్రీమత్కుమారరాజా కే. పీ. కృష్ణారావు బహదూరువారు,
జమీందారు, గంపలగూడెము.

ఆంధ్రమహాజనులారా!

తొలుత యాంధ్రభాషావధూటి రాజరాజనరేంద్రుని కాలమున రాజమహేంద్రవరమున జనించి, యెఱ్ఱాప్రగడాదుల ప్రాపుగాంచి, శ్రీనాథాదికవులచే పోషింపబడి రెడ్డిరాజ్యంబు ప్రాపించి, అనంతరము, పెద్దనాదికవీంద్ర దిక్కుంభిసంభరితాచ్ఛయశ్చంద్రికానికర సంశోభితంబగు శ్రీ కృష్ణదేవరాయల యాస్థానంబుచేరి యీడేరి తన మొనలేని హాయులునన్నెల్లర నానంద సాగరంబున నోలలాడ్చెను గాని యిటీవల కొంతకాలమువరకును తగిన పోషణలేక వికృతాంగియై యుండెను. ఇపుడు ఆంధ్రదేశంబున నిదివరకే అనేక గ్రంథమాలలు బయలువెడలి పలుతెరంగుల నాంధ్రభాషాసేవను జేయుచున్నవి, కాని యిందులో ననేకవిధములయినవిగా యున్నవి. కొందరు మొదలునుంచి తుదవరకును నవలలనే ప్రచురింపుచున్నారు. కొందరికి నవలలు చదువుటయందు అభిలాషయుండును. కొందరికి నాటకములు, కొందరికి పద్యకావ్యములు,

కొందరికివచనకావ్యములు, అన్నివిధములయినగ్రంథములుబ్రచురపరచు సమాజమిప్పటివరకొక్కటియును లేదు. ఈకారణంబునజేసి సకలజనులకునుపయోగపడునట్లు గ్రంథములబ్రకటించి, యాంధ్రభాషయోషామణికి మాశక్తికొలది సేవజేయదలంచి "భారతీనికేతనమను" పేర ఒక గ్రంథమాల స్థాపించితిమి. యిందుసంవత్సరమునకు 1 వచనకావ్యము, 2 నాటకము, 3 నావలు, 4 ప్రబంధము మొత్తము 4 గ్రంథములు. 3 నెలలకు 1 కొక్కటిచొప్పున బ్రచురించబడును గాన ఆంధ్రులెల్లరును మాయుద్యమంబునకు దోడ్పడి చందాదారులుగాజేరి యాంధ్రభాష సేవజేసి వెలయుదురుగాక యని కోరుచున్నాము. మాగ్రంథమాలకు ప్రథమ కుసుమముగా ఆంధ్రమహాజనుల కర్పింపబడునది

బ్రహ్మాండ పురాణం.

మంచి చిత్రపటశోభితము, చక్కని కాగితం, అందమైనఅచ్చుతో డెమ్మిసైజున సుమారు 350 పేజీలుగలది మార్చి నెలాఖరులోగా మీకు సమర్పించెదము. యిట్టిది సంస్కృతమునుండి తెలుగున వచనరూపమున యిదివరకు యెవ్వరును రచియించి యుండలేదు. ప్రతివారికి తెలియునట్లు సులభశైలిని వ్రాయబడినది. యిట్టిది విద్యార్థులకు గూడ మిగుల యుపయోగముగానుండుటకుగూడ తగినవిధమునవ్రాయబడుచుండెను. వెల చందాదారులకు పోస్టేజిగాక రు 1-4-0 యితర్లకు పోస్టేజిగాక రు1-12-0 (సంవత్సరాంతముసుమారు 80 పేజీలులోపుగల చక్కని గ్రంథమొకటి నాల్గవగ్రంథముతో చందాదారుల కుచితముగా యివ్వబడును. మీకుసంవత్సరముకు రు 4-8-0 కంటె ఎక్కువఅవదు.

చందాదారులుగా చేరగోరువారు:—

బి. వెంకటరమణ,
భారతీనికేతనము,
రాజమండ్రి.

ఇంకను గ్రంథముల ప్రకటన విషయమై తెలియగోరువారు కోరిణంరాజు సీతారామారావు, భారతీనికేతనము, కాకినాడ అని వ్రాయవలెను.

Scape & Co., Printers, Cocanada.